

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 213 పేజీలు : 10+4 వెల : 6.50



హస్తినలో సోనియా, రాహుల్‌తో షర్మిల భేటీ 3లో

వచ్చేనెలాఖరుకల్లా సీట్ల పంపకం: ఇండియా కూటమి 7లో


# శంఖారావానికి కాంగ్రెస్ రెడీ

## 16న హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశం జరిపే యోచన
## రానున్న ఖర్గే, సోనియా, రాహుల్
## పిఇసి సమావేశం 3కు వాయిదా
## 18న భారీ బహిరంగ సభకు నిర్ణయం



**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** తెలంగాణశాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. గత ఆరు నెలల వరకు బిఆర్ఎస్ బిజెపి పోటాపోటిగా నువ్వా నేనా అన్నట్లు రాజకీయ విన్యాసాలు చేశాయి. తాజాగా బిజెపి స్వయంకృతాపరాధంతో చతికిలపడగా కాంగ్రెస్ కర్నాటకఎన్నికల ఫలితాలతో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నయం తానే నంటూ బలంగా ముందుకు వచ్చింది. మానసిక యుద్ధంలో కూడా పైచేయి సాధించడానికి ఎత్తులు జిత్తులు వేస్తున్నది. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా రసవత్తర రాజకీయం చేస్తూ బిఆర్ఎస్ నాయకత్వంకు బౌన్స్ విసురుతున్నారు. తెలంగాణలో సిడబ్ల్యుసి సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 16న సిడబ్ల్యుసి సమావేశం నిర్వహించాలని ఏఐసిసి ఆలోచనచేస్తున్నది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జునఖర్గేతో పాటు సిడబ్ల్యుసి సభ్యులు హైదరాబాద్‌లో సమావేశంకు తరలివస్తారు. సెప్టెంబర్ 18న ఎన్నికల శంఖారావంపేరుతో భారీ బహిరంగసభ నిర్వహించాలని కాంగ్రెస్ ప్రణాళికలు సిద్ధంచేసింది. తెలంగాణ ఎన్నికలు టార్గెట్‌గా కార్యక్రమాలను రూపొందించుకుంటున్నారు. రాష్ట్రరాజకీయాల్లో బలమైన బిఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు బిజెపి కాంగ్రెస్ పావులు కదుపుతోన్నది. కెసిఆర్, మోడీలను ఢీకొట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నది. ఇది ఇలా గుంటే సెప్టెంబర్2న జరగుగాల్సి న పిఈసి సమావేశం సెప్టెంబర్ మూడుకు వాయిదా వేశారు. వైఎస్‌వర్ధంతి సందర్భంగా ఈ సమావేశంను సెప్టెంబర్ 3 వాయిదా వేశారు. సాయంత్రం 4కు జరుగుతుంది.

## 3 నుంచి టీచర్ల బదలీలు
### మంత్రి సబిత సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు31:** తెలంగాణలో సెప్టెంబర్ 3 నుంచి టీచర్ల బదిలీల ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. టీచర్ల పదోన్నతులు, బదిలీలపై గురువారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. కోర్టు తీర్పునకు లోబడి బదిలీలు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. గురువారం ఎస్ఈఆర్‌టి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. పూర్తి పారదర్శకతతో, ఎలాంటి అపోహలకు తావు లేకుండా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ≫2

# లోక్‌సభకు 'ముందస్తు'!

## అనూహ్యంగా 18 నుంచి 5 రోజులు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు
## వన్‌నేషన్-వన్ ఎలక్షన్ ప్రధాన అజెండా
## జనవరిలో అయోధ్య ఆలయం ప్రారంభానికి సన్నాహాలు
## దూకుడు పెంచిన 'ఇండియా' కూటమి



**న్యూఢిల్లీ:** ముందస్తు ఎన్నికలు వచ్చేస్తున్నాయ్. కేడర్ మొత్తం రంగం లోకి దిగాలి. ప్రజలకు చేరువకావాలి. క్షేత్రస్థాయికి కేడర్ వెళ్లిపోవా లంటూ నేతలు జారీచేస్తున్న ఆదేశాలు ఓపక్క మరోపక్క విపక్షాలు మొ త్తంగా ఐక్యకూటమి శరవేగంగా మూడోసారి భేటీకావడం, భవిష్యత్తు కార్యాచరణకు రావడం వంటి అంశాలు ఇపుడు దేశంలో లోక్‌సభ ఎన్నికలు అనుకున్న తేదీకి ముందుగానే జరుగుతాయన్న అంచనాలు పెరిగిపోయాయి. లోక్‌సభకు ముందస్తు తప్పదన్న అంచనాలు రాజకీయ వర్గాల్లోకూడా వూహాగానాలు వెల్లువలా వస్తున్నాయి.. దీనికి అనుగుణంగానే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీచేసింది. వచ్చేనెల 18వ తేదీనుంచి 22వ తేదీవరకూ ఐదురోజులపాటు ఈ సమావేశాలు జరుగతాయని చెప్పింది. ప్రత్యే కమైన అజెండా ఏమీ లేకపోయినా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నందున కీలక బిల్లులను ఆమోదింపచేసుకునేందుకే ఈ సమావేశాలు అని ఒకవైపు మరోవైపు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ నినాదంతో వస్తున్న బిల్లును ఆమోదింపచేసుకోవడంకోసం అని మరోవైపు వాదనలు వినపడుతున్నాయి. ఏది ఏమైనా ప్రస్తుతదేశ పరిస్థితులు, రాజకీయ పరిస్థితులను బేరీజు వేసుకుంటే లోక్‌సభకు ముందస్తు తప్ప దన్న ప్రచారం జోరందుకుంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్లు, సొరంగాల నిర్మాణం, పైగా చైనా భౌగోళిక చిత్రపటంలో అరుణాచల్ ప్రదేశ్ తమ దక్షిణచైనాలో అంతర్భాగమనిప్రకటించుకోవడం వంటి పరిణామాలుచూస్తుంటే ఈశాన్యంలో ≫2



గురువారం హైదరాబాద్‌లో తుమ్మలతో భేటీ అయిన రేవంత్, మల్లురవి తదితరులు


# తుమ్మలతో రేవంత్ భేటీ
## కాంగ్రెస్‌లో చేరిక ఖాయం!

**హైదరాబాద్,ఆగస్టు 31,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కూడిన నేతల బృందం గురువారం సమావేశమైనారు. హైదరాబాద్‌లోని తుమ్మల నివాసానికి రేవంత్‌రెడ్డి సుదర్శన్‌రెడ్డి మల్లు రవి ఇతర నాయకులు తుమ్మల నాగేశ్వరావు ఇంటికి వెళ్ళి ఆహ్వానించారు. వీరి రాకతో కాంగ్రెస్ గూటికి తుమ్మల చేరడం దాదాపు ఖరారైందని ప్రచారంకు బలం కూడా చేరింది. గత కొద్దిరోజులుగా తుమ్మల నాగేశ్వరావు బిఆర్ఎస్‌కు దూరంగా వుంటూ వచ్చారు. ఇటీవల బిఆర్ఎస్ విడుదల చేసిన టికెట్ల జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో తీవ్ర ఆగ్రహంకు గురైనారు. దీనితో ఆయన తన అనుచరులతో వరుసగా భేటి అయ్యారు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆయన అభిమానుల మధ్య ప్రకటించారు. ఖమ్మంలో బిఆర్ఎస్ నేతలు బారులు తీరి కాంగ్రెస్ గుమ్మం వద్ద నిలుచున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ఎత్తుగడలతో అందరిని అక్కున చేర్చుకొంటున్నది. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఓవర్ లోడ్‌తో కారును ఢీకొట్టడానికి చేస్తున్న ప్రయత్నం క్లీన్‌స్వీప్ చేస్తుందా? క్లీన్ బోల్డ్ అవుతుందా అని ఉత్కంఠతతో ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆసక్తిగా చూస్తున్నారు. తుమ్మల కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖరారైన నేపథ్యంలో సీట్ల సర్ధుబాటు విషయంలో హస్తం పార్టీ అదిష్ఠానం తర్జనభర్జనలు పడుతున్నట్లు తెలుస్తున్నది. తుమ్మలను కూకట్‌పల్లి నుంచి బరిలో నిలుపాలని భావిస్తుంటే ఆయన మాత్రం పాలేరు నుంచి బరిలలో వుంటానని ఖరాఖండిగా ≫7

## హైటెక్‌సిటీ వద్ద రేవ్ పార్టీ కలకలం
### సినీ ఫైనాన్షియర్ సహా పలువురి అరెస్టు
### భారీగా డ్రగ్స్ స్వాధీనం

7లో



# చందమామ 'పెరట్లో' రోవర్ ఆటలు

## విక్రమ్ ల్యాండర్ తీసిన రోవర్ వీడియో

## మహారాజ దర్పంతో మన ప్రజ్ఞాన్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 31 ప్రభాతవార్త:** చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు తమ పరిశోధనలు కొనసాగిస్తున్నాయి. నిన్న రోవర్..ల్యాండర్ ఫొటోలు తీసి పంపితే, నేడు ల్యాండర్, రోవర్ వీడియోను తీసి పంపించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రునిపై కీలక సమాచారాన్ని ట్విట్టర్ ఎక్స్ వేదికగా ఎప్పటికప్పుడు పంచుకుంటోంది. తాజా పరిణామంలో విక్రమ్ ల్యాండర్ తన సమీపంలో తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ వీడియోను పంపించింది. ఈ వీడియోలో రోవర్ చుట్టూ తానే చక్కర్లు కొడుతూ సరదాగా ఆడుకుంటున్నట్లు చూడవచ్చు. చందమామ పెరట్లో చిన్నపిల్లాడు రోవర్ ఉల్లాసంగా ఆడుకుంటుంటే, తల్లిలాంటి ల్యాండర్ ఆప్యాయంగా చూస్తున్నట్లు ఉంది కదూ.. అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అయితే మన ప్రజ్ఞాన్ రోవర్ పసిబాలుడిగా కాకుండా మహారాజదర్పంతో తిరుగుతూ సరికొత్త పరిశోధనలకు వెళుతున్నట్లు అనిపిస్తోంది. ఇదిలావుంటే జాబిల్లిపై కాలుమోపినప్పటి నుంచి తన పరిశోధనలు మొదలుపెట్టిన చంద్రయాన్-3 ఇప్పటివరకు ఎంతో కీలక సమాచారాన్ని భూమికి అందజేసింది. మొదటగా అక్కడి ఉష్ణోగ్రతల వివరాలను పంపించింది. అనంతరం రోవర్‌కు ఉన్న లిబ్స్ పరికరం ఆ ప్రాంతంలో సల్ఫర్ ఉన్నట్లు కనుగొంది. మరిన్ని రసాయనాల ఉనికి కూడా అన్వేషించింది. చంద్రుడిపై బండరాళ్లు, గోతులు ఉన్న ప్రదేశంలో రోవర్ సురక్షిత మార్గాన్ని ఎంచుకొని పయనిస్తోంది. దిశ మార్చుకోవడంలోనూ అది ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శిస్తోంది. ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు కలిసి మరిన్ని కీలక సమాచారాలను ఇస్రో శాస్త్రవేత్తలకు అందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# రైల్వే బోర్డు తొలి మహిళా సిఇఓగా జయావర్మ సిన్హా

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** రైల్వే బోర్డు సిఇఒ, ఛైర్‌పర్సన్‌గా జయావర్మ సిన్హా ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆమె నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. ఈ బాధ్యతలు చేపట్టనున్న తొలి మహిళా అధికారి జయావర్మనే కావడం విశేషం.



ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసెస్ అధికారిని అయిన జయావర్మ ప్రస్తుతం రైల్వే బోర్డు సభ్యురాలిగా ఉన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 2024 ఆగస్టు 31 వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు సిఇఒ బాధ్యతల్లో కొనసాగనున్నారు. నేటి వరకు రైల్వే బోర్డు సిఇఒగా అనిల్‌కుమార్ లాహోటీ కొనసాగారు. అలహాబాద్ విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థి అయిన జయావర్మ 1988లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌లో చేరారు. ఉత్తర, ఆగ్నేయ, తూర్పు రైల్వే జోన్‌లలో ఆయా హోదాల్లో విధులు నిర్వహించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని భారత హైకమిషన్‌లో రైల్వే సలహాదారుగా నాలుగేళ్లపాటు పనిచేశారు. ఆ సమయంలోనే కోల్‌కతా నుంచి ఢాకాకు మైత్రీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. జూన్‌లో ఒడిశాలో చోటుచేసుకున్న ఘోర రైలు ప్రమాదానికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని వివరించడం ద్వారా జయావర్మ మీడియాలో నిలిచారు.



గురువారం రక్షాబంధన్ సందర్భంగా హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్‌కు రాఖీ కడుతున్న సోదరీమణులు

# ప్రగతి భవన్‌లో రక్షాబంధన్ వేడుకలు

## కెసిఆర్‌కు రాఖీలు కట్టిన అక్కచెల్లెళ్లు

## తోబుట్టువుల కాళ్లు మొక్కిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు31:** అన్నా-చెల్లెళ్ల బంధానికి ప్రతీకఅయిన రక్షాబంధన్ వేడుకలు ప్రగతి భవన్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ఆయన అక్కలు,చెల్లెళ్లు రాఖీ కట్టి ఆశీర్వదించారు. రక్షాబంధన్ సందర్భంగా ప్రేమానురాగాలు, అనుబంధాలకు ప్రగతి భవన్ వేదికగా నిలిచింది. తమ సోదరుని పట్ల తమకు ఉన్న ప్రేమను రాఖీ కట్టడం ద్వారా తెలియజేశారు. సిఎం కెసిఆర్‌కు రాఖీ కట్టిన వారిలో ఆయన అక్కలు లక్ష్మీభాయి. జయమ్మ,లలితమ్మ,చెల్లెలు వినోదమ్మ ఉన్నారు. తమ సోదరునికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ తన అక్కలకు పాదాభివందనాలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన సతీమణి శోభమ్మ పాల్గొన్నారు. ఆమెకు కూడా కెసిఆర్ అక్కలు,చెల్లెలు ఆశీర్వాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. రక్షాబంధన్ సందర్భంగా నరగంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. చిన్నాపెద్దా అంతా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకున్నారు.

# లోక్‌సభకు 'ముందస్తు'!

≫ఉద్రిక్తతలు మరింతపెరిగే సూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. అయితే ముందస్తుకు వెళితే ఎన్డీయే కూట మికే ఎక్కువప్రయోజనాలుంటాయనిచెపుతున్నారు. జనవరిలో అయో ధ్య రామమందిరం ప్రారంభం కూడా ఇందుకు కీలకంగా కనిపిస్తోంది. అయోధ్యలోని కూల్చివేసిన బాబ్రీ మసీదు క్షేత్రంలో రామమందిర నిర్మాణాన్ని బిజెపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలి సిందే. ఈ ఆలయం నిర్మాణంకూడా శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రామమందిర నిర్మాణట్రస్ట్ జనవరి ఫిబ్రవరిలో ఉంటుంటుందని ప్రకటించింది. జనవరిలో ప్రారంభోత్సవం జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి భారీ ప్రయోజనం కలుగుతుందని రాజకీయ పెద్దలు చెపుతు న్నారు. మరోపక్క విపక్షాల పరంగా కూడా 28 రాజకీయ పార్టీలు మహాకూటమిగా ఏర్పడ్డాయి. తొలిభేటీ పాట్నాలో జరిగింది. బిజెపిని కట్టడిచేసేందుకు ఈ 28 పార్టీలూ ఇండియా' పేరిట కూటమిగా ఏర్ప డిన సంగతి తెలిసిందే. ముచ్చటగా మూడోసారి ముంబయిలో భేటీ అవుతున్న ఈ ఇండియా కూటమి జెండా, అజెండాను కూడా నిర్ణయించుకుంటున్నాయి. కన్వీనర్,కోకన్వీనర్లను ప్రకటించుకోవడంద్వారా కూటమిని మరింత శక్తివంతంగా ముందుకు నడిపించుకునే వ్యూహంతో వెళుతున్నాయి. ఇక ముందస్తుఎన్నికలు తథ్యమని విపక్షనేత జెడియు అధినేత నితీష్‌కుమార్ ఇప్పటికేప్రకటించారు. అలాగే మరో సీనియర్ నాయకుడు కేంద్రమాజీమంత్రి బీహార్‌మాజీ సిఎం లాలూప్రసాద్‌యాదవ్‌సైతం ముందస్తు ఎన్నికలకు సిద్ధం కావాలంటూ పిలుపును కూడా ఇచ్చారు. ఇక తెలుగురాష్ట్రాల్లో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు కూడా దేశంలోలోక్‌సభకు ముందస్తు ఎన్నికలు వచ్చేస్తున్నాయని పార్టీకేడర్‌కు సంకేతాలు పంపిస్తున్నారు. రాజకీయంగా విపక్ష పార్టీలు శక్తివంతం అయ్యేలోపుగానే ముందస్తు ఎన్నికలకు వెళితే విపక్ష ఎత్తుగడలకు చెక్‌పెట్టినట్లవుతుందని కూడా ఎన్డీయే మిత్రపక్షాలు పేర్కొంటున్నాయి. వీటన్నింటికితోడు ఇపుడు 370వ అధికరణం రద్దు విచారణ ప్రత్యేక చర్చకు తావిస్తోంది. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను రద్దుచేసి శాసనసభతో కూడిన కేంద్రపాలితప్రాంతంగా జమ్ముకాశ్మీర్, అసెంబ్లీలేని కేంద్రపాలితప్రాంతంగా లడక్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే.పుంఖానుపుంఖాలుగా ఈ రద్దునను సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌నేతృత్వంలోని ధర్మాసనం విచారణచేస్తోంది. అంతేకాకుండా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికిప్పుడునిర్వహించినా సిద్ధమేనని కేంద్రం తాజాగా గురువారం సుప్రీంకోర్టుకు స్పష్టంచేయడంకూడా ఇందుకు బలం చేకూరుస్తోంది. రాష్ట్రహోదాపై స్పష్టత ఇవ్వకపోయినా అసెంబ్లీ ఎన్నికలు మాత్రం నిర్వహిస్తామని చెప్పడాన్ని చూస్తే పరిస్థితులు మరింత కల్లోలితం కాకముందే ఎన్నికలు నిర్వహిస్తే ముచ్చటగా మూడోసారి ఎన్డీయే మిత్రపక్షాలు ప్రభుత్వం ఏర్పాటుచేయవచ్చని అంచనాకోసమే ఈ ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు కూడా జరుగనున్నట్లు రాజకీయ సీనియర్లు పేర్కొంటున్నారు. జమ్ముకాశ్మీర్ పరిస్థితులు, అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్లు పైగా ఈశాన్యప్రాంతంలోనెలకొన్న ఉద్రిక్తతలు మరింతపెరిగే ప్రమాదం ఉంది. ఉద్రిక్తతల నడుమ ఎన్నికలకు వెళ్లడం కంటే ముందస్తు ఎన్నికలకువెళితేనే మంచిదన్న భావనతో బిజెపి ఉంది. అందుకు తగ్గట్లుగానే వచ్చేనెల 17వ తేదీ ప్రధానిమోడీ పుట్టినరోజును పురస్కరించుకుని పక్షంరోజులపాటు ప్రత్యేక సేవాకార్యక్రమాలపేరిట రాజకీయ ప్రచారానికి బిజెపి తెరలేపింది. అధ్యక్షుడు జెపినడ్డా ఇప్పటికే పార్లమెంటు సభ్యులందరికీ ఈ పక్షంరోజుల కార్యాచరణను పంపించారు. ఈపరిస్థితులనడుమ ఈ ఐదురోజులప్రత్యేక సమావేశాల నిర్వహణ కేవలం 'ముందస్తు' ఎన్నికలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోడానికేనన్న వాదన సర్వత్రా వినిపిస్తోంది. పైగా అజెండాను అత్యంత గోప్యంగా ఉంచడంతో కేవలం ముందస్తు ఎన్నికలద్వారా లబ్ధిపొందేందుకే బిజెపి ఈ కొత్త ఎత్తుగడ వేస్తోందని చెపుతున్నారు. ముందస్తు ఎన్నికలంటూ జరిగితే దేశంలో ఇపుడు ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటన్నింటితోపాటే లోక్‌సభ ఎన్నికలు కూడా నిర్వహిస్తారని అంచనాగా ఉంది. అదే జరిగితే బిజెపికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్న ఊహాగానాలుకూడా మెండుగా ఉన్నాయి. వచ్చే ఏడాదిప్రథమార్థంలోనే ఐదు అసెంబ్లీల కాలపరిమితి ముగుస్తున్నందున వాటికి డిసెంబరు చివరినాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్, తెలంగాణ,మిజోరం రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇపుడు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అంటే ఈ ఎన్నికలు వాయిదా పడేందుకు వీలులేదు. అందువల్ల లోక్‌సభ ఎన్నికలే ముందస్తుకు వస్తాయని వీటివల్ల అధికారపక్షానికే ఎక్కువప్రయోజనమన్న వాదన కూడా వస్తోంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అన్న నినాదాన్ని రాజకీయ పార్టీలు అత్యధికశాతం ముందే వ్యతిరేకతను వ్యక్తంచేసాయి. అయినా కూడా ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును కార్యరూపంలోకి తెచ్చేందుకు ధృఢనిశ్చయంతో ఉంది. పైగా ఇదేమీ కొత్తకాదని గతంలోకూడా ప్రత్యేక సమావేశాలు జరిగాయని వాదిస్తోంది. వాస్తవానికి 2017 జూన్ 30వ తేదీ కూడా పార్లమెంటుప్రత్యేకసమావేశాలు జరిగాయి. ఆనాడు జిఎస్టీ బిల్లును ఆమోదింపచేసి చట్టరూపంలో తెచ్చేందుకు పార్లమెంటు ఉభయసభలు సమావేశం అయ్యాయి. కానీ నేటి సమావేశాలకు ప్రత్యేక అజెండా గోప్యంగా ఉంది. అందువల్లనే ముందస్తుప్రచారం తెరపైకి వచ్చింది. వీటికితోడు ప్రచారంకోసం బిజెపి కీలకనేతలందరూ హెలికాప్టర్లను బుక్‌చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈక్రమంలో ముందస్తు ఎన్నికల ప్రకటన ఎప్పుడయినా రావచ్చని పార్టీ కేడర్ మొత్తం సమాయత్తం కావాలంటూ రాజకీయ పక్షాలు ఇప్పటినుంచే కేడర్‌కు దిశానిర్దేశంచేయడం చూస్తుంటే లోక్‌సభకు ముందస్తు తప్పదన్న వాదనలకు బలం చేకూరుతోంది.



'వృక్ష రక్షణ దినోత్సవం' సందర్భంగా గురువారం పాట్నాలో చెట్టుకు రాఖీ కడుతున్న బిహార్ సిఎం నితీష్

# 3 నుంచి టీచర్ల బదలీలు

≫ ఇందుకు సంబంధించి విధివిధానాలను రూపొందించాలని అధికారులను మంత్రి సూచించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా విద్యాశాఖ తరఫున వ్యక్తిగతంగా మెసేజ్‌లు పంపాలని ఆదేశించారు. బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని టీచర్లకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని టిఎస్ ఆన్‌లైన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని కోరారు. జిల్లాల్లో పదోన్నతులు,బదిలీల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు వీలుగా రాష్ట్ర స్థాయి అధికారులను ఆయా జిల్లాల్లో పర్యవేక్షకులుగా నియమించాలని సూచించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులు,పదోన్నతులు,బదిలీల సాఫీగా జరిగేలా చూడాలన్నారు. కాగా, అక్టోబర్ 3లోపు టీచర్ల పదోన్నతులు,బదిలీలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం లేదా శనివారం ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

కోర్టు వివాదాలతో కొన్ని నెలలుగా ఆగిన ఉపాధ్యాయుల బదిలీలకు హైకోర్టు బుధవారం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.దీనిపై ప్రభుత్వం జనవరిలో తీసుకు వచ్చిన జీవో 5 అమలును నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. బదిలీలను కొనసా గించడానికి అనుమతించింది. సమర్థనీయమైన పాలనలో భాగంగా తెలంగాణ విద్యాచట్టంలోని సెక్షన్ 78(2) ప్రకారం బదిలీలతో పాటు పదోన్నతులిచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని పేర్కొంది. బదిలీల్లో ఉపా ధ్యాయ సంఘాల నేతలకు అదనంగా 10 పాయింట్లు కేటాయించడానికి సమర్థనీయ కారణం కనిపించలేదని పేర్కొంది.దంపతులను మాత్రం కలిసి ఉండనివ్వాలని,వారికి సంబంధించిన నిబంధనలో జోక్యం చేసుకోవడం లేదని హైకోర్టు తెలిపింది. అన్ని బదిలీలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని పేర్కొంది. నిబంధనల చెల్లుబాటుపై పూర్తి స్థాయిలో వాదనలు వింటామంటూ విచారణను వాయిదా వేసింది.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:31/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 477805
2nd Prize Rs.7000/- 14457
3rd Prize Rs.3500/-
08181 08421 18500 30222 32316
41357 71582 80965 91568 98418
4th Prize Rs.200/-
2714 5295 5787 5845 8017 8275 8284
8359 9307 9409
5th Prize Rs.100/-
0702 1739 3127 3369 3374 3824 5121
6960 9747 9882
6th Prize Rs.50/-
0500 2158 2959 4929 6542 7786 9083
0636 2207 3010 5176 6905 7791 9093
0880 2210 3113 5224 6924 7802 9105
0942 2217 3146 5261 6950 7811 9173
1057 2231 3215 5288 7002 7821 9522
1376 2356 3275 5345 7005 7857 9540
1569 2379 3354 5748 7045 8491 9571
1584 2410 3528 5753 7129 8519 9669
1734 2518 3629 5790 7338 8651 9914
1769 2534 3677 5802 7359 8664 9932
1803 2581 3853 6015 7399 8677
1912 2667 4252 6057 7435 8713
1961 2678 4399 6161 7465 8770
2001 2680 4701 6254 7534 8894
2023 2711 4828 6534 7620 8898

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 358501
2nd Prize Rs.7000/- 75107
3rd Prize Rs.3500/-
05269 19620 20657 26979 37250
37699 40691 72657 75496 99937
4th Prize Rs.200/-
0648 1687 1893 3058 3247 3388 6080
7974 8233 9225
5th Prize Rs.100/-
0719 2222 2674 2688 3937 4713 4866
6861 8320 9501
6th Prize Rs.50/-
0023 1269 2546 3776 5851 7393 9030
0112 1367 2593 3817 5948 7494 9181
0221 1368 2615 3957 5959 7601 9239
0358 1369 2694 4036 6052 7844 9339
0466 1510 2746 4286 6158 7901 9477
0486 1783 2804 4334 6211 8007 9667
0492 1815 2870 4450 6469 8170 9840
0589 2052 2878 4768 6669 8187 9842
0611 2114 3009 4922 6673 8223 9906
0638 2143 3143 5074 6678 8324 9952
0751 2207 3161 5207 6949 8368
0778 2271 3212 5244 6959 8521
0962 2395 3237 5600 7091 8623
1035 2457 3434 5675 7317 8819
1237 2544 3614 5679 7390 8903

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:31/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 763669
2nd Prize Rs.7000/- 69473
3rd Prize Rs.3500/-
00985 03231 07136 26864 32018
36203 37988 45146 69916 73247
4th Prize Rs.200/-
0245 0781 1621 2449 4350 5319 6076
6699 8668 8939
5th Prize Rs.100/-
0062 0706 2534 3095 3935 4452 5162
6543 6646 9648
6th Prize Rs.50/-
0108 1473 3049 4087 5509 6620 8376
0409 1496 3057 4118 5705 6684 8557
0412 1635 3101 4191 5791 6915 8694
0546 1874 3253 4230 6141 6937 8695
0584 1918 3394 4252 6331 6968 8801
0589 2026 3435 4338 6357 7177 8906
0896 2301 3594 4391 6458 7279 9013
0948 2355 3600 4587 6463 7591 9340
1002 2477 3723 4721 6464 7681 9492
1110 2532 3744 4750 6465 7768 9534
1155 2557 3904 4995 6516 7783
1254 2771 3909 5186 6534 7804
1286 2884 3923 5192 6569 7923
1308 2921 4015 5329 6582 7925
1376 2924 4080 5369 6591 8091

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 184412
2nd Prize Rs.7000/- 63361
3rd Prize Rs.3500/-
07212 15276 21533 21574 21585
36307 43907 46431 47362 68535
4th Prize Rs.200/-
0000 0481 3831 4654 5573 5913 6312
6887 8091 8619
5th Prize Rs.100/-
0319 1511 2343 4657 4754 5313 5833
5888 6747 8349
6th Prize Rs.50/-
0078 1224 2540 4345 5959 7918 9253
0119 1338 2791 4470 6062 8146 9437
0305 1354 3050 4741 6155 8149 9519
0341 1543 3155 4885 6336 8176 9615
0441 1616 3250 4915 6870 8191 9698
0549 1665 3259 4968 7015 8257 9811
0563 1719 3358 4989 7074 8368 9917
0625 1723 3544 5007 7392 8393 9936
0685 1760 3706 5053 7396 8445 9962
0787 1766 3744 5109 7401 8596 9998
0865 1876 3861 5124 7436 8737
0913 1878 3889 5213 7578 8766
1065 1907 3932 5237 7612 8929
1097 1914 3973 5251 7657 8973
1188 2415 4046 5733 7896 9031

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:31/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 993100
2nd Prize Rs.7000/- 61739
3rd Prize Rs.3500/-
03399 27159 35899 44167 86609
91330 91514 97575 97936 99518
4th Prize Rs.200/-
1710 1922 3312 4283 6658 6734 7520
7754 8524 9270
5th Prize Rs.100/-
0237 1486 2932 3395 4112 6909 7630
7828 9167 9561
6th Prize Rs.50/-
0128 2033 3438 4355 5884 7234 9139
0156 2058 3474 4520 5907 7251 9141
0220 2105 3483 4551 6191 7485 9251
0279 2140 3651 4621 6397 7502 9317
0402 2196 3699 4649 6406 7639 9379
0459 2620 3825 4750 6519 7686 9431
0521 2717 3927 4753 6665 7713 9654
0620 2829 3974 5068 6697 8084 9674
0947 2849 4050 5132 6704 8133 9838
1575 3023 4072 5236 6733 8351 9986
1654 3274 4080 5275 6754 8379
1698 3305 4185 5323 6796 8448
1767 3376 4193 5336 7096 8706
1968 3392 4284 5766 7181 8788
1977 3428 4320 5879 7185 8856

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 831497
2nd Prize Rs.7000/- 89395
3rd Prize Rs.3500/-
08942 19211 21578 34748 51775
53370 69251 77236 78833 91971
4th Prize Rs.200/-
0033 2456 3354 4714 4763 7123 7147
7418 8516 9877
5th Prize Rs.100/-
3586 3605 5215 6425 7043 7659 8393
8632 9399 9666
6th Prize Rs.50/-
0127 1779 3692 5093 6837 7887 9129
0361 1783 3794 5212 6853 7938 9256
0517 1958 3826 5270 6973 8016 9293
0576 2098 3979 5453 6989 8053 9385
0617 2214 4022 5474 7152 8241 9506
0633 2244 4209 5770 7202 8341 9575
0638 2511 4272 5810 7301 8530 9658
0799 2802 4310 5925 7325 8663 9747
1051 2825 4348 6129 7349 8749 9751
1058 2908 4403 6234 7381 8887 9952
1108 3113 4449 6235 7489 8914
1289 3407 4617 6395 7638 8928
1293 3412 4744 6606 7672 8993
1359 3471 4969 6803 7735 8996
1669 3518 5038 6832 7844 9017

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:31/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 381502
2nd Prize Rs.7000/- 88194
3rd Prize Rs.3500/-
12506 20166 31865 38743 42738
49684 51040 74878 83891 97603
4th Prize Rs.200/-
0050 0417 0892 1216 2114 2760 5863
7068 7457 7518
5th Prize Rs.100/-
1145 1327 1573 2546 3461 3532 4997
6210 6227 9081
6th Prize Rs.50/-
0028 1249 2616 4011 5868 7272 8966
0053 1387 2651 4020 5977 7470 9018
0195 1426 2954 4105 5984 7525 9146
0296 1495 3026 4137 6067 7550 9150
0437 1517 3082 4154 6070 7775 9209
0439 1617 3157 4297 6174 7941 9356
0464 1718 3211 4308 6268 7955 9362
0619 1893 3225 4789 6414 7993 9386
0667 2168 3239 4859 6475 8053 9437
0751 2279 3304 5131 6580 8062 9935
0787 2354 3390 5185 6587 8322
0883 2416 3519 5262 6681 8378
0989 2470 3617 5385 6694 8635
1038 2534 3911 5608 6773 8756
1048 2560 3933 5830 7209 8836

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 929301
2nd Prize Rs.7000/- 72844
3rd Prize Rs.3500/-
05011 06831 23129 58749 67218
81546 91846 97223 97729 99426
4th Prize Rs.200/-
1735 1783 2133 2704 3556 4308 5098
5430 5496 9027
5th Prize Rs.100/-
0440 1288 2993 3826 4122 6094 6521
7078 7692 9120
6th Prize Rs.50/-
0257 1381 3659 4643 5923 7358 9175
0347 1688 3671 4681 5967 7469 9300
0423 1820 3678 4719 6190 7500 9375
0453 1825 3768 4770 6250 7636 9441
0895 2084 3897 4785 6273 7710 9467
0908 2449 3961 4826 6417 7713 9582
0937 2703 3991 5168 6453 7719 9627
0959 2884 4121 5303 6496 7820 9773
0980 3050 4158 5398 6644 8138 9857
0991 3136 4524 5518 6724 8219 9905
1022 3318 4572 5718 6815 8300
1040 3424 4580 5720 6819 8420
1259 3453 4589 5751 6860 8421
1287 3512 4615 5760 6932 8924
1361 3632 4621 5763 7210 9041

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:31/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 129716
2nd Prize Rs.7000/- 47240
3rd Prize Rs.3500/-
03545 06664 22352 31150 45007
61489 67294 69231 93359 93429
4th Prize Rs.200/-
0478 0564 1147 1678 2378 3211 5714
7091 8870 9483
5th Prize Rs.100/-
0148 0445 1203 1543 1864 2502 3532
5276 5573 9079
6th Prize Rs.50/-
0007 1223 2993 4471 6322 8194 9282
0071 1398 3038 4553 6384 8227 9415
0085 1496 3062 4569 6465 8236 9502
0193 1517 3282 4784 6592 8265 9550
0209 1537 3299 4786 6619 8283 9608
0288 1590 3501 5361 6646 8381 9639
0326 1639 3596 5480 6705 8400 9700
0347 1795 3665 5516 6744 8535 9722
0354 2334 3749 5556 6849 8645 9768
0381 2338 3811 5622 7190 8828 9867
0428 2545 3864 5682 7255 8864
0596 2563 3942 5703 7525 8939
0602 2714 4112 5936 7590 8968
0799 2829 4144 5999 7879 9163
0969 2949 4147 6232 7912 9227

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 938104
2nd Prize Rs.7000/- 57909
3rd Prize Rs.3500/-
27959 30010 34521 47470 64879
69767 70456 71989 84081 99689
4th Prize Rs.200/-
0813 1618 2491 2778 3183 3494 6082
6365 6671 8198
5th Prize Rs.100/-
2246 2297 3442 3758 5533 5755 6336
7518 8121 8643
6th Prize Rs.50/-
0193 1877 3246 4206 6320 7478 9098
0396 2121 3266 4364 6344 7482 9258
0403 2140 3374 4403 6500 7717 9383
0409 2145 3384 4744 6628 7860 9643
0847 2271 3554 4957 6768 8123 9649
0849 2371 3686 4986 6867 8173 9705
0974 2573 3817 5010 6974 8257 9728
1136 2594 3848 5263 7071 8510 9766
1322 2677 3924 5413 7170 8514 9775
1329 2752 3943 5544 7185 8578 9960
1343 2795 3965 5651 7287 8828
1576 2875 3977 5653 7327 8850
1641 2905 4136 6019 7425 8867
1748 2979 4162 6199 7439 8966
1869 3031 4196 6203 7443 8995

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:31/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 843718
2nd Prize Rs.7000/- 98436
3rd Prize Rs.3500/-
19345 21125 21800 32914 43117
54723 65331 65835 76204 87619
4th Prize Rs.200/-
0287 0408 1118 2457 2858 4872 7293
7443 9271 9599
5th Prize Rs.100/-
0253 2396 2423 4714 5073 5476 6221
6781 8337 9106
6th Prize Rs.50/-
0015 2244 4093 5125 6637 7962 9268
0092 2427 4193 5277 6649 7966 9365
0359 2487 4321 5413 6716 8169 9392
0534 2615 4461 5642 6791 8191 9396
0537 2640 4525 5756 6968 8212 9450
0596 2722 4529 5762 7072 8235 9490
0733 2847 4639 5789 7155 8304 9555
0882 2887 4742 5876 7208 8615 9596
1004 3090 4849 5909 7209 8686 9602
1538 3212 4863 6062 7333 8735 9783
1552 3482 4926 6073 7494 8765
1892 3512 4946 6146 7497 8926
1976 3637 5048 6161 7684 9001
2117 4051 5087 6170 7700 9084
2239 4052 5102 6250 7903 9092

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 831554
2nd Prize Rs.7000/- 42748
3rd Prize Rs.3500/-
18209 29564 31112 31935 53691
64134 64628 64921 97131 97226
4th Prize Rs.200/-
0180 0277 0898 1719 2211 5708 5977
7723 9776 9904
5th Prize Rs.100/-
0704 1028 2725 4715 5525 5982 6174
7900 8270 9513
6th Prize Rs.50/-
0116 1345 2660 4322 6299 8208 9402
0310 1429 2885 4505 6400 8287 9514
0846 1639 3070 4618 6714 8389 9669
0849 1696 3167 4626 6924 8562 9717
0850 1703 3266 4701 6960 8710 9744
0926 1720 3289 4737 7105 8754 9765
0956 1984 3299 4812 7223 8772 9768
0972 1985 3331 5013 7255 8814 9790
0985 2037 3438 5230 7491 8826 9955
1018 2080 3724 5241 7759 8907 9967
1030 2100 3732 5407 7787 9036
1087 2293 4070 5542 7816 9073
1125 2386 4212 5737 7824 9125
1214 2425 4255 5894 8080 9212
1225 2455 4315 6196 8198 9244

## వారం - వర్జ్యం

1-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ
విదియ రా.12-53; పూర్వాభాద్ర సా.06-23
వర్జ్యం తె.03-24 ల 04-54
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వృథా సంచారం చేస్తారు.

**కన్య:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభం. సమస్యలు పరిష్కారం.

**తుల:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. సామాన్య ధన లాభం పొందుతారు.

**కుంభం:** విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. రుణాలు తీరుస్తారు.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 17న మళ్లీ అమిత్‌షా రాక

## తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరు

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో మరోసారి పర్యటించనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి రాష్ట్ర బిజెపి నేతలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ పర్యటనలో అమిత్ షా పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. అదేవిధంగా వరంగల్ వేదికగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించనుంది.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. గత యేడాది సెప్టెంబరు 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ యేడాది వరంగల్‌లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర భద్రత దళాలతో వరంగల్‌లో కవాతు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ కవాతులో అమిత్ షా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి హైకమాండ్ తెలంగాణపై ఫోక్ చేసింది.

# అమెరికాకు బండి సంజయ్

## 10 రోజుల పాటు అక్కడే

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ అమెరికాకు వెళ్లనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున బయలుదేరి వెళ్లనున్నారు. పది రోజుల పాటు అక్కడే ఉండనున్నారు.

సెప్టెంబరు 2వ తేదిన అట్లాంటాలో జరిగే అమెరికన్ ప్రోగ్రేసివ్ తెలుగు అసోసియేషన్ 15వ వార్షికోత్సవంలో ఎంపి ప్రసంగించనున్నారు. అంతేకాకుండా వాషింగ్టన్‌డిసి, న్యూయార్క్, న్యూజెర్సీ, డల్లాస్‌తో పాటు పలు రాష్ట్రాలలో బండి సంజయ్ పర్యటించనున్నారు. పలువురు ఎన్ఆర్ఐ సంఘాలతో బండి సంజయ్ పాల్గొనున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ, సినీ, కళా, సాహిత్య, నాటక, సేవా, వైద్య, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొని సెప్టెంబరు 10వ తేదిన స్వదేశానికి రానున్నారు.

## టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన ఎమ్మెల్యే సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** రాఖీ పూర్ణిమ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ములుగు ఎమ్మెల్యే సీతక్క రాఖీ కట్టినారు. గురువారం ఉదయం సీతక్క జూబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంకు చేరుకొని రాఖీని కట్టారు. అదే విధంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఇతర మహిళలు కూడా రేవంత్‌కు రాఖీ కట్టారు. టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్ లోని తన సోదరి హితశ్రీ ఇంటికి వెళ్లి రాఖీని కట్టించుకొన్నారు. టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు ఆయన సోదరి జగదీశ్వరీ రాఖీ కట్టిన్నారు. సీతక్క తెలంగాణ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ ఇంటికి చేరుకొని ఆయనకు కూడా రాఖీనికట్టారు.

## దుండిగల్‌లో ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (దుండిగల్), ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎపిలోని విశాఖపట్నంకు చెందిన లక్ష్మోజీరావు, నిర్మలాదేవి దంపతుల కుమార్తె ప్రణతి(21) దుండిగల్‌లోని ఎమ్మెల్లార్ఐటి కళాశాలలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం విద్యనభ్యసిస్తూ కళాశాల వసతిగృహంలో ఉంటున్నది. చదువులో మొదటి నుండి చాలాచురుగ్గా ఉంటే ప్రణతి 10వ తరగతిలో 10/10 సాధించడంతోపాటు ఇంటర్, బిటెక్ మంచిమార్కులు సాధించుకున్నట్లు తెలిపారు. కాగా ఈ నెల 30న రాత్రి తోటిస్నేహితులతో ముచ్చ టించిన అనంతరం తన గదిలోకి వెళ్లిన ప్రణతి గురువారం ఉదయం తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన స్నేహితులు గదిలోకి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది. నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తర లించారు. కేసు దర్యాప్తులో ఉంది. కాగా మృతురాలి వద్ద లభించిన సూసైడ్‌లో సహ విద్యార్థులతో చనువుగా ఉండకపోవడంతోపాటు తాను అనుకున్న లక్ష్యాలను సాధించ లేకపోయానే అనే ఆందోళనతో మానసిక ఒత్తిడికిగురై ఆత్మహత్యకు చేసుకుంటున్నట్లు ఉందని తెలుస్తోంది.

## టిపిసిసి చీఫ్ రేవంత్ సమక్షంలో చేరికలు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మానకొండూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం ఆయన ఇంటి వద్ద పెద్ద ఎత్తున చేరినారు. మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం సర్పంచులు సమతరాజేందర్‌రెడ్డి, జ్యోతిబాలరాజు, ఉపసర్పంచ్‌పద్మరెడ్డి, సంఘం నాయకులు గోపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సత్య నారాయణరెడ్డి,పలువురు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినారు. రేవంత్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసం వద్ద కార్యకర్తలు మానకొండూర్ నియోజకవర్గంనుంచి తరలి వచ్చారు.

## ఆగస్టులోనూ తగ్గని హుండీ ఆదాయం

### రూ.127 కోట్లు పైగానే రాబడి

**తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. దేవదేవుని దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల సంఖ్యతోబాటు కానుకలు రాబడి కూడా అమాంతంగా రెట్టింపవుతోంది.



తాజాగా ఆగస్టు నెలకు సంబంధించి హుండీ ఆదాయం 127కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఆగస్టులో 14వతేదీ 5.67కోట్లు హుండీ కానుకల ఆదాయం లభించింది. 19వతేదీ 4.76కోట్లు రూపాయలు, 22న 4.44కోట్లు, 1వతేదీ, వతేదీ 4.24కోట్లు, 4.44కోట్లు, 17న 4.60కోట్లురూపాయలు ఇలా వరుసగా ఆదాయం గణనీయంగా వచ్చింది. ప్రతి రోజూ సరాసరి 4కోట్లు రూపాయలు వరకు ఆదాయం లభించింది. ఈ కానుకల లెక్కింపులతో 127కోట్లు రూపాయల వరకు ఆదాయం లభిం చింది. ఒక రోజువారీగా 70వేలమంది భక్తులకు దర్శనంకల్పించారు. సరాసరి 23లక్షలమంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు.

మరోరెండు వారాల్లో మొదలుకానున్న వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల రోజుల్లోనూ హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉండవచ్చునేది టిటిడి వర్గాల అభిప్రాయం.

# ఐక్యంగా పనిచేయండి.. అండగా ఉంటా

### సూర్యాపేటలో బిజెపి గెలుపు ఖాయం

### బిజెపి సమావేశంలో తరుణ్‌చుగ్ పిలుపు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నికల వేడి ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సమాయాత్తం కండి అంతా ఐక్యంగా పనిచేయండని పార్టీ అండగా ఉంటుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ అన్నారు. సూర్యాపేటలో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల ముఖ్య నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గెలిచే మొదటి నియోజకవర్గం సూర్యాపేట అన్నారు. 2014, 2018 ఎన్నికల్లో పార్టీ కొంత బలహీనంగా ఉన్నప్పటికీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామన్నారు. నేడు బిజెపి గ్రామాల్లో పటిష్టంగా ఉందని, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందన్నారు. అర్హులందరికీ పథకాలను అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. అందరూ ఐక్యంగా అహర్నిశలు శ్రమించి పనిచేయాలని పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. సూర్యాపేటలో సంకినేని వెంకటేశ్వరరావును గెలిపిస్తే మంత్రిని చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. సెంట్రల్ పార్టీ సర్వే ప్రకారం కష్టపడి పనిచేస్తే 12 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందనున్నట్లు ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టే కార్యక్రమాలతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలపై పోరాడాలని ప్రజలను చైతన్యపరచాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో నెలకొన్న వర్గపోరును అనుకూలంగా మల్చుకుని ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో, బూత్‌లో చిత్తశుద్ధితో పనిచేసి బిజెపిని గెలిపించాలన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శృతి, కోదాడ, సూర్యాపేట, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జాతీయప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

## వర్షం కురిపించాలని మేఘానికి రాఖీ

### పంటలను కాపాడాలని మహిళా రైతు మొర

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పచ్చని చేలు బీటలు వారుతుండగా, వివిధ పంటలు ఎండి పోతున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వర్షాలు కురిపించాలని కోరుతూ ఒక మహిళ వినూత్నంగా మేఘానికి రాఖీ కట్టింది. నారాయణ్‌పేట్ జిల్లా ఊట్కూర్ మండలంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం ఈ సంఘటన జరిగింది. మండల పరిధిలోని బిజ్వర్ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మి రక్షా బంధన్ పండుగ సందర్భంగా మేఘానికి రాఖీని చూపిస్తూ వర్షాలు కురిపించాలని వేడుకుంది. రాఖీ కట్టినందున అక్కగా తన కోరిక తీర్చి వర్షాలు కురిపించాలని, తద్వారా పత్తి, వరి, కంది తదితర పంటల్ను రక్షించాలని శ్రీ లక్ష్మి ప్రార్థించింది. కాగా జూలై నెలలో చివరి 13 రోజుల్లో భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. కానీ అగస్టు నెల ప్రారంభమైనప్పటి నుండి సరైన వర్షాలు కురవకపోవడంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం, సాధారణ ఉష్ణోగ్రతలు పెరగడం వంటి వాటితో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా వేసవి కాలం మారిదిగా ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో వరి, పత్తి, కంది, మొక్కజొన్న, సోయాబీన్ తదితర పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో వర్షాల కోసం మేఘాలకు రాఖీ కట్టి ఒక మహిళ మొరపెట్టుకోవడం సర్వత్రా ఆసక్తి కలిగిస్తోంది.

### మహిళా సంఘం సహాయకులకు

## సిఎం కెసిఆర్ రాఖీ పండుగ కానుక

- జీతాలు పెంచుతూ నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రక్షాబంధన్ కానుకగా, రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకులు(విఓఏ)ల వేతనాలను పెంచాలని సెప్టెంబరు నెల నుంచి జీతాలు అమలు అవుతాయని, దీని ద్వారా ప్రభుత్వం రూ.106కోట్ల రూపాయ భారం పడనుంది. మానవీయ నిర్ణయంతోనే తమకు నెలజీతాలతో భరోసా దొరికిందని, సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. మంత్రులపై సమావేశమైన మహిళా సంఘాల విఏఓలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు హరీష్‌రావు,



ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు వీరి జీతాలు రూ.8000పెరగనున్నాయి. రాష్ట్రం వ్యాప్తంగా 17,608 మందికి లబ్దిచేరనుంది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదేవిధంగా యునిఫాం డ్రెస్ విధానానికి సంబంధించిన విధివిధానలను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సిఎం ఆదేశించారు. గతంలో తమను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఎర్రబెల్లిదయాకర్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, సెర్ప్ సిఈఓ గౌతమ్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## హాస్తినలో వైఎస్ షర్మిల.. సోనియా, రాహుల్‌తో భేటీ

### సికిందరాబాద్ నుంచి పోటీ చేయాలన్న టిపిసిసి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలతో భేటి అయ్యారు. దాదాపు గంట్నరకు పైగా సమావేశం అయ్యారు. వైఎస్ షర్మిల వెంట బ్రదర్ అనిల్‌కుమార్ సైతం ఉన్నారు. ఉదయం 8.30గంటలకు సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీని విలీనం చేసే అంశంపై ప్రధానంగా జరిగినట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్టానం ఏపికి వెళ్లాలని కోరగా ఆమె నిరాకరించినట్లు తెలిసింది. ఇప్పటికే వైఎస్ షర్మిల పాలేరు టికెట్‌తో పాటు పలు నియోజకవర్గాలలో టికెట్ ఆశిస్తున్నది. అయితే కాంగ్రెస్ అధిష్టానం మాత్రం పాలేరు నుంచి తుమ్మల నాగేశ్వరరావును బరిలోకి దింపాలని భావిస్తుంది. షర్మిలను సికింద్రాబాద్ నుంచి పోటీ చేయాలని సూచించింది. ఇక్కడ క్రిస్టియన్ సామాజిక వర్గం ఎక్కువగా ఉందని, గెలుపు అవకాశాలు ఉంటాయని పిసిసి చెబుతుంది. కానీ ఈ ప్రతిపాదనకు షర్మిల నిరాకరించినట్లు తెలిసింది. తనకు పాలేరు టికెట్ కావాలని పట్టుబట్టినట్లు తెలుస్తోంది.

**కెసిఆర్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది: వైఎస్ షర్మిల**

కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశం అనంతరం వైఎస్ షర్మిల మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణాకు సంబంధించిన అంశాలపైనే సోనియా, రాహుల్‌గాంధీతో తాను చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేసే దిశగా తాను నిరంతరం పనిచేస్తుంటానన్నారు. కెసిఆర్‌కు కౌంట్‌డౌన్ మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు.

### రేపు జిహెచ్ఎంసి పరిధిలో

## లబ్ధిదారులకు 11,700 ఇళ్లు పంపిణీ

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పేదలు గౌరవంగా జీవించేలా రూపొందించిన డబుల్‌బెడ్ రూం ఇళ్లకల నెరవేరనుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలతో భాగంగా నిర్మాణం అయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను సెప్టెంబరు 2న లబ్దిదారులకు అందించనున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో 24 నియోజకవర్గాలలో ఈనెల 2వ తేదిన 11,700 మంది లబ్దిదారులకు అందించనున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో 24నియోజకవర్గాల్లో ఈనెల 2వ తేదిన 11,700 మంది లబ్దిదారులకు డిగ్నిటీ డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఒక్కొక్క నియోజకవర్గంలో 500 చొప్పున లబ్దిదారుల ఎంపిక చేయడం జరిగింది. అక్టోబరు 2వ తేదిన జిహెచ్ఎంసి పరిధిలో తొమ్మిది లోకేషన్లలో రాష్ట్రమంత్రుల, మేయర్, డిప్యూటీ స్పీకర్ ఆయా నియోజకవర్గంలో ఎంపిక చేసిన 11,700 మందికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల డిగ్నిటీ కాలనీ లాటరీ ద్వారా కేటాయింపుచేస్తారు. మంత్రి కెటిఆర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహుదూర్ పల్లిలో 1700 గృహాలు, మంత్రి సబితా ఇంద్రారెడ్డి రూ.2230 నివాసాలు, హోంమంత్రి మహమూద్ అలీ చాంద్రాయణగుట్టలో 770 గృహాలు, పౌరసంబంధాల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి రాజేంద్రనగర్ నార్సింగ్‌లో 356 గృహాలు, పశుసంవర్ధశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శేరిలింగంపల్లి 344 గృహాలు, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు కొల్లూరులో 3300 లబ్దిదారులకు, కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మేడ్చేల్‌లో 1500 మంది లబ్దిదారులకు, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ఉప్పల్ నియోజకవర్గంలో 500 గృహాలు, డిప్యూటీ స్పీకర్ పద్మారావు మేడ్చేల్ నియోజకవర్గంలో 1000 గృహాలను పంపిణీ చేయనున్నారు.

## ఎట్టకేలకు ఏనుగును బంధించిన అటవీ అధికారులు

### మరో మహిళను చంపిన ఏనుగు

**చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండల పరిసర ప్రాంతాల ప్రజలకు రెండు రోజులుగా కంటికి కునుకు లేకుండా చేస్తున్న ఒంటరి ఏనుగును ఎట్టకేలకు అటవీశాఖ అధికా రులు ఆపరేషన్ 'గజ' చేపట్టి గురువారం బంధిం చారు. అటవీ, రెవెన్యూ, పోలీసులు అధికారుల శ్రమించి ఒంటరి ఏనుగును అదుపులోకి తీసుకొ న్నారు. తమిళనాడు అటవీ ప్రాంతం నుండి బుధ వారం తెల్లవారుజాము గుడిపాల మండలం 190 రామాపురం గ్రామంలోకి వచ్చిన ఒంటరి ఏనుగు అక్కడే పొలాల్లో పని చేసుకొంటున్న భార్యభర్తలు సెల్వి, వెంకటేష్‌లపై దాడి చేసి హతమార్చింది. అలాగే బసవపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కార్తీక్‌పై ఒంటరి ఏనుగు దాడి చేయడంతో అతను తీవ్ర గాయాలు పాలై వేలూరు సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఒంటరి ఏనుగు మళ్లీ గురువారం తెల్లవారుజాము 190 రామాపురం నుండి తమిళనాడు సరిహద్దు గ్రామం బోడినత్తం వెళ్లి ఆ గ్రామంకు చెందిన వసంత (55)పై దాడి చేసి హతమార్చింది. అలాగే ఈ ఒంటరి ఏనుగు గుడిపాల మండల పరిధిలో నాలుగు పశువులు, మూడు కుక్కలను హత మార్చగా, గురువారం తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో మరో రెండు పశువులను హత మార్చింది. అటవీ ప్రాంతంనుండి నివాసర ప్రాంతంలోకి వచ్చిన ఒంటరి ఏనుగును బంధిం చడం అంత సులభం కాదని భావించిన అటవీశాఖ అధికారులు ప్రారంభంలో ఈ ఏనుగును మళ్ళీ అడవిలోకి పంపడానికి ప్రయత్నించారు. అయితే గ్రామాలకు సమీపంలో దట్టమైన అడవి లేకపో వడంతో ఏనుగు అటవీ ప్రాంతంలోకి వెళ్ళకుండా గ్రామాల్లోనే తిరుగులాడే పరిస్థితి ఏర్పడింది. దీంతో అటవీశాఖ అధికారులు తమ వద్ద శిక్షణ పొంది రామకుప్పం అటవీ ప్రాంతంలో వున్న శిక్షణ ఏనుగులు వినాయక, జయంత్‌లను రప్పించి ఆపరేషన్ 'గజ'ను చేపట్టి ఒంటరి ఏనుగును బంధించాలని నిర్ణయించారు. రామకుప్పం నుండి బుధవారం రాత్రి గుడిపాల మండలం 190 రామాపురం చేరుకొన్న శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు వినాయక, జయంత్‌లను తిష్ట వేసిన ఒంటరి ఏనుగు వున్న ప్రాంతంలోకి తీసుకెళ్లి ఆ ఒంటరి ఏనుగును బంధించడానికి చేసిన ప్రయత్నాలు ఫలితాలు ఇవ్వలేదు. 190 రామాపురం గ్రామ పరిసరాల్లో అప్పటి వరకు వున్న ఒంటరి ఏనుగు అక్కడి నుండి కదిలి చీలాపల్లి మీదుగా తాళంబేడు చేరుకొంది. అక్కడి నుండి మళ్ళీ ఆ ఒంటరి ఏనుగు తమిళనాడు సరిహద్దులో వున్న బోడినత్తం గ్రామం చేరుకొని అక్కడ వసంత అనే మహిళపై దాడి చేసి చంపివేసింది. మళ్ళీ ఒంటరి ఏనుగు అక్కడి నుండి 190 రామాపురం చేరుకొని చెరకు తోటల్లో తిష్ట వేసింది. అప్పటికే ఆపరేషన్ 'గజ' నిర్వహించడానికి సిద్ధమైన అటవీశాఖ అధికారులు శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు వినాయక, జయంత్‌లతో రంగంలోకి దిగారు.

## ఎఏఒపై అవినీతి ఆరోపణలు

### ఎసిబి విచారణకు డిజిపి ఆదేశం

**విజయవాడ, ఆగస్టు31, ప్రభాతవార్త ప్రతినిధి:** డిజిపి కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో ఎఎఒగా పనిచేస్తున్న ముపిరాల బాల సుబ్ర హ్మణ్యంపై పలు అవినీతి ఆరోపణలు వెల్లు వెత్తున్నాయి. పోలీసు ఉద్యోగులతో సహా పలువురు ఆయనపై నేరుగా డిజిపికి ఫిర్యాదు చేసారు. దాంతో స్పందించిన డిజిపి కె.రాజేంద్రనాద్‌రెడ్డి సుబ్ర హ్మణ్యంపై వచ్చిన ఆరోపణల విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీనిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి ముపిరాల బాల సుబ్ర హ్మణ్యంపై పలు అవినీతి ఆరోపణలు పరిశీలిం చారు. వాటిని సీరియస్‌గా తీసుకున్న డిజిపి తక్షణం విచారణ జరపాలని అవినీతి నిరోధక శాఖ(ఎసిబి)కి ఆదేశించారు.

## ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారమే సీట్ల కేటాయింపు

- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 74-78 సీట్లు వస్తాయి
- వైఎస్ షర్మిల చేరికను స్వాగతిస్తాం
- ఇడుపులపాయలో వైఎస్‌కు నివాళి
- భట్టికి రాయలసీమలో అడుగడుగున అపూర్వ స్వాగతం

**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీట్ల కేటాయింపులు వుంటాయని సిఎల్‌పి నాయకుడు భట్టీ విక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బృందంతో కలిసి గురువారం భట్టి విక్రమార్క తిరుపతికి బయలుదేరి వెళ్ళారు. దారిలో ఆయన ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కు నివాళి అర్పించి ఆయన స్పూర్తితోనే పాదయాత్ర చేశాననిఅన్నారు. జడ్చర్లలో భట్టీ తొలుత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 74 నుంచి 78 సీట్లు వచ్చే శాసనభ ఎన్నికల్లో వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆచరణకు సాధ్యం అయ్యే హామీలు మాత్రమే కాంగ్రెస్ ఇస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మాట ఇచ్చిందటే నిలుపుకుం టుందని ఆయన తెలిపారు. సీట్ల కేటాయింపు విషయంలో ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తెరపైకి తెస్తుండటంతో వివాదం నెలకొంటున్న సమయంలో భట్టీ కూడా అదే అంశంను స్పృశించడం గమనార్హం. భార్యాభర్తలు, తండ్రీకొడుకులు, తల్లికొడుకులు పోటీచేయాలని భావిస్తున్నారు ఈ నేపథ్యంలో భట్టీవిక్రమార్కకీలక వ్యాఖ్యలు చేశారు. కడప జిల్లా అలంఖాన్‌పల్లి వద్ద సిఎల్‌పి నేతకు భట్టీ విక్రమార్కకు ఘనస్వాగతం పలికినారు. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ ఇతరస్థానిక నాయకులు పాల్గొన్నారు. ఇడుపుల పాయలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద నివాళ్ళు అర్పించారు.

ప్రత్యేక ప్రార్థనలుచేశారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి దార్శనికత ఆయన ఆలోచనవిధానం ప్రతి ఒక్కరు ముందుకు తీసుకొని వెళ్ళాలని ఆయన కోరారు. వైఎస్ తన జీవితంను కాంగ్రెస్‌కు ధారపోశారని భట్టీ అన్నారు. షర్మిల కాంగ్రెస్‌కు వస్తే ఆహ్వానిస్తామని అన్నారు.

మార్చి 16నుంచి జూలై 2 వరకు పాదయాత్ర విజయవంత చేయడం వల్ల తిరుపతి వెళ్ళి వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటామని తెలిపారు. వైఎస్‌తో పనిచేసిన అనుభవంగొప్పది ఆయన హయాంలో చీఫ్ విప్‌గా పనిచేశాను.



గురువారం ఇడుపులపాయలో వైఎస్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సిఎల్పీ నేత భట్టి, తదితరులు

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.: 41/2023-24/SE(W-II)/EE-IV/DB/ Dt: 30.08.2023
Number of works : 2, Value of works : Rs. 189.32 Lakhs
Tender Opening Dt : 31.08.2023, Closing Date : 07.09.2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-IV Cell No.: 8187897572. For Commissioner

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
టెండరు నోటీసు నెం. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నం. 49/2023-24/CE/Civil/TS Transco/D.No.224/23, తేదీ: 28.08.2023.
పనిపేరు: హైదరాబాద్, విద్యుత్ సౌధ, SLDC 5వ మరియు 6వ అంతస్తులో 80 లీటర్ల సిలిండర్‌ల విధానం (MX200 MINIMAX తయారీ) FM 200 HFC 227ea యొక్క సరఫరా, స్థాపన మరియు టెస్టింగ్ పని. పని యొక్క అంచనా విలువ: రూ.10,52,560.00. టెండర్ స్పెసిఫికేషన్ నం.: హైదరాబాద్, విద్యుత్ సౌధ, చీఫ్ ఇంజనీర్/సివిల్ యొక్క 49/2023-24. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ(ఆన్‌లైన్): 28.08.2023 సా.05.00గం. తర్వాత. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేదీ (ఆన్‌లైన్): 05.09.2023 మ.03.30గం.వద్ద, బిడ్స్ స్వీకరణ (ఆన్‌లైన్)కు చివరి తేదీ, సమయం: 5.09.2023 సా.04.00గం.వరకు. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: (ఫైనాన్షియల్ బిడ్ స్టేజ్): 05.09.2023 సా.04.30గం.తర్వాత. టెండర్ ఆహ్వానించు అధికారి పేరు, చిరునామా: చీఫ్ ఇంజనీర్/సివిల్, TS ట్రాన్స్‌కో, విద్యుత్ సౌధ, రూమ్ నం.105, 'A' బ్లాక్, ఖైరతాబాద్, హైదరాబాద్, ఫోన్ నం.లు.040-23396000, Ext No.3202, 3354, 3352, 3569. తదుపరి వివరాలు "ఇ-ప్రొక్యూర్‌మెంట్" మార్కెట్‌ప్లేస్ @www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
R.O.No.21/23 సం/-చీఫ్ ఇంజనీర్/CIVIL

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల శాఖ, పర్యవేక్షక ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్-2, నాగర్‌కర్నూల్
ఈ దిగువ పనుల కోసం టెండర్ ఆహ్వానించబడింది. క్ర.సం.1. టెండర్ నోటీసు నం. 02/SE/2023-24. 2) 03/SE/2023-24. పనిపేరు: 1) పి.ఆర్.యల్.ఐ.యస్-వి.యం.సి-ప్యాకేజీ నెం.1-వెంకటాద్రి మెయిన్ కెనాల్ యొక్క తవ్వకం, కట్ట ఏర్పాటు మరియు సీఎం & సిడి పనులు కి.మీ. 0.000 నుండి కి.మీ.75.000 వరకు. 2) పి.ఆర్.యల్.ఐ.యస్-వి.యం.సి & యల్.యల్.సి.-ప్యాకేజీ నెం.2-వెంకటాద్రి మెయిన్ కెనాల్ యొక్క తవ్వకం, కట్ట ఏర్పాటు మరియు సిఎం & సిడి పనులు కి.మీ. 75.000 నుండి కి.మీ. 149.635 మరియు దిగువ స్థాయి కాలువ కి.మీ. 0.000 నుండి కి.మీ. 28.960 వరకు. అంచనా విలువ రూ.కోట్లలో. 1) 454.56. 2) 399.81.పై పనులకు టెండర్లను స్వీకరించు చివరి తేదీ: 19.09.2023 సా.4.30గం.వరకు. గమనిక: మిగతా వివరములకు www.tender.telangana.gov.in(or)www.eprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ నెం.2, నాగర్‌కర్నూల్.
DIPR.No.6042-PP/CL/Advt/1/2023-24 తేదీ: 31.08.2023

వార్త

మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.

-గ్రేషియన్

# ప్రమాదపు అంచున ప్రజారోగ్యం


జనారోగ్యమే జాతిమహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటుకేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర రాష్ట్రపాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగు తూనేఉంది. కొన్ని వ్యాధులు కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరి కొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీ ప్రజా రోగ్యంపై దాడులపరంపర సాగిస్తూనే ఉన్నాయి. అందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాల్సిన వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. వేలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. ఒక్కొక్క వ్యాధికి ఒక్కొక్క చరిత్ర ఉంది. మొన్నటి వరకు మొత్తం ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఆ రక్కసి ఎంతమందిని బలితీసుకున్నదో అంచనాలకే అందదు. అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా కరోనా తాకిడికి చిగురుటాకులా వణికిపోయింది. ఆవ్యాధి తగ్గినా సీజనల్‌గా వచ్చే వ్యాధులతో లక్షలాది మంది ఆస్పత్రిపాలవుతున్నారు. సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. విషజ్వరాల బారిన పడి బీదాబిక్కి, ధనిక అని తేడాలేకుండా అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ దవాఖానాలన్నీ కిటకిటలాడిపోతున్నాయి. మరోకపక్క గుండెజబ్బులు వయసుతో నిమిత్తం లేకుండా ప్రాణాలు తీస్తున్నాయి. అన్నింటికంటే మించి కేన్సర్ వ్యాధి విస్తరణ ఆందోళన కలిగిస్తున్నది. కేన్సర్ బాధితులు, మృతుల సంఖ్య పెరిగిపోతున్నది. భారత్‌లో 2020లో దేశవ్యాప్తంగా పదమూడులక్షల తొంభైరెండువేల కేన్సర్ కేసులు నమోదైతే 2021లో ఆ సంఖ్య పద్నాలుగు లక్షల ఇరవైఆరు వేలకు చేరింది.గత యేడాది అది పద్నాలుగు లక్షల అరవైఒక్కవేలకు పెరిగింది. ఇక దేశవ్యాప్తంగా 2018లో ఏడులక్షల ముప్పై మూడువేల మంది ప్రాణాలను కేన్సర్ బలితీసుకుంటే గత యేడాది చివరి నాటికి ఎనిమిది లక్షల ఎనిమిదివేల మంది ప్రాణాలు తీసింది. భవిష్యత్తులో ఈ మహమ్మారి మరింత ఉధృతంగా విస్తరించే అవకాశం ఉందని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) హెచ్చరించింది.పెద్దపేగు, కాలేయం, అన్నవాహిక, నోరు, పెదవుల తదితర అవయవాలకు కేన్సర్ సోకడానికి మద్యపానం కారణమవుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ధూమపానం వంటివి తోడైతే ప్రమాద తీవ్రత ఇంకా పెరుగుతుందని వెల్లడిస్తున్నారు. పొగాకు వాడకాలు అత్యంత ప్రమాదకరంగా తయారవుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగంలోని వైద్యసంస్థల పనితీరు అంతకంతకు దిగజారిపోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో వైద్యరంగంపై ప్రత్యేక దృష్టిపెట్టి కొన్నిచర్యలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో కొందరుసిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ వైద్యరంగాన్ని ప్రజలకు దూరం చేస్తున్నదేమోననిపిస్తున్నది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని ఒకపక్క పాలక పెద్దలు పదేపదే ప్రకటిస్తుంటే మరొకపక్క క్షేత్రస్థాయిలో జరుగుతున్న సంఘటనలు ఆవేదన కలిగిస్తున్నాయి. శస్త్ర చికిత్స అనంతరం ఒక మహిళ కడుపులో దూదిని మరిచిన కొందరు వైద్యుల నిర్లక్ష్యానికి ఒక నిండుప్రాణం బలైంది. అలాగే మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో అదే తప్పో, పొరపాటో జరిగింది. బాధిత మహిళకు ప్రసవం చేసే సమయంలో వాడిన కాటన్ ప్యాడ్స్‌ను తొలగించకుండానే డిశ్చార్జ్ చేశారు. దీంతో భరించలేని కడుపు నొప్పితో ఆస్పత్రిపాలైన ఆ బాలింతను హుటాహుటిన ఆస్పత్రికి తరలించి కడుపునొప్పికి మూలమైన కాటన్ ప్యాడ్స్‌ను తొలగించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రభుత్వ వైద్యశాలల పట్ల నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తాయి. ఇక ప్రైవేట్ వైద్యరంగం ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. కార్పొరేట్ రంగం ప్రవేశించినప్పటినుంచి వైద్యం అనేది బీదాబిక్కి బడుగు వర్గాలకే కాదు మధ్య తరగతి వారికి కూడా అందని పండుగా తయారైంది. రోగిని, రోగాన్ని పరీక్షించి వైద్యం అందించేరోజులుపోయి రోగి జేబును చూసి వైద్యం అందించే దురదృష్టపు రోజులు దాపురించాయి.సొంత డబ్బులో లేక బ్యాంకుల నుంచి అప్పోసొప్పో చేసి నక్షత్రపు హోటళ్లస్థాయికి మించిన ఆస్పత్రిని నిర్మించడం ఆ తర్వాత ఆ పెట్టుబడిని వడ్డీతోసహా రాబట్టడం కోసం చేయరాని, చేయకూడని పనులు కూడా చేయడానికి కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు వెనుకాడడం లేదు. అందరూ అలానే వ్యవహరిస్తున్నారని చెప్పలేం కానీ అధికశాతం ఆ మార్గంలోనే పయనిస్తున్నారు.ఇది రోజురోజుకు పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహిస్తున్నది. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవసరమైన చర్యలు చేపట్టాలి.

> జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుణ్ణి పొందినప్పుడు కలుగుతుంది.



ఎస్.రాధాకృష్ణన్

> స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### రైతుకు దళారీ పోటు

రైతు పొలంలో విత్తు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మకై పంటకు ధర లేకుండా చేస్తున్నారు.దీనితో రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు.రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంటమీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధికలాభాలు గడిస్తున్నారు.ప్రభుత్వం వెంటనేదళారీ వ్యవస్థను రద్దుచేసి రైతులు పండించిన పంటకు ప్రభుత్వమే మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. అదే 2003డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండు సంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈమధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది సుప్రీంకోర్టు ఈ విషయంతెలిపినా తెలియనట్టు ప్రభుత్వం ఉంది. సంఘాలెనున్నా ఏదో తూతూ మంత్రంగా ఓ లేఖరాసి చేతులు దులుపుకుంటున్నారు. ఇది న్యాయపరమైన అంశం. ఇట్టి విషయాన్ని ఎవరికి చెప్పాలో తెలిసినా చేతకానితనం వెంటాడుతుంది. ఈ సమస్యకు పరిష్కారమెప్పుడు.

-సి.శేఖర్, పాలమూరు

### తప్పుతున్న అంచనాలు

ప్రపంచంలో ఏ దేశానికి లేని విధంగా మన దక్షిణాది రాష్ట్రాలకు ప్రకృతి ప్రసాదించిన పెద్దవరం రుతుపవనాలు. కానీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా వర్షం పడడంపై పూర్తిస్థాయి అంచనాలు వెలువరించడంలో మన శాస్త్రజ్ఞులు విఫలమవుతున్నారు. మనదేశంలో దశాబ్దకాలం క్రితం ఏర్పాటైన ప్రత్యేక మాన్సూన్ మిషన్ ప్రగతి అంతంత మాత్రంగా ఉంది. ఈ మిషన్ ద్వారా పరిశోధనలు మరింత వేగంగా విస్తృతం కావడానికి అవసరమైన నిధులు, విధులతో కూడిన కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అభివృద్ధి అంటే ధరలు పెంచడమేనా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకు వచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తితగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి.అటువంటి సమయంలో అవసరమైననిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. పాలకులకు ఆర్థికశాస్త్రం తెలియదా! అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు. ప్రజలు పన్నులు కడుతున్నప్పుడు అడిగే హక్కు ఉంటుంది. కావున ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి అని సామాన్య మానవుడు కోరుకుంటున్నాడు. ఈసమస్యను తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే.

-పి. సత్యనారాయణ, హైదరాబాద్

### దేశానికి సేవ చేయాలి

ఇటీవల కాలంలో మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా,లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్య్ర పోరాటయోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్య్ర పోరాటం చేసి దేశం కోసం తన ధన,మానప్రాణాలు పోగొట్టుకున్నారు. మరి నేడు విదేశాలకు వెళ్లి తెల్లదొరలకు సలామ్ చేస్తూ వారికి సేవ చేయడం మంచిదేనా?దేశ పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు చేయడం ఆపివేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### దీనావస్థలో యూనివర్సిటీలు

ఒకప్పుడు యూనివర్సిటీలు విద్యార్థులు,ప్రొఫెసర్స్‌లతో నిండిపోయి కళకళ లాడుతుండేవి. పరిశోధనలు చేసి గొప్ప గొప్ప మేధావులు పుట్టుకొచ్చేవారు. యూనివర్సిటీలు విద్యాబండాగారాలుగా వెలసిల్లేవి. పరిశీలనాత్మకమైన లోతైన పరిశోధనలు జరిగేవి. ఒకప్పుడు యూనివర్సిటీల్లో సీటు రావడమే గొప్ప అదృష్టంగా భావించేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనపడడం లేదు. విద్యార్థులు లేక యూనివర్సిటీలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్స్ లేక చాలా డిపార్ట్‌మెంట్స్ మూతపబడి పరిశోధనలు కుంటుపడుతున్నాయి. ప్రభుత్వం మాత్రం యూనివర్సిటీలకు ఖాళీ అయిన వీసీ, రెక్టార్‌పోస్టులను భర్తీ చేస్తోంది తప్ప ఖాళీ అయిన ప్రొఫెసర్స్ పోస్టులను భర్తీ చేయడం లేదు.

-దస్తగిరి, సోగనూర్, కర్నూల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అటవీ చట్టసవరణతో ఆదివాసీల కష్టాలు తీరేనా?

*చట్టసవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అటవీ, అటవీ భూములపై విస్తృత అధికారాలు లభించాయి. బిల్లులోని సెక్షన్ 3సి రాష్ట్రప్రభుత్వ, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఏ ప్రభుత్వ యంత్రాంగానికైనా సంస్థకైనా కేంద్ర ప్రభుత్వమే ఆదేశాలు ఇచ్చే విధంగా చట్టసవరణ బిల్లు కేంద్రానికి కట్టబెట్టింది. అటవీ చట్టం అమలులో మినహాయింపుల విధివిధానాలు రూపొందించడం, వాణిజ్య వనాల చెట్లపెంపకం, ప్రాజెక్టుల వల్ల నష్టపోయిన అడవులకు బదులు పరిహార అడవుల పెంపకం, అటవీ ఉత్పత్తుల వినియోగం, తదితర సంబంధించిన విధి విధానాల నిర్ణయాధికారాన్ని కేంద్ర ప్రభుత్వం వద్ద చట్టసవరణ కేంద్రీకృతం చేసింది. రాజ్యాంగంలోని 42వ సవరణను అనుసరించి ఏడవ నిబంధన కింద అడవులను ఉమ్మడి జాబితాలో చేర్చారు. వలస పాలన విధాన దృక్పథానికి భిన్నంగా ప్రజాస్వామీకరణ చెందిన అటవీ పాలనా విధానం దేశానికి కావాలి.*

**బొల్లిముంత సాంబశివరావు**

అటవీ (సంరక్షణ) చట్టం 1980కి చేసిన సవరణలను ఎటువంటి చర్చ లేకుండానే 20 నిమిషాల్లో పార్లమెంటు ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించడం చూస్తే, మోడీ ప్రభుత్వం చర్చకు ఎంతగా భయపడిందో అర్థమవుతుంది. అసలు సవరణలు ఎందుకు చేయాల్సివచ్చింది. సవరించిన చట్టం వలన ఎవరికి ప్రయోజనం కలుగుతుంది. అటవీ భూములను పరిరక్షించడానికి లేక అన్యాక్రాంతం చేయడానికా అన్న అంశాలను పరిశీలిస్తే చట్ట సవరణల ఉద్దేశం వెల్లడవుతుంది. దేశ మూలవాసులైన గిరిజనులు అటవీ, అటవీసంపదల మీద పూర్తి హక్కుల స్వతంత్ర జీవనం సాగించారు. ఎవరి అధికారాన్ని ఆమోదించలేదు. బ్రిటిష్ వలస పాలనలో కూడా చాలా కాలం ఆ హక్కును నిలబెట్టుకునే పోరాటాలు చేశారు. ఆదివాసీ ప్రజలను లొంగతీసుకునేందుకు వలస పాలకులు అనేక ప్రయత్నాలు చేశారు. దేశంలోని సంపదలతోపాటు అటవీ సంపదలను కొల్లగొట్టేందుకు ఆదివాసీ ప్రజలపై అణచివేత సాగించి, అడవులపై నియంత్రణ సాగించారు. 1805 నుంచి వారి దేశ అవసరాలకు పెద్దఎత్తున అటవీ కలపను తరలించుకుపోవటమే కాకుండా భారతదేశంలో నిర్మించే రైల్వేలైన్లకు కూడా విచ్చలవిడిగా అటవీ కలపను ఉపయోగించారు.అనేక నిరంకుశ చట్టాలు చేశారు. 1855లో భారత గవర్నర్‌గా ఉన్న డల్‌హౌసీ మొదటిసారిగా అటవీ విధానాన్ని ప్రకటించి, అటవీ సంపదలన్నీ ప్రభుత్వ ఆస్తిగా పేర్కొన్నాడు. 1864లో అటవీ ఇన్స్పెక్టర్ జనరల్ నియామకంతో ఆదివాసీలపైన బ్రిటిష్ ప్రభుత్వ పెత్తనం ప్రారంభమైంది. 1865 మొట్టమొదటి అటవీ చట్టం చేయడం ద్వారా అడవులను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకునే అవకాశం వలస పాలకులకు ఏర్పడింది. 1878 అడవులపై గిరిజన గ్రామాలకు గల హక్కులపై ఆంక్షలు విధిస్తూ చట్టంలో మార్పులు చేయడం ద్వారా బ్రిటిష్ పాలకులు అధికారాన్ని విస్తృతపరుచుకున్నారు. 1994లో చేసిన అటవీ విధాన ప్రకటన బ్రిటిష్ ప్రభుత్వ పట్టును మరింత పెంచింది. ఈ అటవీ విధాన ప్రకటనలో అటవీ ప్రాంతాన్ని సామాజిక, ప్రైవేట్ అడవులతో సహాబలవంతంగా స్వాధీనం చేసుకునే అధికారం పొందింది. 1952, 1980లలో ప్రకటించిన అటవీ విధానాలు అడవుల వర్గీకరణతోపాటు గిరిజనులను అడవుల నుండి ఖాళీ చేయించేందుకు పూనుకున్నాయి. 2014లో ఎన్డీయే నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం గత పాలకుల కన్నా దూకుడుగా పెట్టుబడిదారీ విధానాలు అమలు జరుపుతూ ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మటే కాకుండా అటవీ భూములను, సంపదలను దేశ,విదేశీ, కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలు అమలు జరుపుతూ అందుకు అనుగుణంగా అటవీ చట్టాలను సవరిస్తున్నది. అందులో భాగమే 1980 అటవీ చట్టసవరణ. అడవి అనే దానికి సరైన నిర్వచనం ఏ అటవీ చట్టంలోనూ పాలకులు పేర్కొనలేదు. 1996 నాటి గాదావర్మన్ తిరుమల్ పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు తీర్పులో సుప్రీంకోర్టు అడవిఅంటే ఏమిటనేది స్పష్టపరచటమే కాకుండా కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టపరిధిలో లేని అడవులను, అడవిగా గుర్తించాలని, అడవిగా కన్పిస్తే అది అడవి కాబట్టి దాన్ని రక్షణ పరిధిలోకి తీసుకోవాలని పేర్కొంది.

2021 అక్టోబరు రెండు పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ 1980 అటవీ సంరక్షణ చట్టంలో మార్పులు చేస్తూ ఒక ముసాయిదాను విడుదల చేసింది. దీనిపై 15రోజుల్లో అభిప్రాయాలను, వ్యాఖ్యలను పంపాలని కోరింది. దేశవ్యాప్తంగా దీనిపై చర్చించడానికి విధించిన కాలపరిధి చాలా తక్కువ. అయినా అనేక మంది బాధ్యతగల వ్యక్తులు, ప్రజాసంఘాలు తమ వ్యతిరేకతను విమర్శలను పంపటం జరిగింది.అభిప్రాయాలను అమలు పరిగణనలోకి తీసుకోకుండా మొదటి ముసాయిదాన్నే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఏదైనా ఒక బిల్లును పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ముందుగా పరిశీలిస్తుంది. కేంద్ర ప్రభుత్వం బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపకుండా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపింది.



ఈ కమిటీలో ప్రతిపక్ష సభ్యులు కొద్ది మందే ఉండటం వలన మెజారిటీ అభిప్రాయం బిల్లుకు అనుకూలంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ఈ చర్య స్టాండింగ్ కమిటీని ఉద్దేశపూర్వకంగా విస్మరించడమే. భారతీయ అటవీ చట్టం 1927 కలప, ఇతర వనరులను నిర్వహించే లక్ష్యంతో రూపొందించబడింది.రాష్ట్ర ప్రభుత్వాలుతమ వద్ద ఉన్న ఏదైనా అటవీ భూమిని రిజర్వు చేయబడిన లేదా రక్షిత అడవులుగా తెలియచేయడానికి ఇది వర్తిస్తుంది. అటువంటి భూమి హక్కులు చట్టం నిబంధనలకు లోబడి ఉంటాయి. అటవీ సంరక్షణ చట్టం 1980 అటవీ నిర్మూలనను నిషేధించడానికి రూపొందించబడింది. ఈ రెండు చట్టాలు గిరిజనులను నియంత్రించే విధంగా ఉన్నా అడవి రక్షణ గురించి పేర్కొన్నాయి. కేంద్ర ప్రభుత్వ చట్టసవరణలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. 1980 అటవీ సంరక్షణ చట్టం సుప్రీంకోర్టు తీర్పునసరించి అడవులను వాటి యాజమాన్య వర్గీకరణతో సంబంధం లేకుండా అడవులుగా గుర్తించాలని చెప్పింది. అలా అడవిగా గుర్తించబడిన ఏ ప్రాంతమైనా రక్షణ నిబంధనలు వర్తిస్తాయి. కాని చట్టసవరణ బిల్లు క్లాజ్‌లో 1ఎ(1) ప్రకారం 1980 అక్టోబర్‌కు ముందు అడవి అని రికార్డు అయినప్పటికీ 1927 భారత అటవీ చట్టనిబంధనల ప్రకారం నోటీఫై కాని, ప్రకటించని అటవీ భూములను అదే విధంగా డిసెంబరు 1996నాటికి అటవీయేతర భూములుగా గుర్తించబడని అటవీ భూములను ఇక నుండి అటవీ భూములుగా గుర్తింపు ఉండదు. పై రెండు రకాల అటవీ భూములను అటవీ పరిరక్షణ చట్టం నిర్వచనం నుంచి తొలగించబడతాయి. ఇక ఆ ప్రాంతాలు అడవికాదుగనక అటవీ హక్కుల చట్టం వర్తించదు. ఇది సుప్రీం కోర్టు అడవి నిర్వచనాన్ని కుదించడమే. ఈ సవరణ వలన విస్తృత అటవీ ప్రాంతం అన్యాక్రాంతమవుతుంది. 1927 భారత అటవీ చట్టంలో జమీందారీ, ఎస్టేట్ ప్రాంతంలోని అడవులను నోటిఫై చేయలేదు. ఇవన్నీ ఎక్కువ భాగం పర్యావరణానికి పేరు పొందిన ఆరావళి పర్వతాలు. 2021 నాటి ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పరిశీలిస్తే భారతదేశం మొత్తం మీద 7,13,789 చదరపు కిలో మీటర్ల అటవీ భూమి విస్తీర్ణత నమోదు చేయబడగా అందులో లక్షా 79వేల కిలోమీటర్ల భూమి అటవీ ప్రాంతం వెలుపల ఉంది. దాని ఫలితంగా అడవులలో నివసించే ఆదివాసి, ఆదివాసియేతర ప్రజలు అటవీ భూములపై హక్కులను, జీవనోపాధిని కోల్పోతారు. సవరించిన చట్టం ద్వారా కొన్నిరకాల అటవీ భూములను చట్టం ద్వారా కల్పించబడిన రక్షణ నుండి మినహాయిస్తుంది. చట్టం కింద ఇప్పటివరకు రక్షించబడుతున్న భూములను వాణిజ్య దోపిడీకి ద్వారాలు తెరుస్తుంది. దేశంలో సగం అటవీ భూములు రక్షణ లేని పరిస్థితుల్లో ఉన్నాయి. చట్టంలోని నిబంధన పరిధిలోకి రాని అటవీభూమి, సవరణ తర్వాత చట్టం నుంచి తొలగిస్తుంది. రైలు ట్రాక్ లేదా పబ్లిక్ రోడ్డు 0.10హెక్టార్ల వరకు అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి 100 కిలోమీటర్ల పొడవున అటవీ భూమి కలిగి ఉంటాయి. భద్రతకు సంబంధించిన మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం 10 హెక్టార్ల అటవీ భూమి కేటాయించవచ్చు. సరిహద్దు ప్రాంతాల్లో వ్యూహాత్మక ప్రయోజనాల కోసం 100 కిలోమీటర్ల అటవీ భూమి వినియోగించడం అంటే భారతదేశంలోని మొత్తం ఈశాన్య ప్రాంతం, హిమాలయ ప్రాంతంలోని మెజారిటీ భూమికి సమానం. ఈ భూములన్నీ ఆచరణలో ప్రైవేట్ సంస్థ పరమవుతాయి. దీనివల్ల ఆ ప్రాంతాల్లోని గిరిజన ప్రజలు భూములు కోల్పోయి జీవనం చిన్నాభిన్నమవుతుంది.అటవీ చట్టాల అనుమతి నుండి సవరణలో మినహాయింపులు ఇవ్వడం వలన అటవీ భూమి అధిక భాగం అన్యాక్రాంతమవుతుంది. 1980 అటవీ సంరక్షణ చట్టానికి ముందే 40లక్షల 30వేల హెక్టార్లఅటవీ భూమి అన్యాక్రాంతమైతే చట్ట సవరణ మూలంగా ఏవిధంగాఅటవీ భూమి అన్యాక్రాంతమయ్యేది ఊహించగలం. చట్టసవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అటవీ, అటవీ భూములపై విస్తృత అధికారాలు లభించాయి.బిల్లులోని సెక్షన్ 3సి రాష్ట్రప్రభుత్వ, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఏ ప్రభుత్వ యంత్రాంగానికైనా సంస్థకైనా కేంద్ర ప్రభుత్వమే ఆదేశాలు ఇచ్చే విధంగా చట్టసవరణ బిల్లు కేంద్రానికి కట్టబెట్టింది. అటవీ చట్టం అమలులో మినహాయింపుల విధివిధానాలు రూపొందించడం, వాణిజ్య వనాల చెట్లపెంపకం, ప్రాజెక్టుల వల్ల నష్టపోయిన అడవులకు బదులు పరిహార అడవుల పెంపకం, అటవీ ఉత్పత్తుల వినియోగం, తదితర సంబంధించిన విధి విధానాల నిర్ణయాధికారాన్ని కేంద్ర ప్రభుత్వం వద్ద చట్టసవరణ కేంద్రీకృతం చేసింది. రాజ్యాంగంలోని 42వ సవరణను అనుసరించి ఏడవ నిబంధన కింద అడవులను ఉమ్మడి జాబితాలో చేర్చారు. వలస పాలన విధాన దృక్పథానికి భిన్నంగా ప్రజాస్వామీకరణ చెందిన అటవీ పాలనా విధానం దేశానికి కావాలి. ●

# లేఆఫ్‌లతో లైఫ్‌లో గందరగోళం

**రావుశ్రీ**

రెండువేల ఎనిమిది సంవత్సరంలో సంభవించిన ఆర్థిక మాంద్యం అనంతరం తిరిగి ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం గత మూడు సంవత్సరాల నుండి ప్రపంచ దేశాలను వెంటాడుతున్నది. 2019లో ప్రపంచ దేశాలను వణికించిన కరోనా వైరస్ దాడికి దాదాపు అన్ని దేశాలు ఆర్థికంగా చితికిపోయి, చిగురుటాకులా వణికిపోయాయి. అంతేకాకుండా భారీ ఎత్తున ప్రాణనష్టం కలిగింది. పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయి బతుకులు ఛిద్రం అయ్యాయి. వివిధ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తీసుకున్న పలు నిర్ణయాలతో కుదుటపడుతున్న ప్రజల బతుకులు, వివిధ ఆర్థిక వ్యవస్థలు 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో తిరిగి ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉగ్రరూపం సంతరించుకుంది. దీంతో ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక రంగాన్ని శాసిస్తున్న 'సేవారంగం సాఫ్ట్‌వేర్ రంగం'లో తీవ్ర ఒడిదుడుకుల్ని చవిచూస్తుంది. ముఖ్యంగా ప్రముఖ టెక్ కంపెనీలు ఇటీవల కాలంలో లే ఆఫ్‌లు ప్రకటిస్తూ లక్షల సంఖ్యలో ఉద్యోగాలు ఊడబెరుకుతున్నాయి. కేవలం గత మే నెలలో ఒక అమెరికాలోనే 80వేల ఉద్యోగాలు గాలిలో దీపం అయ్యాయి. ఈ 2023 సంవత్సరం ప్రారంభం నుంచి నేటి వరకూ సుమారు రెండు లక్షల ఉద్యోగాలు టెర్మినేట్ చేశారు. 2023 డిసెంబరు ముగింపు నాటికి మరో ఐదు లక్షల ఉద్యోగాలు హుష్‌కాకి కాబోతున్నట్లు ప్రపంచ ఆర్థిక సంస్థల నివేదికలు



చెబుతున్నాయి. కొవిడ్, రష్యా,ఉక్రెయిన్ కారణాలతో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సాఫ్ట్‌వేర్ రంగంలో లే ఆఫ్‌లకు మరొక ప్రధాన కారణం 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'(ఎ.ఐ) అని పులువురు నిపుణులు తెలియచేస్తున్నారు. రోబోట్స్, ఛాట్ జిపిటి, ఎ.ఐ వంటి వివిధ విప్లవాత్మక ఆవిష్కరణలతో పనుల్లో వేగవంతం, కచ్చితత్వం పెరిగి మనిషి ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతూ, బతుకులు భారంగా మారుతున్నాయి. ఇటువంటి సమయంలో సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వాలు నూతన కెరీర్ అవకాశాలపై దృష్టి పెట్టాలి. నూతన విద్యా విధానాలు ప్రవేశపెట్టాలి. మారు తున్న కాలానికి అనుగుణంగా కెరీర్ గైడెన్స్ అందిపుచ్చుకుని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా ప్రపంచ దేశాల మధ్య శాంతి, సహకారం అవసరం. అంతర్జాతీయంగా ఉన్న ఉగ్రవాదం, వివక్షతలు వంటి సమస్యలపై అన్ని దేశాలు సమిష్టిగా పోరాటం చేయాలి. శాంతి స్థాపనకు కృషి చేయాలి. శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవడం ద్వారానే నిరుద్యోగం, ఆర్థికమాంద్యం, అధిక ధరలను, ద్రవ్యో ల్బణం వంటి దుష్పరిణామాల నుంచి బయటపడగలం. అంత ర్జాతీయ సంస్థలు నిష్పాక్షికంగా వాటి ఆశయాల సాధనకు పనిచేయాలి. అన్ని దేశాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి. అందరి అభివృద్ధితోనే మన అభివృద్ధి ముడిపడి ఉంది అని అందరూ గ్రహించాలి. ●

# రైతు సంక్షేమమే ప్రభుత్వ విధి!

**మోటె చిరంజీవి**

రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నటువంటి సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సిఎం కెసిఆర్ రైతు బిడ్డగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చాడు. అందులో ప్రధానమైనవి రైతుబంధు, రైతుబీమా, పంటకు ముందు రైతుకు ఆసరా కల్పించే దిశగా ఇచ్చేదే రైతుబంధు. ప్రమాదవశాత్తు రైతు చనిపోతే కుటుం బం ఆగం కాకుండా ఉండడానికి ఇచ్చేదే రైతు బీమా. అయితే రైతుల కళ్లల్లో మరో ఆనందం కోసం రైతు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అమలు చేస్తుంది. కేంద్రంతన సహాయసహకారాలు నిరాకరించినప్పటికీ రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. రూ.36వేల లోపు రుణాలలో ఇదివరకే మాఫీచేసి రూ.17వేల కోట్ల భారాన్ని ఎత్తు కున్నటువంటి ప్రభుత్వం ఇప్పుడు 29.61 లక్షల రైతుల కుటుం బాలకు లబ్ధి కలిగేలా లక్ష రూపాయల రుణాలను రద్దు చేయాలని నిర్ణయం తీసుకుని ఆ దిశగా మాఫీ చేస్తుంది. మరికొద్ది రోజుల్లో అది కూడా ముగుస్తుంది. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో బీడు వాడిన భూములు, సాగు చేయబడని భూములు ఉండేవి. నీళ్లు లేక, విద్యుత్ లేక పంటలు పండక రైతులు అరిగోశపడేటోళ్లు. స్వరాష్ట్రం సాధించుకున్నాక తెలంగాణ రాష్ట్రంలో రైతుల రూపు రేఖలు మారిపోయాయి. సాగు విస్తీర్ణం పెరిగింది. భూగర్భజలాల కోసం, వాటి పెరుగుదల కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. చెరువులను మరమ్మత్తు చేసి, పూడికలు తీసి, నీటి నిల్వను పెంచడం జరిగింది. బీడుపడ్డ భూములన్నీ సస్యశ్యామల మయ్యాయి. పచ్చటి తివాచీ పరిచినట్టుగా యేడాదికి రెండు, మూడు పంటలు పండిస్తున్నారు. రైతులు వ్యవసాయం చేసే వాళ్లకు సహాయం చేయడం కోసం సాగు విస్తీర్ణం పెరగడానికి రాష్ట్రం ప్రభుత్వం చర్యలు, ప్రణాళికతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాలు రైతును రాజు చేశాయి. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గడచిన ఏడేళ్లలో ఏకంగా 117శాతం సాగు వృద్ధి జరిగింది. తెలంగాణలో 2014-15 సంవత్సరంలో 62.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కాగా 2020-21 ఆది 1.35 కోట్ల ఎకరాలకు పెరిగింది. అంటే గడిచిన ఏడేళ్లలో 72.52 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన సాగు ప్రాజెక్టులు, చెరువులు పూడికకు మిషన్ కాకతీయ, నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి చెక్ డ్యాంల నిర్మాణం వంటి కార్యక్రమాలు పంటల సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేశాయి. సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఏకంగా రూ.1.61 లక్షల కోట్లు వెచ్చించింది. కాళేశ్వరం



ప్రాజెక్టు ద్వారా 18.25 లక్షల ఎకరాలు, సీతారామ ప్రాజెక్టు ద్వారా 3.87 లక్షల ఎకరాలు, దేవాదుల ప్రాజెక్టు ద్వారా 5.58 లక్షల ఎకరాలు,బీమాలిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2.03లక్షల ఎకరాలు, కల్వకుర్తి ప్రాజెక్టు ద్వారా 4.24 లక్షల ఎకరాలు, జవహర్ నెట్టెంపాడు ద్వారా రెండు లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఇవే కాకుండా పాలమూరు రంగారెడ్డి దేవాదుల ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయితే మరో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. 5,349 కోట్లతో రాష్ట్రంలోని అనేక చెరువులను, కుంటలను ప్రభుత్వం బాగు చేసింది. ఫలితంగా గడిచిన కాలంలో 8.93 టిఎంసి నీటిని నిల్వ చేసి 15.05 లక్షల ఆయకట్టుకు నిరందించింది. రూ.3,850 కోట్లతో 1,200 చెక్ డ్యాం నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఆలోచించింది. ఇందులో ఇప్పటికే 638 చెక్ డ్యామ్‌లో నిర్మాణం పూర్తయింది. 562 పనులు చివరి దశలో ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ కింద 120.35 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. నీటి నిల్వలు పెంచి కాకతీయ పథ కంతో చెరువులను నింపి, అధిక నీటి నిల్వలకు వీలు కల్పించారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో మూలమూలకు నీటిని పారించారు. 24 గంటల ఉచిత కరెంటుతో రైతుల కష్టాలు తీర్చారు. రాత్రి పూట కరెంటు ఇచ్చి రైతుల ఆత్మహత్యలకు కారణమైన గత ప్రభుత్వాలకు గట్టి సమాధానమిచ్చారు సిఎం కెసిఆర్. రైతుబంధుతో సాగు పెట్టుబడికి సహాయం చేసి రైతుబీమాతో కుటుంబాలకు దీమా ఏర్పరిచారు. మేలైన విత్తనాలు అందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఎరువులు సకాలంలో దండిగా సరఫరా అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేసినటువంటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం. రుణమాఫీ కోసం కేంద్రం అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన 45 రోజుల గడువులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. కరెంటు కోతలు పెట్టి రైతన్నకు కంటిమీద కునుకు లేకుండా చేయాలని, సాగును కార్పొరేట్ పరం చేయాలని చూస్తున్నటువంటి పార్టీలు ఇప్పుడు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు విశ్లేషకులు. ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రాజెక్టులు విస్తారమైన వర్షాలతోపాటు హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం హరితవనంగా మారింది. తద్వారా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమై భూగర్భ జలమట్టం 4.14 మీటర్లు పైకి పెరిగింది. రైతును రాజు చేయాలనే సంకల్పంతో ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి, దేశంలోనే రైతుల కష్టాలను తీర్చడానికి అనేక ప్రణాళికతో ముందుకు సాగుతుంది తెలంగాణ రాష్ట్రం. రైతులకు ఒక ఎకరానికి ఐదువేల చొప్పున వానాకాలం, ఎండాకాలం కలిపి రూ.పదివేలు రైతుబంధు, రైతులు అనివార్య కారణాల వల్ల చనిపోతే రూ.ఐదు లక్షలతో రైతుబీమా ఇస్తుంది. ఇదే కాకుండా 24 గంటల కరెంటు ఇస్తూ రైతు కష్టాలను తీర్చుతుంది. రైతులకు కావలసిన పని ముట్లు, పరికరాలు, ఎరువులను, విత్తనాలను, పామాయిల్ వంటి పలు రకాల మొక్కలను సబ్సిడీలో రాయితీలు కల్పిస్తూ రైతుకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తుంది. అందుకే దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ రాష్ట్రం. ●

# షార్‌లో నేటి మధ్యాహ్నం పిఎస్ఎల్‌వి సి-57కి కౌంట్‌డౌన్

## - రేపు ఆదిత్య ఎల్1 ప్రయోగం



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 31 ప్రభాతవార్త:** సూర్య పరిశోధనల కోసం ఇస్రో ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్1 శనివారం మధ్యాహ్నం 11.50 గంటలకు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల ముందు శుక్రవారం మధ్యాహ్నం 11.50 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీహరికోట నుంచి ఈ ఏడాది జరుగుతున్న 7వ రాకెట్ ప్రయోగం ఇది. గతంలో ఎప్పుడూ కేవలం 8 మాసాల వ్యవధిలో ఏడు రాకెట్లను అంతరిక్షంలోకి పంపిన సంఘటనలు లేవు. అందులోనూ అతి చిన్న రాకెట్ నుంచి అతిపెద్ద రాకెట్ ద్వారా ఈ ఎనిమిది నెలల్లో షార్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు. ఇప్పటికి ఆరు ప్రయోగాలు వరుసగా విజయవంతం అయ్యాయి. అందులో చంద్రయాన్-3 కీలకమైనది. దాని ఘన విజయం, ఫలితాలు ప్రపంచ అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచాయి. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు చంద్రునిపై పరిశోధనలు చేస్తుండగానే సూర్యునిపై పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను మళ్లీ శ్రీహరికోట నుంచే ప్రయోగిస్తుండడం విశేషం. నాలుగు నెలల పాటు ప్రయాణం భూమి, సూర్యుని మధ్య పయనించనుంది. 15 లక్షల కిలోమీటర్ల దూరం చేరడానికి భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు దీన్ని నియంత్రించనున్నారు. ఈ కారణంగా ఇస్రో శాస్త్రవేత్తలకు మరికొంతకాలం విరామం లేకుండా విధి నిర్వహణ చేయాల్సిన పరిస్థితి. సూర్యుడు, భూమికి మధ్యలో లాగ్రాంజ్-1 అనే పాయింట్‌లో ఆదిత్య ఎల్1ను ప్రవేశపెట్టేలోపే షార్ నుంచి గగన్‌యాన్‌కు సంబంధించిన ముందస్తు మానవ రహిత ప్రయోగం చేపట్టే అవకాశం ఉంది.

# జోహాన్నెస్‌బర్గ్ శరణార్థుల భవనంలో ఘోర అగ్నిప్రమాదం

## 73 మంది మృతి మరో 52 మందికి తీవ్ర గాయాలు



**జోహాన్నెస్‌బర్గ్, ఆగస్టు 31:** దక్షిణాఫ్రికాలోని జోహాన్నెస్‌బర్గ్‌లో చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇక ప్రమాదం జరిగిన భవనంలో ఉన్నవారంతా శరణార్థులేనని తెలిసింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 73 మృతదేహాలను అధికారులు గుర్తించారు. మరో 52 మంది గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించారు. జోహాన్నెస్‌బర్గ్‌లోని ప్రముఖ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో గల ఓ ఐదంతస్తుల భవనంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. చూస్తుండగానే మంటలుభవనమంతా వ్యాపించాయి. సమాచారమందుకున్న అగ్నిప్రమాద సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రస్తుతానికి మంటలు తగ్గినప్పటికీ భవనమంతా దట్టమైన పొగ అలుముకుంది. దీంతో సహాయ చర్యలకు కొంత ఆటంకం కలుగుతోందని ఎమర్జెన్సీ మెనేజ్‌మెంట్ సర్వీసెస్ అధికారులు తెలిపారు. ఈ ప్రమా దంలో ఇప్పటి వరకు 73 మంది ప్రాణాలు కోల్పో యారు. ఘటన సమయంలో భవనంలో దాదాపు 200 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా అనేక మంది చిక్కు కుని ఉం టారని అధికారులు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు చెబుతున్నారు. సాధారణంగా ఈ నగరంలో చాలా ప్రాంతాల్లో అనేకభవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇందులో చాలా వరకు క్రిమినల్ సిండికేట్ల ఆధీనంలో ఉన్నాయి. వీరంతా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థుల నుంచి అద్దెలు తీసుకుంటూ వారిని అక్రమంగా ఈ భవనాల్లో ఉండేందుకు అనుమతిస్తున్నారు. తాజాగా ప్రమాదం జరిగిన భవనంలోనూ అలాంటి శరణార్థులే ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ప్రమాదం జరిగిన భవనంలో ఓ సెక్యూరిటీ గేట్ ఉంది. ఆ గేటుకు తాళం వేసి ఉంది. దీంతో మంటలు చెలరేగిన సమయంలో అందులో చిక్కుకున్న వారంతా వెంటనే బయటకు రాలేక పోయారని అధికారులు చెబుతున్నారు. ఈ భవనంలో దాదాపు 80 వరకు చిన్నచిన్న గుడిసెల్లాంటి నిర్మాణాలున్నాయి. వీరిలో దాదాపు 200 మంది వరకు నివసిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. శరణార్థులు ఇలా భవనాల్లో అక్రమంగా నివసిస్తూ ప్రమాదంలో పడకుండా ఉండేందుకు ఇక్కడి మున్సిపాలిటీ నిరుపయోగంగా వదిలేసిన భవనాలకు విద్యుత్, నీటి సరఫరాను నిలిపివేసింది. అయినప్పటికీ శరణార్థులు అక్కడే జీవనాలు సాగిస్తున్నారు.

కొవ్వొత్తుల వెలుతురులో, చిన్న చిన్న పారాఫిన్ స్టవ్‌పై వంట చేసుకుంటూ నివాసముంటున్నారు. కొందరైతే కట్టెల పొయ్యిలు కూడా ఉపయోగిస్తున్నారు. అన్ని వైపులా మూసి ఉండే ఇలాంటి భవనాల్లో పొయ్యిలు వినియోగించడం ప్రమాదకరం. తాజా అగ్నిప్రమాదం కూడా దానివల్లే జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాద మృతుల్లో ఎక్కువ మంది టాంజానియా వాసులేనని తెలుస్తోంది.

# ప్రతి ఒక్కరూ సంస్కృతంలో ఒక వాక్యం రాయాలి

## ప్రపంచ సంస్కృత దినోత్సవం రోజు ప్రధానిమోడీ పిలుపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ప్రపంచ సంస్కృత దినోత్సవం సందర్భంగాప్రధానిమోడీ దేశప్రజలకు భాషాభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ ప్రాచీనభాషకు సంబంధించి ఒక్క వాక్యం అయినా సరే సోషల్‌మీడియాలోపోస్టుచేయాలనికోరారు. సంస్కృతభాషతో భారత్‌కు ఎంతో అవినాభావ సంబంధం ఉందని ఈ గొప్ప భాష దినోత్సవాన్ని జరుపు కుంటు న్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. మీరంతా కూడా మీమీ సోషల్ మీడియా ఖాతాల్లో సంస్కృతంలో కనీసం ఒక్క వాక్యం అయినా సరే పోస్టుచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా మోడీ స్వయంగా ఒక వాక్యాన్ని తన సోషల్‌మీడియా హాండిల్‌పై పోస్టుచేసారు. సంస్కృత భాషా ప్రాధాన్యతను చాలిచెప్పేందుకే ప్రపంచ సంస్కృత దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పండితులు, వేదపారంగతులు ఈ ప్రాచీనభాషను గొప్పగా ఆచరించారని, అంతేకాకుండా మహర్షులంతా ఈ భాషలోనే పురాణాలను రచించారన్నారు. ఆధాత్మికప్రభోదాలు, సిద్ధాంతాలనుసైతం సంస్కృతంలోనే ప్రబోధించారన్నారు. ఈరోజునే మనం విశ్వసంస్కృత దినంగా ఆచరించు కుంటున్నామని, ఈభాషను మరింతవిరివిగాప్రాచుర్యంలోకి తెచ్చేందుకు సంస్కృతభాషను ముందు అలవరుచుకోవాలని ప్రధానిమోడీ కోరారు.

# జి20 సదస్సు వేళ ఢిల్లీలో కొండముచ్చులు రాక

## కోతుల బెడదనుంచి తప్పించేందుకే ప్రత్యేక ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, ఆగస్టు31:** ప్రతిష్టాత్మక జి20 శిఖరాగ్ర సదస్సు నిర్వహణకు ఢిల్లీ ముస్తాబవుతోంది. ఈ సమావేశాలకు సభ్యదేశాల అధినేతలతో పాటు ఇతర దేశాల అగ్రనేతలు హాజరుకానుండడంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారులకు కోతుల బెడద ఓ సవాలుగా మారింది. దీన్ని అధిగమించేందుకు సంప్రదాయ పరిష్కార మార్గంగా కొండముచ్చుల కటౌట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా వాటి మాదిరిగా శబ్దాలు చేసేందుకు ప్రత్యేకంగా కొందరు సుశిక్షితులను నియమించు కోవడం గమనార్హం. సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జి20 సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అందమైన ఫౌంటెన్లు, పూలమొక్కలతో పర్యాటక ప్రదేశాలు, కూడళ్లను తీర్చిదిద్దుతోంది. ఇలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జి20 సమావేశాల వేళ అక్కడి అధికారులకు కోతుల బెడద ఆందోళన కలిగించింది. ఇటీవల పర్యాటక ప్రదేశాల్లో వాటి సంఖ్యవిపరీతంగా పెరగడం, ఒక్కోసారి ప్రజలపై దాడులు చేస్తున్న ఘటనలు కలవరపెట్టాయి. సదస్సుకు వచ్చే విదేశీ అతిథులకు వాటి వల్ల ఎటువంటి సౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని మార్గాలను అన్వేషించారు. ఇందులో భాగంగానే సదస్సు జరిగే వేదికలు, అతిథులు బస చేసే హోటళ్లతో పాటు అనేక కూడళ్లలో కొండముచ్చుల భారీ సైజు కటౌట్‌లను ఏర్పాటు చేస్తుండటం విశేషం. అంతేకాకుండా వాటి మాదిరిగా శబ్దాలు చేసేందుకు దాదాపు 40 మంది శిక్షణ పొందిన సిబ్బందిని అక్కడ ఉంచడం గమనార్హం. తద్వారా కోతులు భయపడతాయని అంచనావేస్తున్నారు. వీటితో పాటు జనావాసాల్లోకి రాకుండా ఉండేందుకు అవి ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో వాటి పండ్లు, కూరగాయలు ఉంచుతున్నారు. అతిథుల కాన్వాయ్‌లకు అడ్డురాకుండా ఉండటం, కూడళ్లతో ఏర్పాటు చేసిన మొక్కలు, పూలను కోతులు పాడుచేయకుండా అటవీ శాఖ అధికారులతో కలిసి ఇటువంటి చర్యలు చేపట్టినట్లు ఢిల్లీ మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. కొండముచ్చుల కటౌట్‌లను ప్రయోగాత్మకంగానే పెట్టి చూస్తున్నామని అవి ఏ విధమైన ఫలితాలిస్తాయో చూడాల్సిఉందన్నారు.

# తొలి త్రైమాసికంలో భారత్ జిడిపి వృద్ధి 7.8%

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారత్ జిడిపి వృద్ధిరేటు గతత్రైమాసికంలో 7.8శాతానికి పెరిగిందని కేంద్ర అర్థగణాంకశాఖ నివేదికలు విడుదలచేసింది. మరోపక్క ఆసియాలోనే అతిపెద్ద దేశంగా భాసిల్లుతున్న చైనా ఈత్రైమాసికంలో కేవలం 6.3శాతం మాత్రమే వృద్ధిని నమోదుచేస్తే భారత్ చైనాజిడిపి వృద్ధిరేటును అధిగమించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో జిడిపి వృద్ధి 13.1శాతంగా ఉంది. ఆర్థికవేత్తలు అంచనాలు వేసినట్లుగా 7.7 నుంచి 8.5శాతం మధ్యలోనే వాస్తవ జిడిపి గణాంకాలున్నట్లు అర్థగణాంకశాఖ ప్రకటించింది. విడుదలయిన గణాంకాలను బట్టిచూస్తుంటే భారత్ శరవేగంగా వృద్ధిచెందుతున్న దేశాల్లో అగ్రభాగాన నిలిచిందిజ. ఎన్ఎస్ఒ గణాంకాలప్రకారం చూస్తే వ్యవసాయరంగంలో 3.5శాతం వృద్ధినమోదయింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 2.4శాతంనుంచి గణనీయంగా వృద్ధినమోదుచేసింది. ఇక ఉత్పత్తిరంగపరంగా మాత్రం కొంత తగ్గింది. గత ఏడాది ఇదేకాలంలో 6.1శాతం వృద్ధి ఉంటే ఈ ఏడాది ఏప్రిల్‌జూన్‌మధ్యకాలంలో కేవలం 4.7శాతంమాత్రమే నమోదయింది. ఇకప్రస్తుత ధరలప్రకారం జిడిపి 2024 తొలిత్రైమాసికంలో 8శాతం వృద్ధిని నమోదుచేసింది. అంతకుముందు ఏడాది తొలి త్రైమాసికంలో అయితే ఏకంగా 27.7శాతం వృద్ధినమోదుచేసినట్లు కేంద్ర అర్థగణాంకశాఖ వివరించింది. రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం, ఎగుమతుల్లో మందగమనం, గనులరంగంలో ఉత్పత్తి నీరసించడం వంటివాటివల్ల రానున్న త్రైమాసికాల్లో కూడా జిడిపి వృద్ధి అంతంతమాత్రంగానే ఉంటుందని అంచనావేసింది. అంతేకాకుండా వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల నిర్వహణపరంగా కూడా అధికారపక్షం ప్రచారం షురూచేస్తుండటంవల్ల కూడా జిడిపి వృద్ధిపై కొంత ప్రభావం పడుతుందని తెలిపింది. త్రైమాసికంలో చివరినెలలో చివరి పనిదినాలరోజున అర్థగణాంకశాఖప్రతి త్రైమాసికంలో జిడిపి వృద్ధి గణాంకాలను విడుదలచేస్తుంది. భారతీయ రిజర్వుబ్యాంకు తొలిత్రైమాసికం జిడిపి వృద్ధిని 6.7శాతంనుంచి 7.2శాతంగా అంచనావేసింది. అదేక్రమంలో జూన్ ఆగస్టు త్రైమాసికం ముగిసేనాటికి ఆర్థికవృద్ధి అంటే జిడిపి వృద్ధి ఎనిమిది శాతంగా నమోదవుతుందని కూడా ప్రకటించింది. ప్రభుత్వరంగంలోని అతిపెద్ద బ్యాంకు అయిన భారతీయ స్టేట్‌బ్యాంకు తన వృద్ధి అంచనాలను 8.3శాతంగా ప్రకటిస్తే ప్రైవేటు దేశీయ రేటింగ్‌ఏజెన్సీ ఇక్రా జిడిపి వృద్ధిరేటును 8.5శాతంగా అంచనావేసింది. ఇక అంతర్జాతీయ రేటింగ్స్‌సంస్థ బార్‌క్లేస్ తొలిత్రైమాసికం జిడిపి వృద్ధిని 7.8శాతంగానే అంచనావేసింది. జి20సదస్సుల్లో భాగంగా జరిగిన బి20 సదస్సులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌మాట్లాడుతూ జిడిపి వృద్ధి గణాంకాలు కూడా ఆరోగ్యకరంగానే ఉంటాయని సంకేతాలిచ్చారు.

# బ్రిటన్ రక్షణ మంత్రిగా గ్రాంట్‌షాప్ బెన్‌వాలెస్ స్థానం భర్తీ చేసినప్రధాని రిషిసునాక్



**లండన్, ఆగస్టు 31:** బ్రిటన్‌ప్రధానిరిషి సునక్ రక్షణశాఖ మంత్రిగా గ్రాంట్ షాప్స్‌ను నియమించారు. కీలక రాజకీయాలనుంచి నిష్క్రమించాలన్న నిర్ణయంతో బెన్ వాలెస్ అప్పటి వరకూ తాను కొనసాగిన రక్షణ మంత్రిపదవికి రాజీనామాచేయడంతో ఆస్థానాన్ని గ్రాంట్‌షాప్స్‌తో రిషిసునక్ భర్తీచేసారు. షాప్స్ ప్రస్తుతంరిషిసునక్ కేబినెట్‌లో ఇంధన భద్రత, నెట్‌జీరో విభాగాలకు మంత్రిగా కొనసాగుతున్నారు. కన్సర్వేటివ్‌పార్టీలో రిషిసునక్‌కు ప్రధాన మద్దతుదారుగా నిలిచారు. నాలుగేళ్లపాటు రిషి కేబినెట్‌లో వాలెస్‌రక్షణ మంత్రిగా పనిచేసారు. ఉక్రెయిన్ యుద్ధంలో బ్రిటన్‌మిలిటరీ స్పందనను కూడా ఆయన పర్యవేక్షించారు. అలాగే గ్రాంట్‌షాప్స్‌కూడా రిషిసునక్ కన్సర్వేటివ్‌పార్టీపనేతగా ఎన్నికయ్యేం దుకు విశేష మద్దతునిచ్చారు. 2019 నుంచి కూడా సునక్ కేబినెట్ సభ్యునిగా కొనసాగుతున్నారు.

# సేవాపరంగా మోడీ జన్మదిన వేడుకలు

## 17నుంచి 22 వరకూ సేవా పఖ్వారా

## ఎంపిలకు బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతాపార్టీ సేవా పఖ్వారాను (సేవలపక్షం) నిర్వఇహిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రధాని 73వ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబరు 17నుంచి పక్షం రోజులపాటు సేవా కార్యక్రమాలునిర్వహించాలని జెపినడ్డా ఒక వర్చువల్ సమావేశంలో ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులకు ఆదేశాలిచ్చారు. వచ్చేనెల 167వ తేదీనుంచి అక్టోబరు రెండువరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది. మహాత్మాగాంధీ శతజయంతి వేడుకల రోజున ఈ సేవా కార్యక్రమాలు ముగుస్తాయి. రక్తదాన శిబిరాలు, స్వచ్ఛత,పరిశుభ్రతా జాతాలు వారి వారి ప్రాంతాల్లో నిర్వహించాలని జెపినడ్డా ఎంపిలకు పిలుపునిచ్చారు. అర్హులైన అందరికీ ఆయుష్మాన్‌భారత్ కార్డులు లభించేటట్లు చూడాలనిసూచించారు. మేరీ మాటి మేరాదేశ్ ప్రచార నినాదంతో గ్రామాలను సందర్శించాలనికూడా ఎంపిలకు దిశానిర్దేశంచేసారు. ప్రధానిమోడీ 1950వ సంవత్సరం సెప్టెంబరు 17వ తేదీ జన్మించారు. గుజరాత్‌లోని వాద్‌నగర్ ఆయన స్వస్థలం.

# భారత్‌లో జి20 శిఖరాగ్ర సదస్సుకు జిన్‌పింగ్ డుమ్మా!



**బీజింగ్, ఆగస్టు 31:** జి అధ్యక్ష బాధ్యతల్లో ఉన్న భారత్ శిఖరాగ్ర సదస్సు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. భారత్ ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కాకపోవచ్చని తెలుస్తోంది. ఆయన స్థానంలో చైనా ప్రీమియర్ లీకియాంగ్ రావొచ్చని ప్రచారం జరుగుతోంది. ఇద్దరు ఉన్నతస్థాయి అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడించాయి. సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జి20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. భారత్, చైనా మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగడానికి అవకాశం ఉండవచ్చని విశ్లేషణలు వెలువడ్డాయి. అయితే ఇప్పుడు ఆయన హాజరు కారన్న వార్తలు వస్తున్నాయి. మరోపక్క ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఈ సదస్సుకు హాజరు కావడంలేదు. తాను రాలేకపోతున్నానని పుతిన్ స్వయంగా మోడీతో చెప్పినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. రష్యా తరఫున విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ సదస్సుకు హాజరవుతారని చెప్పినట్లు సమాచారం. 2020 జూన్‌లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఈ ఘటనతో చైనా, భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. వీటిని తగ్గించడంలో భాగంగా రెండు దేశాల మధ్య సైనికి, దౌత్యస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఇది చాలదన్నట్లు భారత్ ఒకవైపు జి20 సదస్సుకు ఏర్పాట్లు చేస్తుంటే చైనా సరికొత్త మ్యాప్‌తో వివాదం మొదలుపెట్టింది. సరిహద్దులోని వివాదాస్పద ప్రాంతాలతోపాటు అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్‌చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా అందులో పేర్కొంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఇటీవల దక్షిణాఫ్రియాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ, షీ జిన్‌పింగ్ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. వాస్తవానికి వీరి మధ్య ద్వైపాక్షిక భేటీ ఉంటుందని వార్తలు వచ్చినా అది జరగలేదు.

# ఇస్రో చీఫ్ సోమ్‌నాథ్‌కు ఇండిగో అపూర్వ స్వాగతం




**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** 140 కోట్ల మంది ఆకాంక్షను నెరవేరుస్తూ ఆగస్టు 23న చంద్రయాన్3 జాబిల్లి దక్షిణ ధృవంపై అడుగిడి చరిత్ర సృష్టించింది. శాస్త్రవేత్తల కృషికి ప్రపంచవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను చంద్రుడితో మీ పేరు కూడా ముడిపడి ఉందంటూ ప్రత్యేకంగా మోడీ పొగిడిన విషయం తెలిసిందే. తాజాగా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఇండిగో విమానం ఎక్కిన వీడియోను సిబ్బంది పంచుకోగా నెట్టింట వైరల్‌గా మారింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గురువారం ఇండిగో విమానంలో ప్రయాణించారు. దీంతో విమానం టేకాఫ్‌కు ముందు ఆయనను గౌరవిస్తూ సిబ్బంది ప్రత్యేక అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ రోజు విమానంలో మనతో పాటు ప్రత్యేక వ్యక్తి కూడా ఉన్నారు. మీరు బోర్డులో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. మీకు సేవలందించే అవకాశం రావడం విశేషంగా భావిస్తున్నాం. దేశం గర్వపడేలా చేసినందుకు ధన్యవాదాలు అంటూ ప్రయాణికులంతా చప్పట్లతో ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ హోస్టెస్ ఆయనకు ఫుడ్ ట్రేతో పాటు ఒక గ్రీటింగ్ కార్డును అందించింది. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సోదర, సోదరీమణులకు ప్రత్యేకమైన పండుగంటే రాఖీనే. కానీ బిజీ ప్రపంచంలో ఉద్యోగ రీత్యా దూరంగా ఉన్న ఎంతో మంది తోబుట్టువులు రాఖీ పండుగను జరుపుకోలేకపోతున్నారు. కానీ ఇక్కడ ఒక అక్క, తమ్ముడి జంట రాఖీ పండుగను విమానంలో జరుపుకునే అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఇండిగో తమ ఎక్స్‌ఖాతాలో షేర్ చేసింది ఎంత ఎత్తులో ఉన్న తోబుట్టువులకు ఈ రోజుప్రత్యేకం అని రాసుకొచ్చింది. వీడియోలో విమానం టేకాఫ్ అయ్యేముందు ఇండిగో సిబ్బంది శుభ ప్రయాణికులకు ప్రత్యేకమైన అనౌన్స్‌మెంట్ చేసింది. ఉద్యోగ రీత్యా దూరంగా ఉండటం వల్ల మేము కొన్ని పండుగలు జరుపుకోలేకపోయాం.

కానీ ఈ రోజు నాకు మా సోదరుడికి ప్రత్యేకమైన రోజు. చాలా ఏళ్ల తరువాత కలిసి రక్షాబంధన్ జరుపుకుంటున్నాం అంటూ తన సోదరుడు కెప్టెన్ గౌరవ్‌కు రాఖీ కట్టింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# జమ్ముకాశ్మీర్ రాష్ట్రహోదాకు ఖచ్చితమైన తేదీ చెప్పలేం

## సుప్రీంకు స్పష్టంచేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించడానికి ఇప్పటికిప్పుడు మేం సిద్ధమేనని కేంద్రం సుప్రీంకోర్టుకు స్పష్టంచేసింది. అయితే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామనేది ఇప్పట్లో స్పష్టంచేయలేమని, ఖచ్చితమైన తేదీని కూడా చెప్పలేమని వివరించింది. సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ ఎన్నికల నిర్వహణకు ఏసమయంలో అయినా సరే మేం సిద్ధంగా ఉన్నామని అన్నారు. జమ్ముకాశ్మీర్ రాష్ట్రహోదా పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అయితేక్రమేపీ అమలుపరుస్తామని అయితే ఖచ్చితమైన తేదీనే రాష్ట్రహోదా ఇస్తామని చెప్పలేమని మెహతా తన వాదనలు వినిపించారు. ముందురోజు విచారణలో సుప్రీం ధర్మాసనం జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇచ్చేందుకు నిర్దిష్టమైన కాలమానం ఏదయినా ఉందా అని ప్రశ్నించారు. కేంద్ర పాలితప్రాంత హోదా అనేది తాత్కాలికమేనని, అయితే రాష్ట్రహోదాపట్ల ఖచ్చితమైన తేదీ చెప్పలేమని, రాష్ట్రహోదాకు అవసరమైన ప్రక్రియను ప్రారంభించినట్లు కేంద్రం తరపున తుషార్ మెహతా వాదనలు వినిపించారు. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల దర్మాసనం 370వ అధికరణం రద్దుకు సంబంధించి దాఖలయిన అన్ని పిటిషన్లను విచారణచేస్తోంది. ఈ సందర్భంగానే కేంద్రాన్ని వివరణకోరిన ధర్మాసనానికి ఎన్నికలపరంగా ఎప్పుడైనా నిర్వహించేందుకు సిద్ధమేనని కేంద్రం చెప్పింది. పంచాయత్, మున్సిపల్ ఎన్నికల అనంతరం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని అయితే రాష్ట్రఎన్నికల సంఘం కేంద్ర ఎన్నికల సంఘాలు ఏ ఎన్నికలు ముందునిర్వహించాలన్నది నిర్ణయిస్తాయని సొలిసీటర్ జనరల్ చెప్పారు. ఇక అధ్యాపకుడు జడ్ఎ భట్ సస్పెన్షన్‌కు సంబంధించి సొలిసిటర్‌జనరల్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించి జమ్ముకాశ్మీర్ పాలనా యంత్రాంగానికి కొన్ని సూచనలు అందాయని, తాజా పరిణామాలపై సమాచారం అందాల్సి ఉందని చెప్పారు.

# మణిపూర్‌లో మళ్లీ కాల్పులు

## నలుగురు మృతి.. మరో ఏడుగురికి గాయాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** మణిపూర్‌లో రెండు జిల్లాలు చుర్‌చాంద్‌పూర్, విష్ణుపూర్ సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా మూడో రోజు కూడా రెండు గ్రూపుల మధ్య పరస్పరం కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ కారణంగా ఒకరోజు క్రితం గాయపడిన ఇద్దరు వ్యక్తులు గురువారం మృతి చెందారని పోలీసులు తెలిపారు. కుకీలు, మెయిటీ మధ్య ఈ నెల 29న వేకువజాము నుంచి కొనసాగుతున్న కాల్పుల ప్రాంతానికి వెళ్లబోతున్న అదనపు భద్రతా బలగాలను విష్ణుపూర్‌లోని మెయిటీ తెగకు చెందిన మహిళల బృందాలను నిలిపివేస్తున్నాయని రక్షణ వర్గాలు తెలిపాయి. కాగా, తీవ్రంగా గాయపడి గురువారం మృత్యువాత పడిన ఇద్దరిలో ఒకరు సంగీత స్వరకర్త ఎల్ఎస్ మాంగ్‌బోయి (42), ఒరొకరిని రిచర్డ్ హెమ్ ఖోలన్ (31) గుర్తించారని వీరిద్దరు చురాచుంద్‌పూర్ నివాసులు. తమ లోయ ప్రాంతంలో అక్కడి గ్రామస్థులు మోర్టార్ షెల్స్ కారణంగా గాయ పడ్డారని, తద్వారా అనేకమంది గ్రామరక్షకులు గాయ పడటమో, మృతువ్యాత పడడటతో జరిగిందని కుకీ తెగకు చెందిన గ్రూపులు చెబుతున్నాయి. దీనికి నిరసనగా కుకీ-జో సంస్థ, ఐటిఎల్ఎఫ్ ఫోరం నేతలు చురాచంద్‌పూర్‌లో అత్యవసర బంద్‌కు పిలుపునిచ్చారు. ఖౌసబంగ్, కాంగ్‌వాయి, సుగ్ను ప్రాంతాలు దాడులకు ఆలవాలంగా మారిన దృష్ట్యా దీనికి నిరసనగా అత్యవసర బంద్‌కు పిలుపునిచ్చారు. కాగా, బాధితుల్లో ఒకరైన సంగీత స్వరకర్త మాంగ్‌బోయి కుకీ-జోమి ప్రజల ఉద్యమం సందర్భంగా ఐ గామ్ హిలౌ అనే గీతాన్ని స్వరపరిచాడు. రాష్ట్రంలో గత మే 3న జాతుల మధ్య హింస చెలరేగిన తర్వాత గిరిజన జాతుల్లో ఉద్యమం సందర్భంగా ఆయన ఆ గీతాన్ని స్వర పరిచాడు. ఇదిలా ఉండగా బుధవారం గ్రామ రక్షణలో భాగంగా మాంగ్‌బోయి కాపలా కాస్తుండగా అక్కడ చోటుచేసుకున్న కాల్పుల సందర్భంగా షెల్ అవశేషాలు దూసుకురాగా అతడి తలకు తీవ్రంగా గాయమైంది. అతడిని చికిత్స నిమిత్తం వెంటనే పొరుగు రాష్ట్రమైన మిజోరామ్‌లోని ఐజ్వాల్‌కు తరలించారు. అయితే చకిత్స పొందుతూ మరణించాడని స్థానికుడొకరు తెలిపారు. అంతకు ముందు అక్కడ చెలరేగుతున్న హింస నుంచి రక్షణ కోసం తన ఇద్దరు కూతుళ్లను వారి చదువుల నిమిత్తం ఐజ్వాల్‌కు పంపారు. ఇదిలా ఉండగా.. అదే ప్రాంతంలోని ఖోయిరెంటాక్ వద్ద చోటుచేసుకున్న హింస కారణంగా మంగళవారం ఇద్దరు మృతి చెందగా, మరో 8 మంది గాయపడ్డారు. బుధవారం కూడా కొనసాగిన రెండు జాతుల మధ్య హింసలో భాగంగా జరిగిన కాల్పుల ఘటనలో ఇద్దరు ఇండియన్ రిజర్వు బెటాలియన్ జవాన్లుసహా ఏడుగురు గాయపడ్డారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 50 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,167కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,717మంది కోలుకోగా 1522మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,930కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,712కి చేరగా, 80,21,960 మంది వరకు కోలుకున్నారు.1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,214కి చేరింది.అందులో 68,34,254మంది కోలుకున్నారు.71,949మంది మరణించారు.

# ఢిల్లీ పిసిసి చీఫ్‌గా అరవింద్ సింగ్ లవ్లీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ఢిల్లీప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా అరవిందర్‌సింగ్ లవ్లీని నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలు జారీచేసింది. అనేక నెలలపాటు అన్నివర్గాలతోను సంప్రదింపులు జరిపిన తర్వాత లవ్లీని పిసిసి అధ్యక్షుడుగా ఎంపికచేసినట్లు కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల శాఖ కార్యదర్శి కెసివేణుగోపాల్ ప్రకటించారు. గురువారం ఉదయమే ఆయన ప్రకటన జారీచేసారు. ఈ చర్య కాంగ్రెస్‌పార్టీ, ఆమ్ ఆద్మీపార్టీలమధ్య ఒప్పందానికి దారితీస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపకంలో కూడా ఇరుపాఈర్టీలమధ్య అవగాహన ఏర్పడుతుందని పార్టీ సన్నిహితులు పేర్కొంటున్నారు. పిసిసిచీఫ్‌గా రెండోసాకరి లవ్లీ నియమితులయ్యారు. 2015లో ఒకపర్యాయం ఢిల్లీ యూనిట్ అధ్యక్షుడుగా పనిచేసారు. అయితే ఆయన్ను హైకమాండ్ పదవినుంచి దిగిపోవాలని కోరడంతో ఆయన దిగిపోయారు. ఆ తర్వాత ఆయన బిజెపిలో చేరారు. అయితే కేవలం తొమ్మిదినెలలు మాత్రమే ఆపార్టీలో కొనసాగి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీ రాజకీయాల్లో మంచి సిక్కునేతగా మంచి పలుకుబడి కలిగిననేత. షీలాదీక్షిత్ ప్రభుత్వంలో రవాణా, విద్యాశాఖ, రెవెన్యూ, పట్టణాభివృద్ధి వంటి శాఖలు నిర్వహించారు.



## వ్యవసాయ పరిశోధనా రంగంలో సహకారం ఇవ్వాలి

### అమెరికా పర్యటనలో మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** వ్యవసాయ పరిశోధన రంగంలో అమెరికా వ్యవసాయ విభాగం సహకారాన్ని ఆశిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి చెప్పారు. తద్వారా తెలంగాణ రైతాంగం ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన గురువారం అమెరికా వ్యవసాయ విభాగం ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ మేరకు దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వీటి వివరాలను తెలియచేసింది. సీడ్ టెక్నాలజీ, పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఫార్మ్ ఎకనామిక్స్ తదితర రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో తెలంగాణలో వ్యవసాయం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు ప్రారంభించి రైతులకు పెట్టుబడి అందిస్తున్నామని, అలాగే రైతు బీమాతో వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, సాగు నీటి ప్రాజెక్టులతో సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. వరిధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్‌ను దాటిపోయిందని చెప్పారు.

## తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ పథకాల దరఖాస్తుల గడువు పెంపు : కెవి రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 31, ప్రభాతవార్త :** వివిధ కారణాల వల్ల తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వివేకానంద విదేశీ విద్యాపథకం; ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం పథకాలకు ఆఖరు తేదీ 31ఆగస్టు 2023లోగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన బ్రాహ్మణుల విజ్ఞప్తి సౌకర్యార్థం ఆయా దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీని 15 సెప్టెంబరు 2023 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ కె.వి.రమణాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకాల కింద ఆర్థిక సహాయానికి అర్హులైన ఔత్సాహిక అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వి నియోగం చేసుకో వాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు పరిషత్తు వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జిఓవి.ఇన్‌ను దర్శించ వచ్చునని ఆయన పేర్కొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, మొబైల్ ఫోన్లు ఇవే

## పోలీసుల స్వాధీనంలో 12 కిలోల గంజాయి

### ఇంజినీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసుకున్న వ్యాపారులు

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఇంజినీరింగ్ విద్యార్థులనే టార్గెట్ చేసుకొని గంజాయిని సరఫరా చేస్తే నలుగురు సభ్యులున్న ముఠాను గురువారం నార్సింగి పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 12.కేజీల గంజాయి, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకు నుంచి హైదరాబాద్ నగర శివారుల్లోకి పెద్ద ఎత్తున గంజాయిని తీసుకువచ్చి, దాన్ని చిన్న చిన్న పాకెట్లుగా మార్చి విద్యార్థులకు విక్రయిస్తూ లక్షల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయంగా సమాచారం అందింది. గురువారం నార్సింగి చౌరస్తాలో నలుగురు సభ్యులు గంజాయితీ వెళ్తున్నట్లు తెలియగానే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద నుంచి 12.కిలోల గంజాయితో పాటు 8.మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు సభ్యులు ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని కళాశాలల క్యాంటీన్లు, వాటి గేటు బయటున్న పాన్ డబ్బాలలో గంజాయిని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిసింది. ప్రత్యేక కోడ్‌తో అడిగితేనే ఈ గంజాయిని విద్యార్థులకు వ్యాపారులు అందజేస్తున్నట్లు సమాచారం. నలుగురి సభ్యుల ముఠాపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

## 12న ఎల్ఐసి ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎల్ఐసీలో సెప్టెంబరు 12వ తేదీన ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. ఈ మేరకు ఎల్ఐసీ ఆఫ్ ఇండియాలోని జాయింట్ ఫ్రంట్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. ఫెడరేషన్ ఆఫ్ క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా ఎల్ఐసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసి యేషన్‌ల ఆధ్వర్యంలో సమ్మెకు సన్నాహకంగా భోజన విరామ సమయంలో ఆందోళనా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రధానంగా సెప్టెంబరు 8, 11వ తేదీల్లో భోజన విరామసమయంలో నిరసన తెలపాలని పిలుపునిచ్చినట్లు ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విధులను బహిష్కరించి సమ్మెకు దిగాలని విజ్ఞప్తి చేసింది.

## కేంద్ర నిర్ణయాలు గ్రామీణ బ్యాంకుల్లో అమలు చేయాలి

### కేంద్ర ఆర్థిక శాఖకు రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ వినతిపత్రం

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** ప్రభుత్వరంగ బ్యాంకులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ బ్యాంకుల్లో కూడా వెంటనే అమలయ్యేలా చూడాలని ఆల్ ఇండియా రీజినల్ రూరల్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఆర్ఆర్‌ఇఎ) కోరింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి తంగిరాలకు రీజినల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రాజీవన్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి పరిమితి లేకుండా 30 శాతం పెన్షను ఇవ్వాలని కోరారు. ఈ ఉత్తర్వులను 2021 ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలు చేయాలన్నారు. అలాగే ఎన్‌పీఎస్ స్కీం కింద ప్రస్తుతం సంస్థ చెల్లిస్తున్న మొత్తాన్ని పెంచాలని తెలిపారు.

# నమ్మి నాట్లేసిన రైతులకు నష్టాలు

### కరెంటు కోతలతో ఎండుతున్న పొలాలు

### 24 గంటల కరెంటు ఒక ఫార్సు

### భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటును నమ్మి నాట్లు వేసుకున్న రైతాంగంకు కనీసం ఐదు గంటలు కూడా కరెంటు ఇవ్వకపోవడంతో పొలాలు ఎండిపోయి నష్టాలకు గురువతున్నారని భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కూడా 12లేదా 13 గంటలకు మించి త్రీఫేజ్ కరెంటు రావడంలేదని ఆయన ఎత్తి చూపారు. ముఖ్యమంత్రి ఈ మధ్య ఎక్కడకు పోయినా 24 గంటలు ఉచిత కరెంటుకావాలా లేక 3 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా అని ప్రశ్నిస్తున్నారని వాస్తవానికి ఎక్కడ కూడా కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇవ్వడంలేదని అన్నారు. రానున్న రోజుల్లో కోతలు పెరిగే అవకాశం వుందని రైతుకు కరెంటు కష్టాలు తప్పేట్లు లేదని ఆయన జ్యోసం చెప్పారు. నల్లగొండ మండలం అప్పాజిపేటలో రోజుకు 6 గంటలకు మించి కరెంటు రావడంలేదని నాకు ఫిర్యాదు వచ్చిందని ఇలాగే నల్లగొండ నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన తెలిపారు. 24 గంటల కరెంటు మీ దగ్గర లేకపోతే చెప్పండి పక్కరాష్ట్రాల నుంచి కొని ప్రజలకు ఇవ్వండి. మీ మాటలు నమ్మి నాట్లు వేసుకున్న రైతాంగంకు మీరు ఇచ్చే రైతుబంధు వారి పెట్టిన పెట్టుబడికి కనీసం వడ్డీ కూడా చెల్లించడానికి కూడా ఉపయోగపడదని ఆయన విమర్శించారు. మూడు నెలల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది చివరిగా ఈ నెల రోజులైనా 24 గంటల కరెంటును రైతాంగం అనుభవించేలా నాణ్యత గల కరెంటు ఇవ్వండి అని ఆయన కోరారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి వెలకడుతున్న బిఆర్ఎస్

- ఎక్స్ (ట్విటర్) వేదికపై ట్వీట్‌తో టిపిసిసి రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- మహిళలను అగౌరవపరుస్తున్న బిఆర్ఎస్ : సునీతారావు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** తెలంగాణ ఆత్మగౌరవంకు వెలకట్టే వరకు బిఆర్ఎస్ నాయకుల అహంకారం పెరిగిందని ఇది బిఆర్ఎస్ పతనానికి సంకేతమని నవేదికపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. బోనం ఎత్తడం తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం ఇది తెలంగాణ సంస్కృతి కూడా. తెలంగాణ సంస్కృతి విధ్వంసంకు పూనుకుంటున్నారని అన్నారు. బోనం ఎత్తితే 400 రూపాయలు, హారతిపడితే 400 రూపాయలు, బతుకమ్మతో డ్యాన్స్ చేసే రాత్రి బీరు మందు ఇస్తామని గ్రామంలో బుధవారం బొప్పల్లి లక్నారం గ్రామంలో చాటింపు దండోరా చేసే క్లిప్ ట్యాగ్ చేసిన రేవంత్ బిఆర్ఎస్ నాయకుల వెర్రి పరాకాష్టకు చేరిందనిఅభివర్ణించారు.

**బతుకమ్మకు అవమానం : సునీతారావు**

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మహిళలను అగౌరవ పరిచేలా చాటింపు చేయించారని ఆయన తెలంగాణ మహిళా లోకంకు క్షమాపణలు చెప్పాలని గురువారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడూ తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్‌లపై మాట్లాడే ఎమ్మెల్సీ కవిత మహిళలను బతుకమ్మను అవమానపరుస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేను ఎందుకు మందలించరని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నోరు అదుపులలో పెట్టుకోవాలని ఆమె హెచ్చరించారు. మహిళలను అగౌరవపరుస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సునామిలో కొట్టుకుపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మకు, బోనాలకు, హారతులకు ఒక్కొరేటు పెట్టి డబ్బులు ఇస్తామని చాటింపు దండోరా చేయడమే కాకుండా బీరు కల్లు అంటూ కారుకూతలు కూయడం ఆమె తీవ్ర అభ్యంతరం తెలిపారు.

# ప్రజాస్వామికపద్ధతిలో పిఇసి అభ్యర్థుల ఎంపిక చేపట్టాలి

### జాతీయ కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరుగబోతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీలో నిలపబోయే అభ్యర్థుల ఎంపిక ప్రజాస్వామికంగా పారదర్శకంగా గెలుపు ప్రాతిపదికన ఎంపిక చేయాలని జాతీయ కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి సూచనలు చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో బిఫారం ఇచ్చే అంశంలో ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఫ్రేమ్‌వర్క్ విధిగా పాటించాలని కోరారు. మూడుసార్లు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఓడిపోయిన వారికి టికెట్లు ఇవ్వకూడదని సూచించారు. 2018లో ఇతర పార్టీల నుంచి పోటీ చేసినవారికి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించ కూడదని కోదండరెడ్డి పేర్కొన్నారు.ప్రత్యేక పరిస్థితి తప్ప ఇతర పార్టీలనుంచి వచ్చిన ప్యారాచూట్ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వకూడదని రాహూల్‌గాంధీ వ్యాఖ్యలను రెడ్డి గుర్తుచేశారు. రైతుల పక్షాన పోరాడుతున్న, అధికార బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అనేక పోరాటల్లో అగ్రగామిగా వున్న తెలంగాణ కాంగ్రెస్ కిసాన్ సెల్‌కు కనీసం మూడు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తప్ప ఇతరులకు టికెట్లు ఇవ్వకూడదని కోదండరెడ్డి అన్నారు. పిసిసి ఎన్నికల కమిటి ముందు పెట్టిన జాబితా లోపభూయిష్టంగా వుందని పార్టీ ప్రాథమిక సభ్యత్వంలేని వ్యక్తులను పూర్తిగా ముందే తిరస్కరించాలని ఆయన కోరారు. పిఈసిలో కనీసం 50శాతం మందైనా టికెట్టు ఆశించనివారు ఉండాలి. పిఇసిలో రాగద్వేషాలు లేనివారు ఉంటే ప్రజాస్వామిక పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక వారి అర్హతలనుబట్టి చేయడానికి వీలవుతుంది.

# టిఎస్ ట్రాన్స్‌కో సిఎండి సంతకం ఫోర్జరీ

### అమాయకులకు నకిలీ ఉద్యోగనియామక పత్రాలు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు పేరు చెప్పి అమాయకులకు గాలం వేస్తున్నారు. విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నకిలీ నియామక పత్రాలు ఇస్తున్నారు. ఇందుకోసం ఏకంగా సిఎండి ప్రభాకర్‌రావు సంతకాన్ని ఫోర్జరీ చేస్తున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ట్రాన్స్‌కో సిఎండి కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో రాష్ట్రంలోని మణుగూరులో సిఎండి పేరుతో నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఒక వ్యక్తి ఇచ్చినట్లు గుర్తించారు. దీంతో విద్యుత్ సంస్థల్లో ప్రస్తుతం ఎటువంటి నోటిఫికేషన్లు లేవని సిఎండి కార్యాలయ అధికారులు స్పష్టం చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని తెలిపారు. కాగా ఇప్పటికే నకిలీ అపాయింట్‌మెంట్స్ పై విజిలెన్స్ విచారణ జరుగుతోందని సిఎండి ప్రభాకర్‌రావు వెల్లడించారు.

ఎవరికైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెబితే పోలీసులకు ఫిర్యాదు చేసి, అటువంటి వారిపై కేసులు పెట్టాలని సూచించారు. ఇటువంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ఇటువంటి వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేయాలన్నారు. ఏ ఉద్యోగం అయినా పరీక్షలు, అర్హతలు, ఇంటర్వ్యూల ఆధారంగానే వస్తుందని ఆయన తేల్చిచెప్పారు.

# రాష్ట్ర సంపద కొల్లగొట్టిన కల్వకుంట్ల కుటుంబం

### మంత్రి హరీశ్‌రావుకు మల్లికార్జునఖర్గేపై మాట్లాడే అర్హతలేదు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పట్ల తెలంగాణ ఆర్థిక మంత్రి హరీష్ చేసివ్యాఖ్యలు అభిశంసనీయమని ఆయన వర్గ,వ్యక్తి స్వభావం తెలుపుతోందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఖర్గే చరిత్ర ఏమిటో హరీష్‌రావు తెలుసుకుంటే మంచిదని మహేష్‌కుమార్ సలహా ఇచ్చారు. ఖర్గే దళిత వర్గంలో పుట్టి ఏఐసిసి అధ్యక్షుడిగా అంచెలంచెలుగా ఎదిగారని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేసి మా నిబద్ధతను చాటుకుంటామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా దళితులను నిలువునా మోసం చేసింది బిఆర్ఎస్‌పార్టీ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రసంపదను కల్వకుంట్ల కుటుంబం కొల్లగొట్టింది. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ మంత్రులకు ఎమ్మెల్యేలకు డిపాజిట్లు కూడా రావని అన్నారు. సెప్టెంబర్ 2వ తేదిన షాద్‌నగర్‌లో బిసి డిక్లరేషన్ సభ ఉంటుందని ఆయన తెలిపారు.

## పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### అదనపు కమిషనర్ శంకరయ్య

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ శంకరయ్య అన్నారు. గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వివిధ ప్రతిభావంతులు, థర్డ్ జండర్ అభివృద్ధికై సహకరిస్తున్న స్వచ్ఛంద వయోజనుల సంస్థల ప్రతినిధులు, అసిస్టెంట్ నోడల్ అధికారుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ భవిష్యత్తు ఓటర్లకై సెకండరీ స్థాయి పాఠశాలలో ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌ల ఏర్పాటు, కొత్త ఓటర్ల నమోదుకై పలు డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలు, విద్యాసంస్థలు, ఆయా యూనివర్సిటీలలో నూతన ఓటరు నమోదు కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలనే ఉద్దేశ్యంతో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బిఎల్ఓ ఆధ్వర్యంలో బూత్ స్థాయి అవగాహన బృందాలను ఏర్పాటు చేస్తూ చైతన్య పరచాలని అన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటర్లను చైతన్య పరిచే దిశగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా పోలింగ్ శాతం పెంచే దిశగా వివిద ప్రతిభావంతులు, థర్డ్ జండర్ అభివృద్ధి కోసం సహకరించాలన్నారు. ఇప్పటి వరకు స్వీప్ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల సందర్భంగా మహిళలు, దివ్యాంగులు, 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఓటింగ్ శాతం పెంచాలన్నారు. అదనపు కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఓటరు నమోదు, ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రజల భాగస్వామ్యం ముఖ్యం అన్నారు. స్వీప్ నోడల్ అధికారి డా.అబ్దుల్ వకీల్ మాట్లాడుతూ భవిష్యత్తు ఓటర్లను దృష్టిలో పెట్టుకుని వారిని భాగస్వామ్యం కల్పించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడి సౌజన్య, పిఓ విజయలక్ష్మి, అసిస్టెంట్ నోడల్ అధికారి నిజం హుస్సేన్, స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారులు, యుసిడి విభాగం ప్రాజెక్టు అధికారులు, వెటర్నరీ విభాగం అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**జిహెచ్ఎంసిలో పనిచేసి పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు ఘన సన్మానం**

జిహెచ్ఎంసి పరిధిలో వివిధ సర్కిళ్లలో పనిచేసిన సిబ్బందికి, శానిటేషన్ కార్మికులకు పదవి విరమణ పొందిన వారికి గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జిహెచ్ఎంసిలో వివిధ హోదాలలో పనిచేసిన శానిటేషన్ కార్మికులు, సిబ్బంది, ఉద్యోగులకు కరోనా నేపథ్యంలో సన్మాన కార్యక్రమాలు జరగలేదు. జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు పదవి విరమణ పొందిన ఏడుగురు సిబ్బందిని అదనపు కమిషనర్లు స్నేహాశబరీష్, ఉపేందర్‌రెడ్డి, జయరాజ్ కెనడీలు పూలమాల వేసి, శాలువాతో సన్మానించారు.

# పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతు గిండెగి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్ తరాలకు అహ్లాదకరమైన వాతావరణం అందించాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతు గిండెగి అన్నారు. గురువారం నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన 14వ గ్రాండ్ నర్సరీ మేళాను ఆగ్రోస్‌ఎండి వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌కె.రాములుతో కలిసి ప్రారంభించి హనుమంతు గిండేగి ప్రసంగించారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రభుత్వం హరితహారం చేపట్టడం ద్వారా రాష్ట్రంలో 'గ్రీన్‌కవర్' గణనీయంగా పెరిగిందని, ప్రభుత్వం అడవులను పునరుజ్జీవం చేసిందని, దేశంలోని వివిధ ప్రాంతాలలో లభించే అనేక రకాల మొక్కలు ఒకే చోట లభించే విధంగా ఆలిండియా హార్టీకల్చర్ పేరుతో గ్రాండ్ నర్సరీ మేళాను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఆగ్రోస్ ఎండి రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లోని నర్సరీల్లో పెరిగిన మొక్కలను అందుబాటులోకి వచ్చాయని, ప్రజల కష్టాలకు అనుగుణంగా కిచెన్‌గార్డెన్, వర్టికల్ గార్డెన్, టెర్రస్ గార్డెన్‌ను హ్యాబీగా చేసుకుంటే ఆక్సీజన్‌తో పాటు వర్క్‌ప్రెజర్ తగ్గి మానసిక ఉత్సాహాన్ని పొందగలుగుతామని అన్నారు. నగరాలు కాంక్రీట్ జంగిల్‌లా పెరుగుతున్న నేపథ్యంలో చిన్నపాటి గార్డెన్ ఏర్పాటు చేసుకుంటే రిలీఫ్ ఉంటుందన్నారు. కాగా సెప్టెంబరు 5వరకు నర్సరీ మేళా ఉంటుందని ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 9 గంటల వరకు మేళా ఉంటుందని, వివిధ రాష్ట్రాల నుంచి 150కిపైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు, ఇందులో అరుదైన మొక్కలు, విత్తనాలు, ఎరువులు, పరికరాలు ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయన్నారు. పూలు, పండ్లు, గార్డెనింగ్ లాంటి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అన్ని ఒకేచోట దొరకుతాయని, నగర వాసులకు ఇదో మంచి అవకాశామని, హోంగార్డెన్, టెర్రస్, వర్టికల్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ఇదో మంచి వేదిక అని అన్నారు. నర్సరీలతో మేలు జాతి మొక్కలు, అంటుకట్టిన మొక్కలు అందుబాటులోకి తెచ్చాయని ఖలీద్ అహ్మద్ వివరించారు.



# విశిష్ట పనితీరుతో ఎల్ఐసి 67వ వార్షికోత్సవం

### పాలసీదారుల విశ్వాసం, నమ్మకం కలిగించిన సంస్థ

### బీమా, పొదుపు పెంపొందించడంలో వ్యూహాత్మక పాత్ర

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** బీమా రంగంలో దశాబ్దాల నమ్మకం, సమగ్రత, శ్రేష్టతలకు ప్రతీకగా ఎల్ఐసీ 67వ వార్షికోత్సవం జరుపుకొంటోంది. ఇప్పటి వరకూ సంస్థ అద్భుత నిర్వహణ, విజయాలు సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందామని సంస్థ పిలుపునిచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. తొలి ఏడాది ప్రీమియం ఆదాయంలో 62.58 శాతం మార్కెట్ వాటా ఉంది. దేశ వ్యాప్తంగా భారీ పంపిణీ నెట్ వర్క్‌నుతో విస్తరిస్తోంది. బీమా, పొదుపు సంస్కృతిని పెంపొందించడంలో ఎల్ఐసీ వ్యూహాత్మక పాత్రను పోషిస్తోంది. ఎల్ఐసీ ద్వారా ఈ ఏడాది మార్చి 31 నాటికి 27.74 కోట్ల పాలసీలను పూర్తి చేసింది. ఎల్ఐసీ తన విలువైన పాలసీదారులకు సెప్టెంబరు 1వ తేదీ నుండి పాలసీల ప్రత్యేక పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టింది. భారత బీమా మార్కెట్‌లో ఎల్ఐసీ చెప్పుకోదగ్గ వృద్ధిని సాధించి లక్షలాది పాలసీదారుల విభిన్న అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. సంస్థ నూతన ప్రమాణాలను ఏర్పరుస్తూ ఆర్థిక భద్రతను ప్రోత్సహించేందుకు వినూత్న బీమా పరిష్కారాలను అందిస్తోంది. 1956లో 5 కోట్ల రూపాయల ప్రారంభ మూల ధనంతో మొదలైన ఎల్ఐసీ 2023 మార్చి నెలాఖరు నాటికి మేనేజ్‌మెంట్ కింద 43,97,205 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయి. 2022-23 సంవత్సరంలో కీలకమైన అంశాలు సంస్థ మార్గదర్శకమైన పనితీరును కనపరుస్తున్నాయి. 2022-23 సంవత్సరానికి తొలి ఏడాది ప్రీమియం ఆదాయం 2,31,899.17 కోట్ల రూపాయలు కాగా, ఎల్ఐసీ 204.65 లక్షల రూాపయల కొత్త పాలసీలను విక్రయించింది. పాలసీలు 71.76 శాతం ఉండగా, మొదటి ఏడాది ప్రీమియం ఆదాయం 62.58 శాతంగా ఉంది. ఈ విధంగా అసాధారణమైన పనితీరును కనప రుస్తూ పాలసీదారుల విశ్వాసాన్ని పొందింది.

దేశ వ్యాప్తంగా 8 జోనల్ కార్యాలయాలు, 113 డివిజనల్ కార్యాలయాలు, 74 కస్టమర్ జోన్లు, 2,048 బ్రాంచ్ కార్యాలయాలు, 1,580 ఉప కార్యాలయాలతో 13.47 లక్షల ఏజెంట్ల ద్వారా వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తోంది. 2022-23లో ఎల్ఐసీ 225.51 లక్షల క్లైములను 2,09,938.63 కోట్ల రూపాయలుగా నిర్ధారించింది. మెచ్యూరిటీ క్లైములు 92.65 శాతం కాగా, మరణ క్లైముల చెల్లింపు నిష్పత్తి 98.60 శాతంగా ఉంది. కష్ట సమయాల్లో కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించడానికి, సమయానుసారంగా, ఇబ్బంది లేని క్లైముల సెటిల్మెంట్‌లను అందించడానికి ఎల్ఐసీ నిబద్ధతను ఇది బలపరుస్తోంది. బాలాసోర్ రైలు విషాదం వంటి దురదృష్ట, విపత్తుల సమయాల్లో తక్షణ ఉపశమనం కోసం కృషి చేస్తోంది. కాగా ఎల్ఐసీ అనేక కస్టమర్, డిజిటల్ కార్యక్రమాలను చేపట్టింది. 2006లో ఏర్పాటైన ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ పేదరికం, విద్య పురోగతి తదితరాలకు ఉపయోగపడే వివిధ పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకూ 723 ప్రాజెక్టులను చేపట్టింది. ఎల్ఐసీ ఒక ప్రముఖ జీవిత బీమా కంపెనీ కాకుండా, 14 దేశాల్లో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థ. ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్, ఎల్ఐసీ పెన్షన్ ఫండ్, ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్, ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ ట్రస్టీ కో ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ఐసీ కార్డ్ సర్వీసెస్, ఐడీబిఐ బ్యాంక్ వంటి అనుబంధ సంస్థల ద్వారా ఇతర ఆర్థిక సేవల్లోకి ప్రవేశించింది. బీమాలో అత్యంత విశ్వసనీయమైన బ్రాండ్‌కు అవార్డులతో సహా కసట్మర్ సర్వీస్, క్లైమ్‌ల సర్వీస్, శిక్షణ తదితర రంగాల్లో ఎల్ఐసీ వివిధ అవార్డులు, ప్రశంసలు పొందింది. అలాగే ఫార్చ్యూన్ గ్లోబల్ 500 జాబితాలో ఎల్ఐసీ 107 స్థానంలో ఉంది. భవిష్యత్‌లో సమగ్రత, విశ్వసనీయత, ఖాతారుదల కీలక విలువను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని, మే సంక్షేమ మా బాధ్యతగా ఆ ప్రకటనలో పేర్కొంది.



గురువారం రాఖీపూర్ణిమ సందర్భంగా సోదరుడు ఎంపి సంతోష్ కుమార్‌కు రాఖీ కడుతున్న ఎమ్మెల్సీ కవిత

# అమిత్‌షా, మల్లికార్జునఖర్గే తెలంగాణకు టూరిస్టులు

## మంత్రి హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 31:** భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) నినాదాల పార్టీ కాదని... నిజం చేసి చూపించే పార్టీ అని మంత్రి హారీశ్‌రావు అన్నారు. హరీశ్‌రావు సమక్షంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత యాతాకుల భాస్కర్ గురువారంనాడు బిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో భాస్కర్‌కు హరీశ్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌ను విమర్శించే వాళ్లు రాష్ట్ర పరిస్థితిని చూసి మాట్లాడాలన్నారు. తెలంగాణకు కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా, ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే టూరిస్టుల్లాంటి వారని వ్యాఖ్యానించారు. అండెబ్కార్ ఆశయాలను నిజం చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ అని చెప్పారు.

# ఆగస్టులో వర్షపాతం అతి తక్కువ

## 1972 తర్వాత మళ్లీ ఇప్పుడే వర్షాభావం

## 5 జిల్లాల్లో 82 నుండి 90 శాతం లోటు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** వర్షాకాలం ప్రారంభమైన తర్వాత తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా అగస్టు నెలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. అగస్టు నెలలో అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. 1972 సంవత్సరం తర్వాత మళ్లీ ఇప్పుడే ఈ స్థాయిలో అగస్టు నెలలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని తెలంగాణ స్టేట్ డవలప్‌మెంట్ అండ్ ప్లానింగ్ సొసైటీ తన నివేదికలో వెల్లడించింది. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభం నుండి రాష్ట్రంలో ప్రతికూల పరిస్థితులు నెలకొంటూనే ఉన్నాయి. రాష్ట్రంలోకి జూన్ నెలలో నైరుతి రుతుపవనాల రాక బాగా ఆలస్యం జరిగింది. జూలై నెల చివరి వరకూ వర్షాలు లేకపోగా, చివరిలో మంచి వర్షాలు కురిశాయి. కుండపోత వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని గడగడలాడించాయి. అగస్టు నెలలో వరుణుడు మొహం చాటేశాడు. అక్కడక్కడా అప్పుడప్పుడు చెదురు మదురు జల్లులు తప్ప చెప్పుకోదగ్గ వర్షాలు కురియలేదు. 1972 అగస్టు నెల తర్వాత ఈ ఏడాది అగస్టులో తెలంగాణలో అత్యల్ప వర్షపాతం నమోదైంది. ఈ అగస్టు నెలలో రాష్ట్రంలో కేవలం 74.4 మిల్లీ మీటర్ల మేర సగటు వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 60 శాతం తక్కువని అధికారవర్గాలు వెల్లడించాయి. 1960 సంవత్సరం నుండి తెలంగాణలో ఇది మూడో అత్యల్ప లోటు వర్షపాతం కావడం గమనార్హం. 1960 సంవత్సంలో 67.9 మిలీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా, 1968లో 42.7 మిల్లీ మీటర్లు, 1972లో 83.2 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డవ్వగా తాజాగా ఈ ఏడాది అగస్టు నెలలో 74.4 మిల్ల మీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణంగా తెలంగాణలో 120 రోజులు వర్షాకాలం ఉంటుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో 60 నుండి 70 రోజుల వర్షం, 15 రోజుల చొప్పున నాలుగు నుండి ఐదు దశల్లో వర్షాలు కురవడం సర్వసాధారణంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక జాప్యం జరగడంతో జూనన నెలలో లోటు వర్షపాతం నమోదైంది. జూలై నెల చివరిలో మంచి వర్షాలు కురిశాయి. అయితే అగస్టు నెలలో మళ్లీ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. లోటు వర్షపాతం నమోదు కావడానికి ఎల్‌నినో ప్రధాన కారణంగా వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇక జిల్లాల వారీగా చూస్తే రాష్ట్రంలోని వికారాబాద్‌లో అత్యధికంగా 93 శాతం, జనగామలో 90 శాతం, సిద్దిపేట్‌లో 83 శాతం, రంగారెడ్డి, సంగారెడ్డిలో 82 శాతం చొప్పున లోటు వర్షపాతం రికార్డయింది. రాష్ట్రంలో ఈ వానకాలం సీజనులో అగస్టు నెలాఖరు వరకూ 44 మండలాల్లో అత్యధికంగా, 284 మండలాల్లో అధికంగా, 242 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. అఇయతే ఇంకా 42 మండలాల్లో లోటు వర్షపాతం నెలకొందని తెలంగాణ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది.

# వర్షాభావ పరిస్థితులతో డిస్కంలపై రోజూ రూ.60 కోట్ల భారం

- విద్యుత్ ఎక్స్ఛేంజ్ నుండి కొనుగోలు
- పెరిగిన విద్యుత్ డిమాండ్
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న పంపిణీ సంస్థలు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. దీనికి తగినట్లుగా కృష్ణా నదిలో నీటి నిల్వ లేకపోవడంతో అనుకున్నంత స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరగడం లేదు. ఫలితంగా విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలకు ఇది పెద్ద భారంగా తయారయింది. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఎక్ఛేంజ్ నుండి డిస్కంలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. విద్యుత్ కొనుగోలు నిమిత్తం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతీ రోజూ దాదాపు 60 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి వస్తోంది. రానున్న రోజుల్లో ఇవే పరిస్థితులు కొనసాగితే పరిస్థితి ఏమిటనేది విద్యుత్ పంపిణీ సంస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ప్రధానంగా ప్రస్తుతం వానాకాలం సాగు నేపథ్యంలో విద్యుత్ సరఫరా అనివార్యం అవుతోంది. విద్యుత్ సరఫరాలో కోతలు పెడితే రైతుల నుండి వ్యతిరేకత వస్తుందని పంపిణీ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. వర్షాలు లేకపోవడంతో ఇప్పటికే ఆరుతడి పంటలతో పాటు, వరి, పత్తి, మొక్కజొన్న తదితర ఎండిపోతున్నాయి. దీనినుండి పంటను కాపాడుకునేందుకు బోర్లు అందుబాటులో ఉన్న రైతులు వాటిని అధికంగా వినియోగిస్తుండటంతో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలోలన విద్యుత్ వినియోగం పెరిగింది. గత నెల చివరి రోజుల్లో దంచికొట్టిన వర్షాలు మళ్లీ ఇప్పుడు ముఖం చాటేశాయి. వర్షాలతో వరద ముందునకు గురైన సాగు భూములు నేడు నీరు లేక నోళ్లెళ్లబెడుతున్నాయి. వర్షాలు లేకపోగా మరోపక్క వేసవిని తలపిస్తున్న ఎండలతో పొలాలు నెర్రెలు తీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మించి నమోదవుతున్నాయి. వివిధ జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పంటల పరిస్థితి అయోమయంలో పడింది. ప్రస్తుత వానాకాలం సీజనులో ఎండ తీవ్రత చోటు చేసుకోవడంతో విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ వానాకాలం సీజనులో ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు అత్యధికంగా 14361 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరిగింది. గత ఏడాది ఇదే రోజు ఉదయం 7.30 గంటలకు 12251 మెగావాట్లు డిమాండ్ చోటు చేసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షా భావ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్న నేపథ్యంలో వానాకాలం సాగుకు విద్యుత్ వినియోగంలో పెరుగుదల చోటు చేసుకుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే గృహ, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం ఎక్కువగా జరుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గత మూడు రోజులుగా విద్యుత్ వినియోగం పెరిగినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల 19వ తేదీన రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 10505 మెగావాట్లు ఉండగా, 20వ తేదీన అది 10714 మెగావాట్లు, 21న 12321 మెగావాట్లు, 22వ తేదీన 13248 మెగావాట్లు, 23వ తేదీన 13060 మెగావాట్లు, 24వ తేదీన 13451 మెగావాట్లు, 25వ తేదీన 14361 మెగావాట్లు, 26వ తేదీన 13081 మెగావాట్లు, 27వ తేదీన 13151 మెగావాట్లు, 28వ తేదీన 13466 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరిగింది. దీనికి తగినట్లుగా తెలంగాణలో జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఎక్కువగా కృష్ణా నదిపైనే ఉన్నాయి. అయితే కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగినంత లేకపోవడంతో రాష్ట్ర అవసరాలకు సరిపడా జెన్‌కో విద్యుత్‌ను ఉత్పత్తి చేయలేక పోతున్నాయి. ఈ నేపథ్యంలో పంపిణీ సంస్థలు విద్యుత్‌ను కొనుగోలు చేయడం తప్పనిసరి అయింది.

# వచ్చే నెలాఖరుకల్లా సీట్ల పంపకం

## ఇండియా కూటమి

## తొలిరోజు ముంబయి భేటీలో చర్చలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ప్రతిపక్ష మహాకూటమి 'ఇండియా' తన భాగస్వాములతోకలిసి సీట్ల పంపకాన్ని సెప్టెంబరు 30వ తేదీకల్లా పూర్తిచేయాలని నిర్ణయించింది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే,మాజీ అధ్యక్షురాలు యుపిఎ చైర్‌పర్స న్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితర మొత్తం 28 పార్టీల నేతలు హాజరయిన ముంబయి సమావేశంలో కీలక అంశాలపై దృష్టిసారించారు. రెండురోజులపాటు జరిగే ఈముంబయి సమావేశంలోనే అలయన్స్ ఫార్ములాను రాష్ట్ర పిసిసి కమిటీలు, ఆయా పార్టీల రాష్ట్రకమిటీలు అమలుపరచాల్సి ఉంటుందని నిర్ణయించారు. కూటమి చర్చల్లో వన్ ఆన్ వన్ పోటీయే మంచిదన్న భావన వ్యక్తం అయింది. అందువల్ల ఇపుడు బిజెపిపై ఒకే ఒక్క ప్రతిపక్ష అభ్యర్థిని పోటీకి దించాలని, దేశంలోని ప్రతి స్థానంలోనూ ఇలాగే జరగాలని అభిప్రాయాలు వచ్చాయి. దీనివల్ల ఓట్ల చీలికను కట్టడిచేయగలమని నేతలు పేర్కొన్నారు. పాట్నా,బెంగళూరుల్లో కూడా ఇదే తీరులో జరిగిన చర్చకు మెజార్టీ పార్టీల మద్దతు లభించింది. సాధ్యమైనంత సత్వరమే సీట్ల కేటాయింపు, పంపకాలను పూర్తిచేసుకోవాలని, ముందస్తుఎ న్నికలకు వస్తున్న సూచనలున్నందున ఈ సీట్ల పంపకాలు ముందే పూర్తిచేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా విభిన్న రాష్ట్రాల్లో ఇండియా కూటమి తరపున ర్యా లీలు కూడా నిర్వహించాలనిసూచించారు. తొలిరోజు సమావేశం తర్వాత శివసేన థాకరే అధినేత ఉద్ధవ్ థాకరే శుక్రవారం నాటిక సమావేశం అజెండాను ఖరారుచేసారు. మొత్తం 28 రాజకీయ పార్టీలనుంచి 63మందిప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చారు. ఈ సమావేశం ఎంతో సజావుగా సాగిందని, రేపటిసమావేశం తర్వాత వివరాలు వెల్లడి అవుతాయని థాకరే పేర్కొన్నారు. పీసంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా, ఈశాన్యరాష్ట్రాలనుంచి అసోమ్ జాతీయ పరిషద్; రాజోర్‌దళ్, అంచలిక్ గణమంచ్ భూయాన్ పార్టీలు తమ ఆసక్తిని చూపించాయి. అంతకుముందు గురువారం ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోదరి వైఎస్ షర్మిల సోనియా గాంధీని కలిసి చర్చలుజరిపారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్‌ఆర్‌టిపిని విలీనంపై చర్చించారన్న వార్తలు వచ్చాయి.



# శ్రీలంక చేతిలో బంగ్లా బ్యాటర్లు విలవిల

## ఐదు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

**పల్లెకేలే(శ్రీలంక), ఆగస్టు 31 :** ఎలాంటి మెరుపులు మెరిపించకుండానే ఆసియాకప్ 2023లో రెండోమ్యాచ్ ఆతిథ్య జట్టు శ్రీలంకకు విజయం చేకూరింది. గురువారం బంగ్లాదేశ్‌తోజరిగిన పోరులో ఐదు వికెట్ల తేడాతో 66 బంతులు మిగిలి ఉండగానే శ్రీలంక జట్టు విజయం సాధించింది. 165 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 39 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి విజయాన్ని అందుకుంది. చరిత్ అసలంక 92 బంతుల్లో 62 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఐదుఫోర్లు ఒక సిక్స్ కూడా సాధించాడు. సమరవిక్రమ 77 బంతుల్లో 54 పరుగులుచేసి ఆరుఫోర్లుకూడా లాగాడు. అర్థసెంచరీలతో ఇద్దరూ రాణించడంతో లంక విజయం ఖాయం అయింది. బ్యాటింగ్‌లో దారుణంగా విఫలం అయిన బంగ్లాదేశ్ ఆసియాకప్‌లో తొలి పరాజయం చవిచూసింది. స్వల్పలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆరంభంలోనే ఓపెనర్లను నష్టపోయింది నిస్సంక 14 పరుగులు, దిముత్ కరుణరత్నే ఒక్క పరుగుకే వెనక్కుపోయారు. కుశాల్‌మ ఎండీస్ ఐదు పరుగులేచేసి నిరాశపరిచాడు. ఈ దశలో సమరవిక్రమ, చరిత్‌అసలంకలు జట్టునను ఆదుకున్నారు. చేయాల్సి న పరుగులు తక్కువే కావడంతో ఇద్దరూ తొందరపడకుండా ఆడారు. పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుండటంతో బంగ్లాదేశ్‌స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసారు. అదే సమయంలో అసలంక, సమరవిక్రమ తొందరపాటుకు గురికాకుండా అర్థసెంచరీలుపూర్తిచేసారు. అయితే తర్వాత సమరవిక్రమ ఔట్ అయ్యాడు. దాంతో 76 పరుగులవద్ద నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ధనంజయ డిసిల్వా రెండుపరుగులకే ఇలా వచ్చి అలా వెళ్లినట్లు పోయాడు. అదేసమయంలో శ్రీలంక విజమయంకోసం 37 పరుగులుచేయాల్సి ఉంది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో చివరి నాలుగు వికెట్లను కేవలం రెండు పరుగుల వ్యవధిలో నష్టపోవడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌లో మరో వికెట్‌నుతీస్తే బంగ్లాదేశ్ మ్యాచ్‌లోకి వచ్చేటట్లు కనిపించింది. అయితే అసలంక, కెప్టెన్ షనక 14 పరుగులు చేసి బంగ్లాదేశ్‌కు ఆఛాన్స్ ఇవ్వలేదు. ఇద్దరూ జాగ్రత్తలు తీసుకుంటూ జట్టుకు విజయాన్ని అందించారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఓంచుకున్న బంగ్లాదేశ్ 42.4 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయింది. నజ్ముల్ షాంటో 122 బంతుల్లో 89 పరుగులకే ఔట్ అయ్యాడు. ఆతడు మినహా మిగిలిన ప్లేయర్లు దారుణంగా దెబ్బతిన్నారు. సిఎస్కే బౌలర్ మతీశ పతిరణ నాలుగు వికెట్లతో మెరిశాడు. తీక్షణ రెండు వికెట్లుసాధించాడు. శ్రీలంక బౌలర్ల దెబ్బకు బంగ్లాదేశ్ బ్యాటర్లను కనీసం క్రీజులో నిలదొక్కుకునేప్రయత్నంకూడా చేయలేని స్థితి నెలకొన్నది.



# 74 నుంచి 78 సీట్లు గెలుస్తాం

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## మీడియా సమావేశంలో సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 74నుంచి 78 సీట్లు గెలుస్తామని, బీఆర్ఎస్‌పై ప్రజల్లో చాలా వ్యతిరేఖత ఉన్నదని, తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రం సమీపంలో ఓ హోటల్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల నిర్ణయం మేరకు పాలన కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దేశ సంపద, వనరులు కేవలం కొద్దిమంది చేతుల్లోనే ఉన్నాయని అందుకు వ్యతిరేఖంగా సంపదను ప్రజలకు పంచిపెట్టాలనే ఉద్దేశంతో, ప్రజలను చైతన్యం చేసేందుకే కాశీ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని చెప్పారు. దేశంలో జరుగుతున్న అవినీతి పాలన ప్రజలకు అర్థమైందని అందుకే పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. వాటి ఫలితమే హిమాచల్ ప్రదేశ్,కర్ణాటక ఫలితాలు అన్నారు. ఇదే ప్రభంజనం తెలంగాణలో, ఛత్తీస్‌ఘడ్‌ల, రాజస్థాన్, ఢిల్లీలోనే కొనసాగుతుందన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మల్లు భట్టి విక్రమార్క

బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి, రైతురుణమాఫీ, దళితుడిని సీఎం చేయడం, డబుల్ బెడ్రూంలు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత విద్య లాంటి ఎన్నో పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో 5లక్షల కోట్లు అప్పు చేసి, బడ్జెట్‌ను మొత్తం ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా కనీసం పూర్తి చేయలేదని, కాంగ్రెస్ 70ఏండ్ల పాలనలో కేవలం రూ.69వేల కోట్లతో నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్ఆర్ఎస్పీ, దేవాదుల, కడెం, శ్రీపాద ఎల్లపల్లి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల వంటి బహుళార్థక సార్థక ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలన్ని అమలు చేసిందని, రుణమాఫీ, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పేదలకు భూముల పంపిణీ, రేషన్ కార్డులు ఇలా అందరికీ అన్ని పథకాలు వర్తింపజేసిందన్నారు. కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 5హామీలను ఇప్పటికే నెరవేర్చిందన్నారు.

# హైటెక్‌సిటీ వద్ద రేవ్ పార్టీ కలకలం

- సినీ ఫైనాన్షియర్‌సహా పలువురి అరెస్టు
- భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 31, ప్రభాతవార్త:** హైటెక్‌సిటీలో రేవ్ పార్టీ కలకలం సృష్టించింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైటెక్‌సిటీ మాదాపూర్‌లోని ఓ ఇంట్లో రేవ్ పార్టీ నిర్వహించడంతోపాటు పార్టీలో భారీ ఎత్తున డ్రగ్స్ వినియోగించడం చర్చనీయాంశంగా మారింది. ఓ సినీ ఫైనార్షియర్ మీద నిఘా పెట్టిన పోలీసులు విశ్వసనీయ సమాచారంతో రేవ్ పార్టీని భగ్నం చేయడంతో పాటు సినీ ఫైనాన్షియర్, మాజీ నేవీ అధికారి సహా మొత్తం 5గురిని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి భారీ ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. హైటెక్‌సిటీ నడిబొడ్డున డ్రగ్స్ వినియోగిస్తూ చేపడుతున్న రేవ్ పార్టీ బట్టబయలు కావడం నగరంలో తీవ్ర కలకలం స ృష్టించింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. మాజీ నేవి అధికారి బాలాజీ గతకొంత కాలంగా గోవాకు చెందిన డ్రగ్స్ సరఫరాదారులతో సంబంధాలు కలిగి ఉండడంతో తెలంగాణ నార్కోటిక్స్ అధికారులు బాలాజీ మీద నిఘా పెట్టారు. బుధవారం గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి నార్కోటిక్స్ అధికారులు గుడిమల్కాపూర్‌లోని ఓ అపార్టుమెంటు మీద దాడులు నిర్వహించగా, బాలాజీ పట్టుబడ్డాడు. బాలాజీ ఇచ్చిన సమాచారంతో హైటెక్‌సిటీ మాదాపూర్‌లోని విఠల్‌రావు నగర్‌లో గల ఫ్రెష్ లివింగ్ అపార్టుమెంటులో రేవ్ పార్టీ జరుగుతున్నట్లు తెలుసుకున్న నార్కోటిక్స్ అధికారులు ఫ్రెష్ లీవింగ్ అపార్టుమెంటు మీద దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో అపార్టుమెంటులోని ఓ ప్లాట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్న సినీ ఫైనాన్షియర్ వెంకట్‌తో పాటు మురళీ, వెంకటేశ్వరరెడ్డి, డి.మురళీలను అరెస్టు చేశారు. రేవ్ పార్టీ కోసం ఢిల్లీ నుంచి తీసుకు వచ్చిన ఇద్దరు యువతులు మధుబాల, మెహక్‌లను సైతం అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు యువతులు మోడలింగ్ రంగంలో ఉండగా, రేవ్ పార్టీ కోసం సినీ ఫైనాన్షియర్ వెంకట్ నగరానికి తీసుకువచ్చినట్లు తెలిసింది. వీరి వద్ద నుంచి 33లక్షల రూపాయల విలువైన 2 గ్రాముల కొకైన్, 15 గ్రాముల ఎండిఎంఏ, 30 ఎల్ఎస్‌డీ పిల్స్ డ్రగ్స్‌తో పాటు 70వేల రూపాయల నగదును, 2 కార్లు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మాదాపూర్ పోలీసులకు అప్పగించగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### తరచూ రేవ్ పార్టీలు..

పోలీసులు దాడులు నిర్వహించిన ఫ్రెష్ లివింగ్ అపార్టుమెంటులో సినీ ఫైనాన్షియర్ వెంకట్ తరచూ రేవ్ పార్టీలు నిర్వహించే వాడని తెలిసింది. ఇక్కడ తరచూ సినీ ఇండ్రస్టీతో పాటు విఐపీల కోసం డ్రగ్స్ పార్టీలు కొనసాగేవని, బెంగళూరు, గోవాలకు చెందిన డ్రగ్స్ సరఫరాదారుల నుంచి నగరానికి డ్రగ్స్ తీసుకువచ్చే బాలాజీ సినీ ఫైనాన్షియర్ వెంకట్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులకు డ్రగ్స్ సరఫరా చేసేవాడని సమాచారం. రేవ్ పార్టీల నిర్వహణకు అవసరమయ్యే డ్రగ్స్ కోసం వెంకట్ భారీ ఎత్తున బాలాజీకి డబ్బు అందజేసినట్లు తెలుస్తుంది. ఢమరుకం, పూల రంగడు, ఆటోనగర్ సూర్య తదితర చిత్రాలకు వెంట్ ఫైనాన్షియర్‌గా వ్యవహరించాడు. బాలాజీ గతంలో నేవీలో పనిచేయగా, కంటికి జరిగిన గాయంతో నేవి నుంచి వైదొలిగినట్లు సమాచారం. బాలాజీ, సినీ ఫైనాన్షియర్ వెంకట్‌ల మీద గతంలోనే డ్రగ్స్ ఆరోపణలు వినిపించగా, నార్కోటిక్స్ అధికారులు చాలా రోజులుగా వీరి మీద నిఘా పెట్టారు.గతంలో వ్యభిచార నిర్వహణ కేసులో బాలాజీ, వెంకట్‌లు పోలీసులకు పట్టుబడ్డారు. తాజా డ్రగ్స్ పార్టీలపై పలువురు సినీ ప్రముఖులతో వెంకట్ వాట్సాప్ చాటింగ్ నిర్వహించినట్లు అనుమానిస్తుండగా, సంఘటనా స్థలం నుంచి వెంకట్ ఫోన్ కనిపించకుండా పోవడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. స్థానికంగా ఉన్న సిసి కెమెరాలను సైతం పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైటెక్‌సిటీలో రేవ్ పార్టీ బయటపడడంతో పోలీసులు ప్రత్యేక బ ృందాలతో దర్యాప్తు చేపడుతున్నారు.



మాదాపూర్‌లోని ఓ ఇంట్లో రేవ్ పార్టీ నిర్వహించిన సందర్భంగా సినీ ఫైనాన్షియర్ తదితరులను పోలీసులు అరెస్టు చేసిన దృశ్యం. ఇన్‌సెట్‌లో డ్రగ్స్ ఉన్న ప్యాకెట్లు

# తుమ్మలతో రేవంత్ భేటీ

>> ఆయన చెబుతున్నారు. పాలేరు తుమ్మలకు ఇస్తే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం లేదా కొత్తగూడెం నుంచి బరిలో నిలిపే ఆలోచనతో కాంగ్రెస్ ఉందని ప్రచారం జరుగుతుంది. మరోవైప జలగం వెంకట్రావ్ కాంగ్రెస్‌లో చేరితే ఆయనకుకొత్తగూడెం అవకాశం కల్పిస్తారని కూడా ప్రచారం కొనసాగుతోంది. ఖమ్మంలో పొంగులేటిని నిలిపి మూడు జనరల్‌స్థానాల్లో బలమైన అభ్యర్థులతో కాంగ్రెస్ బస్తీమే సవాల్ అంటూ బిఆర్ఎస్ ను ఢీకొనే అవకాశం వుందని ఖమ్మం రాజకీయ వ్యవహారాలు నిశితంగా గమనిస్తున్న రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా 10కి పది స్థానాలను ఖమ్మంలో తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ వేస్తున్న పాచిక ఏమేరకు సత్ఫలితాలు ఇస్తాయని అందరు ఆసక్తిగా చూస్తున్నారు.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజా చిత్రం 'మ్యాడ్'

సూర్యదేవర నాగవంశీ తెలుగు చిత్రసీమలో అగ్రనిర్మాతల్లో ఒకరిగా ఎదిగారు. సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుటుంబ నుంచి వచ్చిన ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గొప్పపేరు సంపాదించుకున్నారు. వరుస సినిమాలతో దూసుకు పోతున్న సితార సంస్థ వైవిధ్యమైన చిత్రాలను అందిస్తోంది.. అలాగే, సూర్యదేవర నాగవంశీ తన నిర్మాణ సంస్థ ద్వారా ప్రతిభావంతులైన దర్శకులకుఅవకాశాలు ఇవ్వటంపై దృష్టి సారించారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సాయి సౌజన్య సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ తెలుగులోఒ నాణ్యమైన సినిమాకు పర్యాయ పదాలుగా మారాయి. ఈ సంస్థలు ఇతర భాషలతోపాటు పాన్‌ఇండియా మార్కెట్‌లోకి ప్రవేశం




చాయి.. తాజాగా సూర్యదేవర నాగవంశీ రక్షాబంధన్ సందర్భంగా తమ సంస్థ నుంచి ఒక ప్రత్యేక చిత్రాన్ని ప్రకటించారు. చినబాబు కుమార్తె, నాగవంశీ సోదరి హారిక సూర్యదేవర ఈకొత్త చిత్రం ప్రొడక్షన్ నెం18లో నిర్మాతగా పరిచయం అవనుండటం విశేషం. నాగవంశీ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని సాయిసౌజన్య, హారిక సూర్యదేవర నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి మ్యాడ్ అనే టైటిల్‌ను ఖరారుచేశారు.నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ శ్రీ గౌరీ ప్రియారెడ్డి, అననతిక సునీల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఈచిత్రంలో నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




న్యూ ఫొటోషూట్: జాన్వీకపూర్

# 'మన్ను బాయ్' రిలీజ్ డేట్



అద్భుతమైన ప్రాజెక్టులను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అభిషేక్ పిక్చర్స్ అభిషేక్ నామా, వెరీ టాలెంటెడ్ ఆదిత్య గంగసానిని హీరోగా పరిచయం చేస్తూ కొత్త చిత్రాన్ని ప్రకటిం చారు. ప్రణయ్ మైకల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుంది. దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు ఈచిత్రానికి మన్ను బాయ్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. గురువారం సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. మాస్ అవతార్‌లో ఆదిత్య గంగసాని కన్పిం చారు. ఆదిత్య డ్రమ్స్ కొడుతూ కన్పించారు. ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంటోంది. ఈచిత్రానికి యంగ్ టాలెంట్ టీం పనిచేస్తోంది.అబే సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 8న ఈచిత్రం రాబోతోంది.

# కేథరిన్ థెరిసా, సందీప్ మాధవ్ జంటగా



జార్జిరెడ్డి, వంగవీటి వంటి వరుస విజయాలతో దూసుకెళ్తున్న వెర్సటైల్ యాక్టర్ సందీప్ మాధవ్ మరొక డిఫరెంట్ చిత్రంతో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఇద్దరమ్మాయి లతో, సరైనోడు, రీసెంట్‌గా వాల్తేరు వీరయ్య వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన గ్లామరస్ బ్యూటీ కేథరిన్ థెరిసా ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ మహా విష్ణువు మూవీస్ , పల్లి పైడ య్య ఫిలిమ్స్ పతాకాలపై సోమ విజయ్ ప్రకాష్ నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకుడు అశోక్ తేజ దర్శకత్వంలో దావులూరి జగదీష్, పల్లి కేశవరావు సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 చిత్రం ఫస్ట్‌షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. నిర్మాతల్లో ఒకరైన దావులూరి జగదీష్ మాట్లాడుతూ, కేథరిన్, సందీప్ మాధవ్ కాంబినేషన్‌లో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రాబోతోందన్నారు. పవర్‌ఫుల్ పోలీసు క్యారెక్టర్‌లో సందీప్ మాధవ్ నటిస్తున్నాడని అన్నారు. చివరి షెడ్యూల్‌ను సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభించి కంటిన్యూగా జరపాలని ప్లాన్ చేశామన్నారు. టైటిల్‌ను సెప్టెంబర్ 6న ప్రకటించనున్నామని అన్నారు. అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులు థ్రిల్ ఫీలయ్యేలా రూపొందిస్తున్నామని తెలిపారు.

# విశ్వక్‌సేన్ యాంకర్‌గా..



ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' సరికొత్త కంటెంట్‌తో రాబోతున్నామని పేర్కొంది.. రియాలిటీ షో ఫ్యామిలీ ధమాకా..ను ప్రేక్షకులకు అందించనుంది.. సెప్టెంబర్ 8నుంచి ఈ షో స్ట్రీమింగ్ కానుంది..ప్రేక్షకుల్లో ఉత్తేజాన్ని పెంచేలా భావోద్వేగాలు, సవాళ్ల కలయికతో ఉండ బోతోందని పేర్కొన్నారు. కుటుంబాల మధ్య అనుబంధాలను తెలియజేసేలా ఉండేఈ షోకు ప్రముఖ యువ హీరో విశ్వక్‌సేన్ హోస్ట్‌గా కన్పించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఫ్రిమాంటిల్ ఇండియా నిర్మిస్తోంది. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఆహా ఫ్యామిలీ ధమాకాతో నేను హోస్ట్‌గా మారటం మర్చిపోలేని అనుభూతి అన్నారు. ఎంతో థ్రిల్లింగ్‌గా ఉందన్నారు. ఈ షో ద్వారా ఎన్నో కుటుంబాలను కలిశానని, చాలా ఆనందంగా ఉందనానరు. కార్యక్రమంలో సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, నాన్‌సబ్‌స్క్రిప్షన్ రెవెన్యూ బిజినెస్, కంటెండ్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని, ఫ్రిమాంటల్ ఇండియా ఎండి ఆరాధనా బోలా తదితరులు మాట్లాడారు.





## జీబ్రా.. డబ్బింగ్ పనులు



టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా... పద్మజ ఫిలింస్ ప్రై.లి , ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్‌రెడ్డి బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్, జెన్నిఫర్ పిసినాటో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా హీరో సత్యదేవ్ జీబ్రా డబ్బింగ్ స్టార్ట్‌చేశారు. ఈసందర్భంగా స్టూడియో నుంచి డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ఇదివరక ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్థ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందుతోంది.. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది.

## గడ్డమే అవకాశాలు తెచ్చిపెట్టింది...




బుల్లితెరపై, బిగ్‌స్క్రీన్‌పై నవ్వుల జల్లు కురిపిస్తూనే ఉన్న నటుడు జబర్దస్త్ నవీన్.. గడ్డ నవీన్, నవీన్ ఇటి, జూనియర్ రాఘవేంద్రరావు, ఇలా ఎన్నో పేర్లతో పాపులర్ అయ్యారు. వరుస సినిమాలతో, విభిన్న పాత్రలతో బిజీగా ఉన్నారు. 25 ఇయర్స్ ఇండస్ట్రీ జబర్దస్త్ గడ్డం నవీన్ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో మాట్లా డారు. ఇది 47వ పుట్టినరోజు.. సినీ ఇండస్ట్రీకి 1995లో ఎంట్రీ ఇచ్చాను. అప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు చూశాను..ఈ ఏడాది చాలా సంతృప్తికరమైన జర్నీ సాగుతోంది.. మళ్లీ జబర్దస్త్‌లోకి వచ్చే అవకాశం వచ్చింది.. అమెరికా వెళ్లా లనే చిరకాల కోరిక. వెంకట్ దుగ్గిరెడ్డి, దర్గా నాగిరెడ్డి సహకారంతో అమెరికా వెళ్లాను. రామ్‌చరణ్, శంకర్, దిల్‌రాజు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న గేమ్ చేంజర్ చిత్రంలో మంచి అవకాశం దక్కింది.. దీంతోపాటు 10 సినిమాలు పూర్తి అయినవి ఉన్నాయి. వాటిలో విక్టరీ వెంకటేష్ సైంధవ్ సినిమా.. సందీప్ కిషన్ సినిమా చేస్తున్నారు. మా పెద్దబాబుకి డిగ్రీలో గోల్డ్‌మెడల్ సాధించటం ఆనందంగా ఉంది.. అందుకే ఈ ఏడాది పుట్టినరోజుని సంతృప్తికరంగా జరుపుకుంటున్నాను. నన్ను ఎవరికి వచ్చినట్టు వాళ్లు పిలుస్తారు. మొదట్లో నవీన్ అని, జబర్దస్త్ కి వచ్చాక జబర్దస్త్ నవీన్ అని గడ్డం ఉన్నపుడు గడ్డం నవీన్ అని పిలిచేశారు. నాకు జబర్దస్త్ లైఫ్ ఇచ్చింది కాబట్టి జబర్దస్త్ గడ్డం నవీన్ అని పిలిస్తే చాలా హ్యాపీగా ఫీల్ అవుతాను. గడ్డం నాకు డబుల్ ప్లస్ అయ్యింది.పరిస్థితులు బాగాలేనపుడు అనుకోకుండా పెంచాను. కానీ అదే అవకాశాలు తెచ్చిపెట్టింది.. గడ్డం నవీన్ అంటేనే గుర్తుపడుతున్నారు. విదేశాల్లో కూడ మన తెలుగువారు ఆదరిస్తున్నారు. మరిన్ని అవకాశాలు ,నటుడిగా మంచి పేరు రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. మా తల్లిదండ్రులు కృష్ణ, సక్కుబాయి.. మాది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారు. అయినా ఆర్థిక కష్టాలు మా కుటుబాన్ని వెంటాడేవి.. చదువు కుంటూనే మెకానిక్ షాపు, బట్టల షాపు, చిరు వ్యాపారాలు చేశాను. ఒకానొక సమయంలో ఆఫీస్ బాయ్‌గా కూడ పనిచేశాను. ఆక్రమంలో 1995 నుంచి సినీ అవకాశాలు కోసం ప్రయత్నం చేశాను. అపుడే పెళ్లిచేసుకున్నాను. నా భార్య పేరు బాబితా.. ఇద్దరు కొడుకులు పవన్ దినేష్, అక్షయ్ కుమార్, ఫ్యామిలీతో హ్యాపీగా ఉన్నాను. నా తల్లిదండ్రులు నటుడుగా నేను ఎదగాలని కోరుకున్నారు. కానీ వాళ్ల లేరు. అదే నాకు పెద్ద బాధ కలుగుతుంది. తమ్ముడు కిషోర్ చెల్లి రాణి ఉన్నారు. పుట్టింది పెరిగింది సికింద్రాబాద్ బాలంరాయ్‌లోనే..

# అశోక్ గల్లాకు జోడీగా మిస్ ఇండియా మానస వారణాసి

హీరో చిత్రంతో గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన రెండో సినిమా అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు. అశోక్ గల్లా 2 చిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్ నంబర్1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్)' సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కె.సాగర్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఈచిత్రం లో అశోక్ గల్లాకు జోడీగా మిస్ ఇండియా 2020 మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది.. గురువారం ఫస్ట్‌లుక్ పోస్టర్ ద్వారా ఆమెను సత్యభామగా పరిచయం చేశారు. ట్రెడిషినల్ గెటప్‌లో హాఫ్ శారీలో ఆమె అందంగా కన్పిస్తోం ది.. ఫ్లజెంట్ స్టైల్ ఆమె పాత్రకు మరింత ఎలిగెన్స్‌ని జోడిస్తోంది. అశోక్ గల్లా పుట్టిన రోజు సందర్భంగా ఆయన పాత్రను పరిచయంచేస్తూ గతంలో మేకర్స్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేశారు. అశోక్ గల్లాని యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.. ఈచిత్రంలో అశోక్‌గల్లా రగ్గడ్, మాస్ లుక్‌లో కన్పించ నున్నారు. భీమ్స్ సిసి రోలియో సంగీతం అందిస్తు న్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ జరుగుతోంది.



# సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్



ఎట్టకేలకు ఎన్నో రోజులుగా అభిమానులు,ప్రేక్షకులు ఎదురుచూసిన సమయం వచ్చేసింది.. వారి నిరీక్షణకు తెర పడింది.గురువారం షారూఖ్‌ఖాన్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ మూవీ జవాన్ ట్రైలర్ విడుదలైంది.. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూఖ్ నటిం చిన చిత్రం జవాన్.. అట్లీ దర్శకుడు.. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటించింది. విజయ్ సేతుపతి ప్రతినాయ కుడిగా కన్పించనున్నారు. గురువారం నయనతార ఇన్‌స్టాగ్రామ్‌లోకి అడుగుపెట్టారు. ఇది ఆమె అభిమా నులకు ఎంతో ఆనందకరమైన విషయం. అయితే ఆమె ముందుగా అందులో జవాన్ ట్రైలర్‌ను పోస్ట్‌చేయటం అందరికి రెట్టింపుసంతోషాన్ని ఇచ్చింది.శుక్రవారం నుంచి ఈసినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 7న ఈచిత్రం హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో ఈచిత్రాన్ని గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## 'ఖుషి'తో హిట్ కొట్టబోతున్నాం



తన కొత్త సినిమా ఖుషి ప్రచారంలో భాగంగా నేషనల్ వైడ్ అభిమానులతో క్యూ అండ్ ఏ నిర్వహించారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ,, యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ క్యూ అండన ఏ లైవ్ స్ట్రీమ్ అయ్యింది.. ఫ్యాన్స్‌తో ఈ ఇంటరాక్షన్‌లో ఖుషి హైలెట్స్‌తో పాటు పర్సనల్ లైఫ్‌లో తన అభిప్రాయాలు , జీవితాన్ని తాను చూసే పర్స్పెక్టివ్ గురించి వివరించారు. ఈ లైవ్ ఇంటర్వ్యూలో ఖుషి హీరోయిన్ సమంత, డైరెక్టర్ శివ నిర్వాణ, ప్రొడ్యూసర్ రవిశంకర్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహాబ్ ఖుషి జర్నీ గురించి మాట్లాడారు. ఈసినిమాలో నటించటాన్ని ఎంజాయ్ చేశామని, ఈసిని మాకు సమంత, శివ నిర్వాణ వంటి మంచి టీం దొరికిందన్నారు. వీళ్లంతా ఎవరి పనివాళ్లు కరెక్టుగా చేస్తారన్నారు. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో లవర్‌బాయ్‌గా నటించానని, ఆ తర్వాత మ్యారీడ్ బాయ్‌గా కన్పిస్తానని అన్నారు. నేను ఇప్పటి వరకు హజ్బెండ్ క్యారరెక్టర్ చేయలేదన్నారు. ఫుల్ ఫన్ అండ్ డ్రామాతో సాగే సినిమా అన్నారు. ఎమోషన్, రొమాన్స్, యాక్షన్ కంటే ఫన్‌ను ఎక్కువగా ఎంజాయ్ చేశానని అన్నారు. టైటిల్ సాంగ్ వినగానే బాగా నచ్చిందని, ఆ పాట ముందు మోషన్ పోస్టర్‌కు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అనుకున్నామని ఇంప్రెసివ్‌గా ఉండ టంతో సామ్, శివ నేను కలిసి హేషమ్‌తో మాట్లాడి దాన్ని ఫుల్‌సాంగ్ చేశామన్నారు. సమంత తెలివైన అమ్మాయి అని, శివ,నేను మూవీ గురించి డిస్కస్ చేసేటపుడు ఆమె మంచి ఐడియాస్ చెప్పేదన ఇఅన్నారు. నాకు మంచి ఫ్యాన్స్ ఉన్నారని, లైగర్ ఫ్లాప్ అయినపుడు నెక్స్ మూవీ హిట్ కొట్టాలి అన్నా... అంటూ అనేవారని అన్నారు. వాళ్ల ముఖాల్లో సంతోషం చూసేందుకు ఖుషితో హిట్ కొట్టబోతున్నామని అన్నారు. డ్రీమ్ క్యారెక్టర్లు అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవని, ఇపుడు చేసిన ఖుషి, తర్వాత చేస్తున్న వీడీ12, వీడీ 13 సినిమాలకు సూపర్బ్ స్క్రిప్టులు ఉన్నాయన్నారు. అలాంటి స్క్రిప్టుల్లో నటిస్తానని ఊహించలేదన్నారు

# 'సగిలేటి కథ'



రవి మహాధాస్యం, విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం 'సగిలేటి కథ',. రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వం వహించారు. హీరో నవదీప్ సి-స్పేస్ సమర్పణలో షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్, అశోక్ ఆర్ట్స్ బ్యానర్‌లో దేవీ ప్రసాద్ బలివాడ, అశోక్ మిట్లపల్లి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ప్రేక్షకుల నుంచి అశేషమైన ఆదరణ పొందటంతో విడుదలైన సాంగ్స్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. ఈసినిమాలోని అట్టా ఎట్టాగా రెండో లిరికల్ సాంగ్‌ను మ్యూజిక్ డైరెక్టర్ రథన్ డిజిటల్ లాంచ్ చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# 'ది ఫ్రీలాన్సర్'



ఎక్స్‌ట్రాక్షన్ మిషన్‌లో ఓ వ్యక్తి , యుద్ధచాయలతో ఉన్న సిరియాలో బందీగా ఓ యువతి, మృత్యు లోకం నుంచి ఆమెఎలా తప్పించుకుంది? ఈ ఏడాది అతి పెద్ద ఎక్స్‌ట్రాక్షన్ సిరీస్ ' ది ఫ్రీలాన్సర్' ను విడు దల చేసేందుకు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సిద్ధమైంది.. ఈసిరీస్ శిరీష్ తొరట్ రచించిన ఎ టికెట్ టు సిరియా పుస్తకం ఆధారంగా బాప్ దులియా దర్శకత్వంలో రూపుదిద్దుకుంది.. ఫ్రైడే స్టోరీ టెల్లర్స్ దీన్ని నిర్మించింది. క్రియేటర్, షో రన్నర్నీ రజ్ పాండే. 2023 సెప్టెంబర్ 1న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానున్న ' ది ఫ్రీలాన్సర్'లో ప్రముఖ నటుడ మోహిత్ రైనా, పాతతరం నటుడు అనుపమ్‌ఖేర్‌తోపాటు కశ్మీరా పర్దేశి నటించారు..

# ఆత్మ విశ్వాసం, శ్రమించగలిగే తత్వంతో..



ధనవంతుల కుటుంబంలో పుట్టారామె. కోరుకున్న సంతోషాలెన్నో చేశారు. కానీ, అవి శాశ్వితం కాదని చెప్పేందుకు.. కాలం ఆమెకు పాఠాలెన్నో నేర్పింది. తిరిగి జీవితాన్ని సున్నా నుంచి మొదలుపెట్టాల్సి వచ్చినప్పుడు వంటనే ఉపాధిగా మార్చుకున్నారామె. అందులో నైపుణ్యం సాధించి తాజాగా కార్గిల్ 'విజయ్‌దివస్' కార్యక్రమంలో స్వచ్ఛందంగా అతిథులకు అద్భుత రుచులను వండి వడ్డించి వార్తల్లో నిలిచారు. ఆమే గోవాకు చెందిన చెఫ్ సరిత చవాన్..

'విజేత వెనుక ఉండేది అదృష్టమో, మంత్రదండమో కాదు.

ఆత్మ విశ్వాసం, శ్రమించగలిగే తత్వం. అదే మనకు అవకాశాల్ని అందిస్తుంది. గెలుపు తీరాలకు చేర్చుతుంది అంటారు గోవాకు చెందిన చెఫ్ సరిత చవాన్. ఇది ఆమెను నిలబెట్టడమే కాదు.. ఉద్దాత్తమైన ఆశయాలతో ముందడుగువేసేలా చేస్తుంది. అలా ఏటా జరిగిన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి హాజరయే అమరజవానుల కుటుంబాలకు పేస్ట్రీల నుంచి పాన్ పిజ్జా, డాల్గోనా కాఫీ, ఫిర్నీ వరకూ ఎన్నో అద్భుతమైన వంటకాల రుచి చూపిస్తున్నారు సరిత. స్వచ్ఛందంగా ఈ సేవ చేసే అవకాశం ఆమెకు అంత సులువుగా ఏమీ దక్కలేదు. సరితది మహారాష్ట్రలోని కొల్హాపూర్, ధనవంతుల కుటుంబం. తనకంటే పద్దెనిమిదేళ్లు పెద్దవాడైన అజిత్‌తో ఆమెకు ఇరవయ్యో ఏట పెళ్లయ్యింది. గోవాలో కాపురం పెట్టారు. ఆ తర్వాత భర్త ప్రోత్సాహంతో ఇంగ్లిష్ మాట్లాడటం నేర్చుకున్నారు. దేశవిదేశాల వంటకాలెన్నో వండటం అలవాటు చేసుకున్నారు. అయితే ఇదే భవిష్యత్తులో జీవనాధారం అవుతుందని మాత్రం ఎప్పుడూ ఊహించలేదంటారామె. కొన్నాళ్లకు అజిత్ అనారోగ్యంతో మంచం పట్టడంతో కుటుంబాన్ని నడిపే బాధ్యత సరిత తీసుకున్నారు. ఇందుకు భర్త సరదాగా నేర్పిన వంటనే ఉపాధిగా ఎంచుకున్నారు. మసాలా పేస్టులు తయారు చేసి.. గోవాలోని మార్గోవ్, పంజిమ్, వాస్కోలో ఇంటింటికీ తిరిగి విక్రయించేవారు. అది చూసి ఇరువైపుల కుటుంబాల వారూ సాయం చేస్తామన్నా సరిత మాత్రం తన కాళ్లపై తాను నిలబడాలనుకున్నారు. అంతలో దురదృష్టవశాత్తూ ఆమె భర్త మరణించారు. ఆ దుఃఖాన్ని కొన్నాళ్లకు దిగమింగి జీవితాన్ని మళ్లీ మొదలుపెట్టారు. ఓ టిఫిన్ సెంటర్‌ని ఏర్పాటు చేశారు. దానికి మంచి పేరొచ్చింది. కార్పొరేట్ ఆర్డర్లు వరుసకట్టాయి. అది మొదలు ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఫైవ్‌స్టార్ హోటల్లలో వంటలు చేసే స్థాయికి చేరుకున్నారు సరిత. కోట్ల రూపాయల టర్నోవర్‌తో క్యాటరింగ్ కంపెనీ నడుపుతున్నారు.

**అక్కడికి వెళ్లాకే....** జీవితంలో ఎన్ని సాధించినా.. ఇంకా ఏదో చేయాలనే ఉంటుంది. అయితే, ఈ ప్రయాణంలో కొన్ని పనులు మనసుకి సంతోషాన్నిస్తాయి. అలాంటిదే కార్గిల్ విజయోత్సవానికీ, అమరవీరుల శౌర్యాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవడానికి ఏటా నిర్వహించే 'విజయ్ దివస్' కార్యక్రమ అతిథులకు వండి పెట్టడం అంటారామె. 'ఓసారి వ్యక్తిగత పని మీద కార్గిల్‌కి వెళ్లా. అక్కడి యుద్ధ స్మారకాన్ని చూసినప్పుడు నా కళ్లు చెమర్చాయి. వారి గుర్తుగా నిర్వహించే రోజున జవాన్ల కుటుంబాలకు రుచికరంగా వండి పెట్టి వారు సంతోషిస్తే చూడాలనుకున్నా. ఆర్మీ అధికారులను కలిసి వంట చేసే అవకాశం ఇవ్వమని అడిగా. మొదట ఒప్పుకోలేదు. కానీ, నా పనితీరు, ప్రయత్నం చూసి మొదట చిన్న చిన్న ఈవెంట్లకు పిలిచారు. అవి వారిని మెప్పించడంతో గతేడాది ఈ అవకాశం అందుకున్నా. ఇందుకు తగిన పారితోషికం చెల్లిస్తామన్నా. నేను తీసుకోలేదు. మా నాన్న దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. నేను ప్రత్యక్షంగా ఇందులో పాల్గొనలేకపోయినా ఈ కార్యక్రమం ద్వారా సేవలందించడం గౌరవంగా భావిస్తున్నా అవకాశమున్నంత వరకూ దీన్ని కొనసాగిస్తా' అంటారు సరిత. ❑

# ఉదయాన్నే ఫోన్ చూస్తున్నారా..



ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకూ కూడా అందరి పనులూ ఫోనులతోనే. అయితే, ఈ వాడకం మితిమీరితే ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదంటున్నారు నిపుణులు.

ఒత్తిడి పెంచవచ్చు: ఉదయం పూట తమ ఫోన్‌లో నోటిఫికేషన్‌లు, ఈ–మెయిన్‌లు, సోషల్ మీడియా అప్‌డేట్‌లలో వచ్చే సందేశాల వల్ల అనవసర ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. మీ మనసులో ప్రతికూలతలు పెరిగి రోజంతా ఆ ప్రభావం కనిపించొచ్చు.

2. మానసిక ఆరోగ్యంపై : పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి శోధిస్తూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యనాలు చెప్తున్నాయి. కంటి ఆరోగ్యమూ దెబ్బ తింటుంది.

3. నిద్రలేమి: మంచి ఆరోగ్యానికి చక్కటి నిద్ర అవసరం. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే నిద్ర కరవవుతుంది. మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. ❑

# కాజు కులశ్



కావలసినవి : జీడిపప్పు–2 కప్పులు, పంచదార– కప్పు కుంకుమ పువ్వు–కొద్దిగా, నెయ్యి–అరకప్పు. స


తయారీ : జీడిపప్పును గ్రైండ్ చేసి పక్కన ఉంచుకోవాలి. కొన్ని నీళ్లు పోసి పంచదారను తీగ పాకం పట్టాలి. అందులో జీడిపప్పు పొడి వేసికలియతిప్పుతూ సన్న సెగ మీద గట్టిపడేలా చేసి, చివర్లో కుంకుమ పువ్వు వేయాలి. స్టవ్వు కట్టేసి చల్లారాక మిశ్రమం మరింత మృదువుగా అయ్యేట్లు కలపాలి. చిన్న ఉండలుగా చేసి, ఒక్కో దాన్నీ కలశంలా చేయాలి. పిండి ఎండినట్లయితే కొద్దిగా నెయ్యి జోడించవచ్చు. కలశం మధ్యలో బాదం పప్పు, పిస్తాలు అలంకరిస్తే రుచితో పాటు అద్వితీయమైన అందం వస్తుంది. పూజలు, వేడుకల్లాంటి సందర్భాల్లో ఈ కలశాకృతి మిఠాయి ప్రత్యేకంగా ఉంటుంది.

# శక్తిని పెంచే విటమిన్ 'డి'



మన సంపూర్ణ ఆరోగ్యానికి, ఇమ్యూనిటీని మెరుగుపరచుకోవడానికి మన తీసుకునే ఆహారం కీలకం అన్న విషయం తెలిసిందే. ప్రత్యేకించి–రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ 'డి' పాత్ర ఎంత కీలకమైనదో తెలిసిందే. ఈ క్రమంలో విటమిన్ 'డి' లోపం లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఏయే ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలి? తెలుసుకుందాం..

**పాలు, పెరుగు...** ఆవు పాలలో విటమిన్ 'డి' అధికంగా ఉంటుంది. రోజుకు ఒక గ్లాసు వెన్నతో కూడిన ఆవుపాలు తాగడం వల్ల రోజులో కావాల్సిన మొత్తంలో 20శాతం దాకా ఈ విటమిన్‌కు శరీరానికి అందించవచ్చు. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం కూడా ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పెరుగులో కూడా ప్రొటీన్లతోపాటు 'డి' విటమిన్ ఎక్కువగా ఉంటుంది. అయితే బయట దొరికే పెరుగులో చాలావరకు ఫ్లేవర్స్ కలుపుతుంటారు కాబట్టి అందులో చక్కెర



పెరుగు తోడేసుకొని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**పుట్టగొడుగులు....** పుట్టగొడుగులు ఎండలోనే పెరుగుతాయి కాబట్టి వీటిలో విటమిన్ 'డి' స్థాయిలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీంతోపాటు బి1, బి2, బి5, కాపర్. వంటి పోషకాలు కూడా పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి. అయితే పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి. అయితే పుట్టగొడుగుల్లోనూ బటన్ మష్రూమ్స్, స్ట్రా మష్రూమ్స్.. ఇలా వివిధ రకాలుంటాయి. కాబట్టి ఆయా రకాలను బట్టి విటమిన్ 'డి' స్థాయిలు మారుతూ ఉంటాయి.



**పావుగంట ఎండలో...** సూర్యరశ్మి నుంచి మన శరీరానికి అధిక మొత్తంలో విటమిన్ 'డి' అందుతుంది. ఇది శరీరం క్యాల్షియంను గ్రహించడంలో సహకరిస్తుంది. తద్వారా ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే 'డి' విటమిన్ నాడులు, కండరాల ఆరోగ్యానికి అవసరం. అంతేకాదు.. రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ దీనికిదే సాటి! కాబట్టి ప్రత్యేకించి ఈ కాలంలో కనీసం ఎండ వచ్చినప్పుడైనా సరే రోజూ ఉదయాన్నే లేలేత సూర్యకాంతిలో కనీసం పదిహేను నిమిషాలైనా నిలబడమని నిపుణులు సలహా!

**ఇవి కూడా ....**

- కమలాఫలంలో విటమిన్ సి, డిలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇమ్యూనిటీని పెంచడానికి దోహదం చేస్తాయి. కాబట్టి ఉదయాన్నే ఓ గ్లాసు కమలాఫలం జ్యూస్‌ని అల్పాహారంగా తీసుకుంటే రోజంతా ఉత్సాహంగా ఉండచ్చు. అయితే అది కూడా ఇంట్లోనే తయారుచేసుకోవాలన్న విషయం మర్చిపోకండి.
- విటమిన్ 'డి' అధికంగా లభించే పదార్థాల్లో ఓట్స్ కూడా ఒకటి. అలాగే ఇందులోని అత్యవసర ఖనిజాలు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఆరోగ్యానికి, చక్కటి శరీరాకృతికి చాలా అవసరం.
- విటమిన్ 'డి'తో పాటు ప్రొటీన్లు కూడా గుడ్డులోని పచ్చసొనలో పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇందులో కొవ్వులు కూడా ఎక్కువగానే ఉంటాయి. అయితే రోజుకు ఒక పచ్చసొన కంటే ఎక్కువ తీసుకోవద్దని సూచిస్తున్నారు నిపుణులు. కావాలంటే ఇందులో రుచి కోసం కొన్ని కాయగూర ముక్కల్ని కలుపుకొని ఆమ్లెట్‌లాగా వేసుకొని లాగించేయచ్చు.
- చేపల్లోనూ విటమిన్ 'డి' స్థాయిలు ఎక్కువే. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, ఫాస్ఫరస్.. వంటి పోషకాలు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయి. ❑

# వాటితో ఆడనివ్వండి..

పిల్లలకు కుక్కపిల్ల లంటే ఇష్టం. దాంతో ఆడు కోవాల నుకుం టారు. సమయం వృథా అని కోప్పడు తుంది తల్లి. కానీ పిల్లలకు చిన్నప్పటి నుంచి వారికి నచ్చిన పెంపుడు జంతువులను సంరక్షించడం నేర్పిస్తే, వారిలో మంచి లక్షణాలు పెరుగుతూయంటున్నారు మానసిక నిపుణులు. అంతేకాదు, ఇతరులకు అవసరమైనప్పుడు చేయూతనందించే గుణం అలవడుతుందని చెబుతున్నారు. చిన్నారుల్లో పెంపుడు జంతువులంటే ఇష్టపడనివారుండరు. వారికి నచ్చినట్లుగా బాల్యం నుంచి వారితోపాటే పెరిగేలా పిల్లల వయసుకు తగినట్లుగా ఏదైనా పెంపుడు జంతువును కానుకగా అందించాలి. దాంతో రోజూ పిల్లలు కలిసి ఆడుకునేలా చూడాలి. దాని బాగోగులను వారికి అప్పగించాలి. ఇవన్నీ వారిలో జంతుప్రేమ పెరిగేలా చేయడంవతోపాటు వాటి పట్ల బాధ్యతగా ఉండటమూ నేర్చుకుంటారు. అదే ప్రేమించే గుణం వారిలో పెరిగి పెద్దదై, ఇతరులను ప్రేమి స్తారు. దాంతో కలిసి ఆడుకున్నప్పుడల్లా మానసిక ఉత్సాహాన్ని పొంది ఒత్తిడికి దూరమవు తారు. ఇవన్నీ వారికి ఒక రకమైన వ్యాయామంగా మారుతాయి.



**జాగ్రత్తలు..** ఎంత వరకు పెంపుడు జంతువుతో కలిసి ఆడుకోవాలనే హద్దులు చిన్నప్పటి నుంచే వారికి నేర్పాలి. మంచం, సోఫాపైకి వాటిని తీసుకోవద్దని ముందే చెప్పాలి. దానివల్ల కలిగే అనారోగ్యాలపై చిన్నారులకు అవగాహన కలిగించాలి. క్రమశిక్షణగా వాటిని పెంచడంలో మెలకువలను నేర్పాలి. వాటికి ప్రత్యేకంగా బెడ్, ఫుడ్ తీసుకునే ప్రాంతం వంటి సౌకర్యాలను చూపించాలి. అలాగే ఆహారం అందించడంతోపాటు వాటి శుభ్రత విషయంలోనూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను చిన్నారులకు చెబితే చాలు. తమకిష్టమైన పెట్‌కు స్నానం చేయించడం, వాకింగ్‌కు తీసుకెళ్లడం వంటివన్నీ నేర్పిస్తే, దాన్నుంచి క్రమశిక్షణను నేర్చుకుంటారు. స్కూల్ నుంచి వచ్చేసరికి తమ కోసం ఒక పెంపుడు జంతువు ఇంట్లో ఎదురు ఊస్తుందనే భావనే వారిలో సంతోషాన్ని నింపుతుంది. హోంవర్క్ పూర్తి చేస్తే దాంతో కలిసి ఆడుకోవచ్చుంటే చాలు. ఉత్సామంగా పూర్తిచేయడానికి సిద్ధపడతారు. ఇలా పిల్లల్లో ఎన్నో మంచి లక్షణాల్ని పెంపొందుతాయి. ❑

## చెలి చిట్కా

పప్పు త్వరగా ఉడకాలంటే అందులో నాలుగైదు చుక్కల ఆవనూనె వేసి చూడండి. వేగంగా ఉడకడంతోపాటు రుచిగానూ ఉంటుంది.



# మతిమరపుతో చింతా?



**చాలా విషయాలు మర్చిపోతున్నారా? అయ్యో మతిమరపు వచ్చేసిందని దిగులు పడుతున్నారా? అయితే ఆ సమస్య ముదరకుండా ఈ చిన్న చిన్న సూత్రాలు పాటించండి.**

- పత్రికల్లో ఇచ్చే పజిల్స్ నింపడం చాలామంది వృథా ప్రయాస అనుకుంటారు. నిజానికవి మెదడుకు మేత. జ్ఞాపక శక్తిని వృద్ధి చేస్తాయి. గజిబిజి లెక్కల్లాంటివీ చేస్తే ఆలోచనలు పదునెక్కి మతిమరుపు రాదు.
- మానసిక ఒత్తిడికి మహత్తర ఔషధం ధ్యానం. రోజూ కనీసం అరగంటయినా చేయండి. ఏరోబిక్ వ్యాయామాలు మెదడును చురుగ్గా ఉంచుతాయని రూఢీగా తేలింది. వేగంగా నడవటం, పరుగెత్తడం, ఈత, నృత్యం లాంటి వాటిలో ఇష్టమైంది ఏదోటి చేయండి.
- పంచదార తగ్గించండి. ఇది మెదడు మీద భారం కలిగిస్తాయని అల్జీమర్స్ మీద జరిపిన అధ్యయనాల్లో తేలింది. డార్క్ చాక్లెట్ మెదడు పనితీరును పెంచుతుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. ఒత్తిడిగా అనిపించినప్పుడు కాస్త డార్క్ చాక్లెట్ తినండి. సహజమేలెమ్మనుకోండి. లేదంటే ఒత్తిడి మరింత పెరుగుతుంది.
- సరకులు నిండుకున్నా, బంధుమిత్రులను పలకరిద్దామనుకుని మర్చిపోవడం లాంటివి జరిగితే మతిమరపు వచ్చిందంటూ బాధపడకండి. అలాంటి విషయాలు కాగితం మీదరాసి కనిపించేలా ఓ చోట ఉంచితే సరి. పొయ్యి మీద పాలు పెట్టి మర్చిపోవడం లాంటివి పెద్ద విషయాలుగా పరిగణించొద్దు. ❑

# మంచి నాయకురాలవుతారా..



నాయకత్వ హోదాలో ఉండే మహిళల శాతమే తక్కువ. ఎంతో కష్టపడి ఆ స్థాయికి చేరుకున్నా... ఎన్నో సవాళ్లు. ఏం చేసినా ఫిర్యాదులొస్తోంటే.. అమ్మాయిని కాబట్టే ఇలా అని ఊరుకోకండి. ఈ అంశాలనూ చెక్ చేసుకోండి.


- ఒక స్థాయికొచ్చాక నిరూపించుకోవాలన్న ఆరాటం సహజమే. అయితే దానిలో పడి మీ కింది వాళ్ల గురించి పట్టించుకోవడం వదిలేస్తున్నారేమో చూసుకోండి. ఏదైనా విజయం సాధిస్తే మీదే అన్నట్టుగా ఉండొద్దు. అందరిదీ అన్న భావన కలిగించండి. తప్పు విషయంలో బాధ్యత వహించండి. ముందుండి నడపాల్సిన వారి లక్షణమది.
- కొత్తగా బృందంలోకి చేరిన వారికి ఉత్సాహం, బిడియం రెండూ ఉంటాయి. వాళ్లు నేర్చుకోవాల్సింది ఎంతో ఉంటుంది. నిజమే! అలాగని ఏదైనా సలహానివ్వబోతే 'నీకు తెలియదు, నువ్వు కొత్త' లాంటివి చెప్పకండి. నెగెటివిటీ ఏర్పడుతుంది. ముందు వినండి. తర్వాత సాధ్యాసాధ్యాలను చర్చిస్తే.. విషయం వాళ్లకే అర్థమవుతుంది.
- లీడర్ స్థాయిలో ఉన్నంత మాత్రాన పని చేయకూడదన్న నిబంధనేమీ లేదు కదా! వారిలో కలిసి మీరూ పనిచేయండి. ఏం చేద్దా? ఈ సమయంలోగా పూర్తవ్వాలంటే మనమేం చేయాలి. అంటూ కలిసిపోండి. చుట్టూ ఉన్నవారిలో మన అన్న భావనని నింపగలుగుతారు.
- పైవాళ్లు ఏదైనా అంటే మిన్న కుండి పోతారు చాలా మంది. అదే కిందివాళ్ల చిన్న తప్పు ఎత్తిచూపినా తట్టుకోలేరు. మీదీ అదే కోవా? అయితే మీరు సరైనా నాయకురాలు కాదన్నట్టే. వాళ్ల చెప్పినదానిలో నిజం ఎంతవరకూ ఉందో మిగతా వారితో మాట్లాడి రూఢీ చేసుకోండి. తప్పుగా అర్థం చేసుకున్నారనిపిస్తే వివరించే ప్రయత్నం చేయండి. నిజమే అయితే మిమ్మల్ని మీరు మార్చుకోండి. అంతేకానీ వారిని వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేయకండి.
- ఆ స్థాయికి చేరడానికి ఎన్నో అడ్డంకుల్ని దాటుకొని ఉంటారు కదా! బోలెడు అనుభవం సంపాదించి ఉంటారు. అది కింది వాళ్లకే పంచండి. మీ తర్వాత కాకుండా మీతో పోటీపడగల నాయకుల్ని తయారు చేయండి. మెంటార్‌గా వ్యవహరిస్తూ వారికి సాయం చేయండి. అసలైన నాయకురాలంటే అర్థమదే.. ఇతరుల్నీ నాయకుల్లా తయారు చేయడం. ❑

# శ్రీకృష్ణావతారం



**శ్రీమహావిష్ణువు అవతారమే శ్రీకృష్ణుడు.**

దేవకీ, వసుదేవుల అష్టమను సంతానంగా జన్మిస్తాడు. దేవకి సోదరుడు అయినటువంటి కంసుడు దేవకికి పుట్టిన వారందరినీ పుట్టగానే చంపేస్తుంటాడు. దానికిగల ముఖ్యకారణం దుష్టుడైన కంశుడు తన తండ్రి, మధురపాలకుడైన ఉగ్రసేన మహారాజుని పదవీచ్యుతుణ్ణి చేసి, చెరసాలపాలు జేశాడు. ఒకరోజు కంసుడు తన సోదరి దేవకిని, ఆమె భర్త వసుదేవుని గృహానికి రథంలో తీసుకెళ్తుండగా హఠాత్తుగా ఒక మెరుపు మెరిసి, ఆకాశవాణి నుండి దేవకికి పుట్టబోయే అష్టమపుత్రుని వల్ల కంశునికి ప్రాణహాని ఉందని హెచ్చరించింది. అది విన్నటువంటి కంశడు అక్కడే దేవకిని సంహరించబోగా, వసుదేవుడు అడ్డుపడి తమకు పుట్టబోయే ప్రతిబిడ్డనూ కంశుడికి ఇస్తానని హామీ ఇవ్వడంతో కంశుడు దేవకిని చంపకుండా ఆగిపోతాడు. అలా సాగుతుండగా దేవకి వరుసగా ఆరుగురు పుత్రులను జన్మనివ్వడంతో ఆరుగురిని కంశుడికి ఇస్తాడు. వారందరినీ కంశుడు వధిస్తాడు. శ్రీమహావిష్ణువు తన మాయద్వారా వారికి పుట్టబోయే ఏడవ సంతానాన్ని వసుదేవుని ఇంకో భార్య అయినటువంటి రోహిణి గర్భంలోకి ప్రవేశింపజేస్తాడు. ఇలా ఉండగా కొన్ని రోజులకు దేవకి అష్టమ సంతానానికి జన్మనిస్తుంది. ఆయనే శ్రీకృష్ణుడు. అప్పుడు వసుదేవుడు శ్రీకృష్ణుడిని ఒక బుట్టలో పెట్టి తలపై పెట్టుకుని మోసుకుంటూ యమునానదిని దాటి, గోకులగృహంలో ఉన్న నందునికి ఇచ్చి, నందునికి అప్పుడే జన్మించిన ఆడశిశువుని తీసుకొని చెరసాలకు తిరుగు ప్రయాణమయ్యాడు. దేవకికి అష్టమసంతానం కల్గినవార్తను విన్న కంసుడు ఆ బిడ్డను కూడా సంహరించాలని ఆ పసిపాపను ఖడ్గంతో ఖండించేందుకు కత్తి పైకి ఎగురవేస్తాడు. అప్పుడు ఆ పసిపాప నవ్వి నిన్ను సంహరించే వాడు క్షేమంగా గోకులంలో ఉన్నాడని చెప్పి అదృశ్యమవుతుంది. ఆ అష్టమశిశుడే శ్రీమహావిష్ణువు అవతారమయినటు వంటి శ్రీకృష్ణుడు. తాను మేనమామ కంసుడిని హతమార్చి, ఉగ్రసేనుడ్ని సింహాసనాధిష్టుడిని చేసి, తన తల్లిదండ్రులను బంధ విముక్తులను చేసేందుకే కష్ణావతారం ఎత్తాడు. శ్రీకృష్ణుడు ప్రేమా స్వరూపుడు. శ్రీకృష్ణుడంటే గోపికలందరికీ ఎంతో ఇష్టం. అప్పుడప్పుడు చిన్నికృష్ణుడు తన చలిపిచేష్టలతో గోపికలను కాస్త ఇబ్బంది పెట్టినప్పటికీ శ్రీకృష్ణుడు రాకకోసం గోపికలు క్షణక్షణం ఎదురుచూస్తుండే వారు. ఆయన ఆగడాలపై యశోదమ్మకు ఫిర్యాదు చేసినప్పటికీ, తల్లి శ్రీకృష్ణుడిని మందలించబోతే వారే మళ్లీ అడ్డుకునేవారు. అయితే గోపికలంతా అపర సౌభాగ్య శాలినులు. మహా సాధన ఫలస్వరూపంగా భగవంతునికి సేవ చేసేందు కుగాను గోపికల రూపంలో అవతరించారు. ప్రేమరసమయుడైన శ్రీకృష్ణుడు గోపికల ఆనందం కోసం వెన్నను దొంగిలించినా, స్నానాలు ఆచరిస్తుండగా వస్త్రాలు అపహరించుకుపోయినా ఆయన లీలలు దివ్యరాసలీలుగానే చెప్పుకోవచ్చు. అయితే ఇలాంటి గోపికలలో కొంతమంది గత జన్మల్లోని దేవకన్యలున్నారు. మరికొందరు గొప్ప తపస్సు చేసినటువంటి ఋషులు కూడా ఉన్నారు. వీరంతా కూడా భగవంతుని సేవకోసం జన్మించినవారే. ❑



ఆధ్యాత్మికం

## తొలిమ్యాచ్‌లోనే కెప్టెన్సీ దూకుడు చూపిన మిచెల్‌మార్ష్

**డర్బన్:** ఆస్ట్రేలియా కెప్టెన్‌గా మిచెల్‌మార్ష్ తొలిమ్యాచ్‌లోనే అద్భుత ప్రదర్శనచేసాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న ఆసీస్‌జట్టు మూడు టి20లు ఐదు వన్డేలు ఆడుతుంది. టి20లకు కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్‌మిచెల్‌మార్ష్‌ను ఆసీస్‌మేనేజ్‌మెంట్ ఎంపికచేసింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ జరగనునండటంతో కొత్తకెప్టెన్‌కోసం అన్వేషిస్తున్న ఆసీస్ దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కోసం మార్ష్‌కు కెప్టెన్సీ కట్టబెట్టింది. తొలి టి20లో మార్ష్ సారథ్యంలోని ఆసీస్‌జట్టు అదరగొట్టేప్రదర్శనచేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన పర్యాటక



జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి ఏకంగా 226 పరుగులుచేసింది. తొలి ఓవర్‌లో మూడో బంతికే ట్రావిస్‌హెడ్ ఔట్ అయినా ఆసీస్ దూకుడు చూపించింది. మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన మిచెల్ 49 బంతుల్లో 92 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫినిషర్ టిమ్ డేవిడ్ 28 బంతుల్లోనే 64 పరుగులు బాదేసాడు. మాథ్యూషార్ట్ 11 బంతుల్లో 20, ఆరోన్ హార్డీ 14 బంతుల్లో 23 పరుగులుచేయడంతో ఆసీస్ భారీస్కోరు సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 15.3 ఓవర్లలో 115 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్ రీజా హెండ్రిక్స్ 43 బంతుల్లో 56 పరుగులతో అర్ధసెంచరీచేస్తే డస్సెన్ 11 బంతుల్లో 21, మార్క్రోజాన్సెన్ 14 బంతుల్లో 20 పరుగులుచేసి వీరు మాత్రమే రెండంకెల స్కోరు దాటారు. కెరీర్‌లో తొలి అంతర్జాతీయ టి20 మ్యాచ్ ఆడుతున్న భారత సంతతి స్పిన్నర్ తన్వీర్ సంగా నాలుగు వికెట్లు తీసాడు. స్టొయినిస్ మూడు వికెట్లు, జాన్సన్ రెండు వికెట్లుతీసారు. 11 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఆసీస్ గెలిచింది. బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్ కెప్టెన్‌గా ఉన్న మార్ష్ తన ఆటను మెరుగుపరుచుకోడంకోసం కెప్టెన్సీ వదిలేసాడు. 12 నెలలక్రితమే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కెప్టెన్సీని మార్ష్‌కు అప్పగించేందుకు క్రికెట్‌ఆస్ట్రేలియా బోర్డు నిర్ణయించింది. అయితే మిచెల్ సుముఖత వ్యక్తంచేయలేదు. కానీ దక్షిణాఫ్రికా సిరీస్‌కు మాత్రం కెప్టెన్సీకి ముందుకువచ్చాడు.




## దాయాదుల పోరుకు ‘వరుణుడు’ బ్రేక్!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లో భారత్ ప్యాక్ జట్లమధ్య మ్యాచ్ జరుగుతుందా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. సెప్టెంబరు 2న శ్రీలంకలోని క్యాండీ మైదానం వేదికగా భారత్ పాకిస్థాన్ జట్లమధ్య మ్యాచ్ ఉంది. అయితే ఆరోజు వర్షం కురిసే అవకాశం ఎక్కువ ఉందని వాతావరణశాఖ నివేదిక ఇచ్చింది. 90శాతం వర్షం పడే సూచనలున్నట్లు ప్రకటించింది. షెడ్యూలుప్రకారం మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాలి. అయితే ఉదయంనుంచి సాయంత్రం వరకూ వర్షం కురిసే అవకాశం ఉందని అక్కడి వాతావరణశాఖ హెచ్చరించింది. అలాగే సెప్టెంబరు 4న భారత్‌నేపాల్ జట్ల మ్యాచ్‌కుసైతం వర్షం పడే అవకాశాలున్నాయి. ఇప్పటికే భారత్ పాక్ మ్యాచ్ టికెట్లు అమ్ముడుపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ఫ్యాన్స్ భారీస్థాయిలో టికెట్లు కొనుగోలుచేసారు. క్యాండీలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఆందోళన మరింతపెంచుతున్నాయి. బంగ్లా, శ్రీలంక జట్లమ్యాచ్‌కుసైతం వర్షం అంతరాయం కలిగిస్తోంది. అయినప్పటికీ కూడా టీమిండియా కొలంబోకు చేరి ప్రాక్టీస్ ముమ్మరంచేసింది. క్యాండీలో వాతావరణంపై వార్తలు విన్న ఫ్యాన్స్ ‘వరుణ్‌బ్రో’ ఈ ఒక్కరోజు డిస్టర్బ్ చేయబోకుప్లీజ్..’ అంటూ సోషల్‌మీడియా పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. కాగా ఆసియాకప్‌కు భారత్ జట్టులో కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్ హార్ధిక్ పాండ్య, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, రవీంద్రజడేజా, ఇషాన్‌కిషన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీ, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, ప్రసిద్ కృష్ణ, రిజర్వు ఆటగాడిగా సంజూశాంసన్‌లు ఎంపికయిన సంగతి తెలిసిందే.

## అంతర్జాతీయ టి20లో ట్రాన్స్‌జెండర్‌క్రికెటర్!




**సిడ్నీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్ రంగప్రవేశానికి అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి ఒకే చెప్పింది. ఆస్ట్రేలియాలో జన్మించిన డేనియల్ మెక్‌గాహె అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న తొలిట్రాన్స్ జెండర్‌గా చరిత్రసృష్టించనున్నది. మెక్‌గాహె అంతర్జాతీయ మహిళల టి20 మ్యాచ్ ఆడేందుకు ఐసిసి నిర్దేశించిన అన్ని అర్హత ప్రమాణాలను క్లియరేచేసుకుంది. 2024 మహిళల టి20 వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్‌పోటీలకోసం ఎంపికచేసిన కెనడా జట్టులో మెక్‌గాహె ఎంపికయింది. మూడేళ్లక్రితం ఆస్ట్రేలియానుంచి కెనడాకు వలసవెళ్లిన మెక్‌గాహె అదే ఏడాది లింగమార్పిడిచేయించుకునిమహిళగా మారి త్వరలో అదే దేశానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. ఐసిసి నుంచి క్లియరెన్స్ లభించాక మెక్‌గాహె స్పందిస్తూ ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకిప్రాతినిధ్యం వహించనున్న మొట్టమొదటి వ్యక్తిని అయినందుకు గర్వంగా ఉందని తెలిపింది. పురుషుడినుంచి మహిళగా మారి అంతర్జాతీయ క్రికెట్ ఆడాలంటే అనేక మెడికల్ టెస్టులు క్లియర్‌చేయాలి. అలాగే లిఃతపూర్వక హామీలు కూడా ఇవ్వాల్సి ఉంది.

## సచిన్ ఇంటిముందు నిరసనకారుల రచ్చ




**ముంబయి:** అంతర్జాతీయ క్రికెట్‌నుంచి రిటైర్ అయిన తర్వాత కూడా క్రికెట్‌గాడ్ సచిన్ టెండూల్కర్ అప్పుడప్పుడూ వ్యాపార ప్రకటనల్లో కనిపిస్తుంటాడు. ఇటీవల సచిన్‌చేసిన తాజా యాడ్ ఒక పెద్ద దుమారమే రేపింది. ఈ యాడ్‌చూసిన కొందరుక ఓపంతో సచిన్ ఇంటిముందు ధర్నా నిర్వహించి రచ్చచేసారు. ఆన్‌లైన్ గేమింగ్ యాడ్‌లో సచిన్‌కనిపించాడు. ఇదిచూసిన చాలా మందికి కోపం వచ్చింది. సచిన్‌వంటిప్లేయర్ ఈ యాడ్స్ చేయడం ఏంటని మండిపడుతున్నారు. ఈక్రమంలో ముంబయిలోని బాంద్రాలో సచిన్ ఇంటిముందు కొందరు నిరసన ప్రదర్శనచేసారు. ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన నాయకుడు ఈ నిరసనను ముందుండి నడిపించాడని వినికిడి. పేటిఎం ఫస్ట్‌గేమ్‌కు సంబంధించిన యాడ్‌లో సచిన్ టెండూల్కర్‌కనిపించాడు. దీనిలో ఫ్యాన్స్ ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడి సొమ్ములు సంపాదించే అవకాశం ఉంది. ఈ యాడ్‌నుంచి సచిన్ తప్పుకోవాలని నిరసనకారులు డిమాండ్‌చేసారు. అయితే సచిన్‌నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదు. భారత రత్న అవార్డు అందుకున్న సచిన్ ఇలా ఆన్‌లైన్‌గేమ్‌లు ప్రమోట్‌చేయడం తప్పని నిరసనకారులు వాదించారు. స్థానిక స్వతంత్ర ఎమ్మెల్యే బచ్చూ కాడూ ఆతని అనుయాయులు కొందరు సచిన్ ఇంటిముందుచేరి గొడవచేసారు. భారత రత్న అవార్డు గ్రహీతలు కొన్ని నియమాలు పాటించాలని ఈ విషయమైసచిన్‌కు నోటీసు పంపిస్తున్నట్లు చెప్పారు. జూదం ప్రకటనలకు సచిన్‌లాంటి సెలబ్రిటీలు ప్రమోట్‌చేయడం మంచి సాంప్రదాయం కాదని బచ్చూకాడు వాదించాడు.

## వయాకామ్18కి మీడియా హక్కులు

### ఆరువేలకోట్లతో సాధించిన రిలయన్స్ గ్రూప్‌సంస్థ

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా బిసిసిఐ నిర్వహించే మ్యాచ్‌లన్నింటికి సంబంధించి మీడియా హక్కులను వయాకామ్ 18 సాధించింది. బిసిసిఐ వయాకామ్ హక్కులు సాధించినట్లు అధికారికంగా ప్రకటించింది. మొత్తం 5963 కోట్లకు ఈ హక్కులు సాధించింది. స్వదేశంలో 2023-28 సీజన్‌లో జరిగే అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్‌మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారంచేసే అవకాశం వయాకామ్‌కు వచ్చింది. టివిప్రసారాలు స్పోర్ట్స్18లోనూ, జియో సినిమా ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంది. సెప్టెంబరు 2023నుంచి మార్చి 2028 వరకూ అంతర్జాతీయంగా 88 ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగుతాయి. వాటిని 102కి పెంచే యోచన కూడా ఉంది. వీటిలో 25 టెస్టులు, 27 వన్డేలు, 26 అంతర్జాతీయ టీ20లున్నాయి. ఈ వేలంలో వయాకామ్‌కు సోని పిక్చర్స్, డిస్నీ హాట్‌స్టార్‌నుంచి తీవ్రపోటీ ఎదురయింది. టివి డిజిటల్ హక్కులు సాధించిన వయాకామ్18 సంస్థకు బిసిసిఐ కార్యదర్శి జైషా అభినందనలు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో భారత క్రికెట్‌లో మరిన్ని మార్పులు వస్తాయని, ఐపిఎల్, మహిళా టి20 క్రికెట్‌లీగ్ తర్వాత భారత క్రికెట్ ఉన్నతస్థానాలకు చేరుకుంది. క్రికెట్ అభిమానుల




అంచనాలను అందుకోగలమనే నమ్మకం ఉంది. ఈవేలంలో పాల్గొన్న స్టార్ ఆఇండియా, డిస్నీ హాట్‌స్టార్‌కు మా అభినందనలని అన్నారు. ఈ మీడియా హక్కులతో వయాకామ్‌క్రీడాప్రపంచంలో సరికొత్త రికార్డు సృష్టించింది. భారత మ్యాచ్‌లతోపాటు ఐపిఎల్ డిజిటల్, మహిళాప్రీమియర్‌లీగ్ 2024, పారిస్ ఒలింపిక్స్ 2024, దక్షిణాఫ్రికా మ్యాచ్‌లు, టి10లీగ్ రోడ్‌సేఫ్టీ వరల్డ్ సిరీస్, దక్షిణాఫ్రికా 20 ఫ్రాంచైజీ క్రికెట్‌లీగ్, ఎన్‌బిఎ, డైమండ్ లీగ్ ఇలా ప్రపంచ వ్యాప్తంగా జరిగే గేమ్స్‌ప్రత్యక్ష ప్రసారంచేసే అవకాశం వయాకామ్ రాబట్టుకుంది.




## చిన్నారులతో మిస్టర్‌కూల్ రక్షాబంధన్

**రాంచి:** మిస్టర్‌కూల్ మహేంద్రసింగ్ ధోనీ నిరాడంబరంగా కనిపిస్తాడన్నది నిజమే. రక్షణాబంధన్ సందర్భంగా ఇద్దరుచిన్నారులతో వేడుకలు జరుపుకున్నాడు. మిస్టర్‌కూల్ తనకు లభించిన ప్రతి ఛాన్స్ సద్వినియోగంచేసుకుంటాడు. వయసుతో నిమిత్తం లేకుండా ఎంతోమంది ఫ్యాన్స్ ఉన్నారు. గురువారం రక్షాబంధన్ సందర్భంగా ధోనీ ఇద్దరుచిన్నారులతోకలిసి సందడిచేసిన విడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ విడియోలో ధోనీ ఇద్దరు చిన్నారులతో సరదాగా ముచ్చటించి వారికి తన ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. ఈ విడియోచూసిన ఫ్యాన్స్ ధోనీని ప్రశంసలతో ముంచెత్తారు. రక్షాబంధన్‌రోజు పిల్లలను సంతోషంతో నింపిన ధోనీభాయ్‌కి ధన్యవాదాలు. మహీ చాలా సింపుల్‌గా ఉండే క్రికెటర్ ఆతడి సింప్లిసిటీ వేరే సెలబ్రిటీలకు భిన్నంగా ఉంటుందని పోస్టులు వెల్లువెత్తించారు. అదేవిధంగా టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్‌గిల్‌కు కూడా తన సోదరి షాహనీల్ తన సోదరుడికి రక్షాబంధన్ కట్టింది. చిన్నప్పటినుంచి నాకు గిల్ బెస్ట్‌ఫ్రెండ్ అని నాకు వేరే ఫ్రెండ్స్ లేరని తెలిపింది. ప్రతి విషయంలో తనకు ఎంతో సపోర్ట్‌గా ఉంటాడని, మ్యాచ్‌లకోసం ఇంటికిదూరంగా ఉంటున్నాడు. భరించడమే కష్టంగా ఉందని షాహనీల్‌పోస్టు పెట్టింది.

## కృత్రిమ మేధతో ఐటి పరిష్కారాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** చాలా మంది పన్ను చెల్లింపు దారులు ఐటీఆర్ ఫైలింగ్ తర్వాత అనేక కారణాలతో ఆదాయపు పన్ను అధికారుల నుంచి నోటీసులు అందుతుంటాయి. అయితే దీంతో చాలా మంది ఆందోళన చెందుతుంటారు. రిటర్న్లు ఫైల్ చేయడంలో ఏవైనా లోపాలు లేదా తప్పుడు క్లెయిమ్స్ వంటి కారణాలతో సాధారణంగా ఐటి నోటీసులు వస్తుంటాయి.




అయితే ఈ సమస్యకు ఏఐ పరిష్కారం వచ్చే సింది. క్రిప్టో ట్రాక్సేషన్ ప్లాట్‌ఫారమ్ డిస్‌క్రిప్ట్ నోటీసు మిత్ర అనే ప్రత్యేక మైన సేవను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన సర్వీసు పన్ను చెల్లింపు దారుల డేటాను పరిశీలించడానికి బలమైన అల్గారిథమ్‌ను ప్రభావితం చేస్తుంది. ఈ ఏఐ ప్లాట్ ఫారమ్ ఆటో మేషన్‌తో మాన్యువల్ నైపుణ్యాన్ని కలపడం ద్వారా, ఐటి విభాగం నుంచి నోటీసు రావడానికి దారితీసే వ్యత్యా సాలున్న ప్రాంతాలను గుర్తించడంలో సహాయ పడుతుంది. అధునాతన ఏఐ టూల్‌కిట్‌ని ఉపయోగించి ఐటిడి నోటీసుల సంభావ్య ట్రిగ్గర్‌లను గుర్తించడం ద్వారా పన్ను చెల్లింపుదారుల భారాన్ని తగ్గించడానికి ప్లాట్‌ఫారమ్ రూపొందించబడింది. పైగా ఇందులో ప్రత్యేకంగా నిపుణులైన చార్టర్డ్ అకౌంటెంట్‌లతో కన్సల్టింగ్ ద్వారా పన్ను చెల్లింపుదారులు తమ సమస్యల పరిష్కారాలు పొందవచ్చు. ఇందుకోసం రూ.2,500 ప్లస్ జిఎస్‌టి రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అంతర్జాతీయ పెట్టుబడులు, రియల్ ఎస్టేట్, పెరుగుతున్న క్రిప్టో లావాదేవీలతో సహా ఆర్థిక రంగంలో పెరుగుతున్న సంక్లిష్టత కారణంగా తరచుగా పన్ను చెల్లింపుదారులకు నోటీసులు అందుతున్నాయి. వీటి నుంచి బయటకు వచ్చే క్రమంలో నోటీసు మిత్రా పన్ను చెల్లింపుదారులకు మార్గదర్శకత్వం వహిస్తుంది. నోటీసును సమర్థవంతంగా పరిష్కరించేందుకు కూడా ప్లాట్‌ఫారమ్ సహాయం చేయనుంది.

## తక్కువ వడ్డీకే తనఖా రుణాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** అత్యవసరంగా డబ్బు అవసరమైనప్పుడు ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి పర్సనల్ లోన్ తీసుకునే అవకాశాన్ని పరిశీలిస్తుంటారు. అయితే వీటిని పొందడానికి మంచి క్రెడిట్ హిస్టరీ తప్పనిసరి. లేనివారు అధిక వడ్డీ రేట్లతో ఈ రుణాలను పొందాల్సి ఉంటుంది. అలాగే ప్రాపర్టీ ఉండే వ్యక్తులు దానిని బ్యాంకులో తనఖా పెట్టి రుణాలను పొందవచ్చు. పైగా ఇందులో పర్సనల్ లోన్ కంటే తక్కువ వడ్డీ రేట్లకు రుణాన్ని తీసు కోవచ్చు. అలాగే బంగారు ఆభరణాలను బ్యాంకుల్లో తనఖా పెట్టి కూడా రుణాన్ని పొందవచ్చు. గోల్డ్ లోన్ పర్సనల్ లోన్ కంటే తక్కువ వడ్డీకి రుణాలను పొందు



తారు. బంగారు ఆభరణాలపై ఉన్న అప్పును యేడాది చివరిలో తీరుస్తే సరిపోతుంది. నెలవారీ వడ్డీ వసూలు చేస్తే చెల్లించాల్సిన మొత్తం తగ్గుతుంది. అంటే 12 నెలల తర్వాత గడువు తేదీలో మీరు మొత్తం కటినట్ల యితే మీరు మరింత చెల్లించాలి. ఆస్తులపై రుణం తీసుకోవడం కొంచెం కష్టం. దీని కోసం లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుంది. డాక్యుమెంట్స్ వెరిఫికేషన్, క్లియర్ టైటిల్స్ వంటి అంశాలను పరిశీలించిన తర్వాత బ్యాంకులు తనఖా రుణాన్ని అందిస్తుంటాయి. అందువల్ల ప్రాపర్టీరుణం పొందడం కంటే ఆభరణాలపై రుణం తీసుకునే ప్రక్రియ చాలా సులభమైనది. కానీ ఆస్తులపైరుణం తీసుకోవడంలోసంక్లిష్టమైన విధానాల కారణంగా, కోరుకున్నసమయంలో బ్యాంకులనుంచి రుణం పొందడంసాధ్యంకాదు. అత్యవసరంగా నిధులు అవసరం ఉండే సమయాల్లో ఎక్కువ కాలం వేచి ఉండడం కుదరదు కాబట్టి ఇది సరైన రుణ ఎంపికకాదని చెప్పుకోవచ్చు. ఇవికాకుండా ప్రైవేట్ వ్యక్తుల నుంచి కూడా రుణాన్ని పొందవచ్చు. అయితే ఇందులో వడ్డీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి గిట్టుబాటు కాదు. ఆర్థికంగా ఇది ఎక్కువభారాన్ని కలిగిస్తుంది. పెద్దమొత్తంలో రుణం పొందాలనుకున్నప్పుడు అంతస్థాయిలో బంగారం ఉండదు, కాబట్టి అలాంటప్పుడు ఆస్తిని ఉంచుకుని మనకు అవసరమైన డబ్బును బ్యాంకుల నుంచి అప్పుగా తీసుకోవచ్చు. అందువల్ల మీకు ఉన్న డబ్బు అవసరం, అత్యవసర పరిస్థితి, రుణ మొత్తం వంటి వివరాలను పరిగణలోకి తీసుకుని రెండింటిలో ఏది అనుకూలంగా ఉంటే దానిని ఎంపిక చేసుకోవడం ఉత్తమం.

## ఐపిఒకు ఆర్ఆర్ కాబెల్

**ముంబై, ఆగస్టు 31:** తాజాగా కేబుల్స్ తయారీ సంస్థ ఆర్ఆర్ కాబెల్ లిమిటెడ్ తన ఐపిఒను లాంచ్‌చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఐపిఒ ద్వారా మార్కెట్లనుంచి నిధులను సేకరించడానికి సెబి నుంచి ఆమోదాన్ని పొందింది. ఈ కంపెనీ టిపిజి కేపిటల్ మద్దతుతో ముంబై ప్రధాన కార్యాలయంగా పనిచేస్తోంది. తాజాగా పబ్లిక్ ఆఫరింగ్ కోసం మే నెలలో ముసాయిదా పత్రాలను దాఖలు చేయగా ఆమోదాన్ని పొందింది. కంపెనీ డిఆర్‌హెచ్‌పి ప్రకారం ఐపిఒ ద్వారా రూ.225 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించాలని చూస్తోంది. అయితే ఇందులో తాజా ఇష్యూతో పాటు ప్రమోటర్ల ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుందనివెల్లడైంది. ముసాయిదా పత్రాల ప్రకారం, మహేంద్ర కుమార్ రామేశ్వర్‌లాల్ కబ్రా, హేమంత్ మహేంద్రకుమార్ కబ్రా, సుమీత్ మహేంద్రకుమార్ కబ్రా, కాబెల్ బిల్డ్‌కాన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ రత్న వైర్స్ లిమిటెడ్‌లు ఒఎఫ్ఎస్‌లో వాటాలను విక్రయిస్తున్నాయి. ఇదే సమయంలో ఆర్ఆర్ కాబెల్‌లో 21శాతం వాటాను కలిగిఉన్న అమెరికా ఆధారిత ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టిపిజి కేపిటల్, ఒఎఫ్ఎస్‌లలో భాగంగా కంపెనీలో తనవాటాలను పాక్షికంగా విక్రయించాలని చూస్తోంది. ఆర్ఆర్ కాబెల్ తాజా ఇష్యూల ద్వారా వచ్చిన రూ.170 కోట్ల నికర ఆదాయాన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి పొందిన రుణాలచెల్లింపులకు ఉపయోగించాలని ప్రతిపాదించింది.




## డెబిట్ కార్డులతో ఎన్నో ఉపయోగాలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** టెక్నాలజీ పెరిగినా కొద్దీ బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా నగదు డిపా జిట్, ఉపసంహారణ విషయంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. నగదు ఉపసంహారణకు సంబంధించి ఏటిఎంల వినియోగం గణనీయంగా పెరిగింది. బ్యాంకులు కూడా నగదు ఉపసంహారణకు ఉపయోగపడేలా డెబిట్ కార్డులను కస్టమర్లకు అందించాయి. ఈ కార్డుల ద్వారా కస్టమర్లు కొనుగోళ్లు చేయడా నికి, బిల్లులు చెల్లించడానికి, వివిధ రకాల లావాదేవీలను నిర్వహించడానికి వారి బ్యాంకు ఖాతాల నుంచి నేరుగా నిధులను యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది. వ్యక్తులు తమ ఆర్థిక వ్యవహారాలను నిర్వహించడానికి, విస్తృత ఆర్థికవ్యవస్థలో వివిధ రకాల లావాదేవీలలో పాల్గొనడానికి వారు సురక్షితమైన, అనుకూలమైన, సమర్థవంతమైన మార్గాన్ని అందుకున్నట్లు అవుతుంది. డెబిట్ కార్డులు అందించే నిర్దిష్ట ప్రయోజనాలు బ్యాంకులతోపాటు మనం వాడుతున్న కార్డు రకాన్ని బట్టి మారవచ్చని గమనించడం ముఖ్యం. మీ డెబిట్ కార్డుతో వచ్చే అదనపు ప్రయోజనాల గురించి ఖాతా ఉన్న బ్యాంకును సంప్రదించడం ద్వారా మరిన్ని విషయాలు తెలుసుకోవచ్చు. డెబిట్ కార్డుని ఉపయోగించినప్పుడు లింక్ చేసిన బ్యాంకు ఖాతా నుంచి ఖర్చు చేసిన మొత్తం వెంటనే తీసివేస్తారు. వినియోగదారులు నిర్దిష్ట క్రెడిట్ పరిమితి వరకు డబ్బు తీసుకునేలా అనుమతించే క్రెడిట్ కార్డుల మాదిరిగా కాకుండా డెబిట్ కార్డులు మీ ఖాతాలో ఇప్పటికే ఉన్న నిధులను మాత్రమే ఖర్చు చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తారు. లావాదేవీల కోసం కస్టమర్‌లు తమ డెబిట్ కార్డులను ఉపయోగించమని ప్రోత్సహించడానికి బ్యాంకులు తరచుగా రివార్డు ప్రోగ్రామ్‌లు, క్యాష్‌బ్యాక్ ప్రోత్సాహకాలు, ఇతర ప్రయోజనాలను అందిస్తాయి.

## నేటి నుంచే అమల్లోకి కొత్త నిబంధనలు!

**ముంబై, ఆగస్టు 31:** కొత్త నెల ప్రారంభం కాగానే కొత్త రూల్స్ అమల్లోకి వస్తుంటాయి. వీటిలో డబ్బుకు సంబంధించిన అంశాలే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ప్రజలు తప్పనిసరిగా ఈ నియమ నిబంధనలు తెలుసుకోవాలి. లేకపోతే చిక్కుల్లోపడే అవకాశం ఉంటుంది. రూ.2వేల కరెన్సీనోట్లు, రేషన్‌కార్డు, ఎల్ఐసిపాలసీ, సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ ఇలా అనేక అంశాలకు సంబంధించి కొత్త రూల్స్, మార్పులు ఉండబోతున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.2వేల కరెన్సీనోట్ల సర్క్యులేషన్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఈ కరెన్సీ నోట్లను బ్యాంకులో మార్చుకోవడానికి సెప్టెంబరు 30లోగా తమ కరెన్సీ నోట్లను మార్చుకొనే అవకాశం కూడా ఇచ్చింది. రేషన్‌కార్డు ఉన్న వారు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో లింక్ చేయాలి. రేషన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడానికి గతంలో జూన్ 30 వరకే గడువు ఉండేది. కానీ కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు 30వరకు గడువు పొడిగించింది. అంత్యోదయ అన్న యోజన, ప్రాధాన్యత గృహ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రేషన్‌కార్డు ఉన్నవారు తప్పనిసరిగా తమ ఆధార్ నంబర్‌ను లింక్ చేయాలి. ఎల్ఐసి కొన్ని రోజుల క్రితం ఎల్ఐసి ధన్‌వృద్ధి పేరుతో సింగిల్ ప్రీమియం పాలసీని ప్రారంభించింది. ఈ పాలసీలో ఒక్కసారి ప్రీమియం చెల్లిస్తే 10రెట్లు లాభంవస్తుంది. ఈ ఎల్ఐసిపాలసీ తీసుకోవడానికి సెప్టెం బరు 30వరకే అవకాశం ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన పథకంలో డబ్బులు దాచు కుంటున్నవారు తమ ఆధార్ కార్డు, పాన్‌కార్డు వివరాలను సమర్పించాలి. గతంలో సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ప్రారంభించనప్పుడు ఈవివరాలు ఇచ్చిన వారు మళ్లీ ఆధార్, పాన్ సబ్మిట్‌చేయాల్సిన అవసరంలేదు. సుకన్య సమృద్ధి యోజన మాత్రమే కాదు ఇతర చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఉన్న వారంతా 2023 సెప్టెంబరు30లోగా తమ ఆధార్ నంబర్ సబ్మిట్ చేయాలి. రూ.లక్షకు మించి డబ్బులు జమ చేస్తే పాన్ నంబర్ సబ్మిట్ చేయాలి. ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలు ప్రతీ నెలా ఒకటో తేదీన మారే అవకాశం ఉంటుంది. ఆదాయపు పన్ను చెల్లించేవారు రెండో అడ్వాన్స్ టాక్స్ ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించ



డానికి సెప్టెంబరు 15 చివరి తేదీ. ఎక్కువ ఆదాయం ఉన్నవారు ముందుగానే ప్రభుత్వానికి టాక్స్ చెల్లిస్తుంటారు. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ సెప్టెంబరు 15లోగా చెల్లించాలి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉన్న కార్మికులకు కూడా ఆధార్ కార్డు కీలకం కానుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కార్మికులు పొందాలంటే ఆధార్ లింక్ తప్పనిసరి. సెప్టెంబరు 1 నుంచి ఆధార్ ఆధారిత చెల్లింపుల ద్వారానే పేమెంట్స్ వస్తాయి.

## వాణిజ్యం

## రెండు బ్యాంకులకు ఆర్‌బిఐ పెనాల్టీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రెండు బ్యాంకులకు ఝులక్‌ఇచ్చింది. కఠినఆంక్షలు విధించింది. అందువల్ల ఈ బ్యాంకుల్లో అకౌంట్ కలిగిన వారు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవడం ఉత్తమం. లేదంటే తర్వాత ఇబ్బంది పడాల్సి రావొచ్చు. ఆర్‌బిఐ తాజాగా రెండు కోఆపరేటివ్ బ్యాంకులపై కొరడా ఝుళిపించింది. బ్యాంకుల పనితీరు పేలవలంగా ఉండడంతో ఆర్‌బిఐ ఈ మేరకు నిర్ణయం తీసుకుందని చెప్పుకోవచ్చు. అజంతా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు, పూర్వాంచల్ కోఆపరేటివ్ బ్యాంకు అనే రెండు బ్యాంకులపై ఆర్‌బిఐ కఠిన ఆంక్షలు తీసుకువచ్చింది. ఈ ఆంక్షలు వచ్చే ఆరు నెలల కాలం వరకు




అమల్లో ఉంటాయని తెలిపింది. ఆంక్షల నేపథ్యంలో బ్యాంకులు వాటి పనులు అవి పూర్తి స్వేచ్ఛాతో చేసుకునే అవకాశం ఉండదు. ముఖ్యమైన పనులకు కచ్చితంగా ఆర్‌బిఐ నుంచి అనుమతి తీసుకురావాల్సిందే. బ్యాంకులుకస్టమర్లకు సంబంధించిన ఏ రుణాలను కానీ, అడ్వాన్స్‌లను కానీ రెన్యూవల్ చేయకూడదు. అలాగే కొత్తగా రుణాలు జారీచేయకూడదు. ఇంకా కొత్తగా కస్టమర్ల నుంచి డిపాజిట్లు స్వీకరించవద్దు. అలాగే కస్టమర్లకు ఎలాంటి పేమెంట్లు చేయకూడదు. అంతే కాకుండా బ్యాంకులు వాటి ప్రాపర్టీలను విక్రయించడం లేదా ట్రాన్స్‌ఫర్ చేయడం వంటివి కూడా చేయకూడదని ఆర్‌బిఐ ఆదేశాలు జారీచేసింది. ఇలాంటి ఏ పనులు చేయాలన్నా కూడా బ్యాంకులు ఆర్‌బిఐ నుంచి ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ రెండు బ్యాంకులు కూడా ఆర్‌బిఐ ఆదేశాలను తమ తమ వెబ్‌సైట్లలో బ్యాంకు బ్రాంచుల్లో ప్రజలకు కనిపించేలా ఉంచాలని ఆర్‌బిఐ పేర్కొంటోంది. బ్యాంకుల ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను గమనిస్తే, లిక్విడిటీ స్థితిని పరిగణనలోకి తీసుకుంటే, అన్ని సేవింగ్స్ బ్యాంకు లేదా కరెంట్ ఖాతాలు లేదా డిపాజిటర్ ఏదైనా ఇతర ఖాతాలోని మొత్తం బ్యాలెన్స్ నుంచి ఎటువంటి మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడానికి అనుమతి ఉండదని, అయితే డిపాజిట్లకు సంబంధించిన రుణాలను సెటప్ చేయడానికి అనుమతి ఉంటుందని ఆర్‌బిఐ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.